తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 12 వెల: 6.50

సొంతింటి కల నిజం చేసుకుంటున్న
3,00,192 పేద కుటుంబాలకు
శుభాకాంక్షలు!

సొంతింటి కల నిజం చేసుకుంటున్న
3,00,192 పేద కుటుంబాలకు
శుభాకాంక్షలు!

మన ఇల్లు
మన గౌరవం

प्रधान मंत्री
आवास योजना
Pradhan Mantri Awas Yojana

## సొంతింటి కల నిజం చేసుకుంటున్న

# 3,00,192 పేద కుటుంబాలకు శుభాకాంక్షలు!

2029 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందరికీ ఇళ్లు లక్ష్యంగా...
జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 17 నెలలలో ఎన్డీఏ ప్రభుత్వం నిర్మించిన
3,00,192 ఇళ్లను పేదలకు అందించి వారిని ఇంటి యజమానులను చేసే కార్యక్రమం.

గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే లబ్ధిదారులకు నేడు ఇళ్ల పంపిణీ

తేదీ : నవంబర్ 12, 2025
సమయం : ఉదయం 11 గంటలకు

వేదిక : దేవగుడిపల్లి, రాయచోటి నియోజకవర్గం, అన్నమయ్య జిల్లా

### జూన్ 2024 నుండి ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్లు

- PMAY BLC కింద 2,28,034 ఇళ్లు
- PMAY gramin కింద 65,292 ఇళ్లు
- PMAY JANMAN కింద 6,866 ఇళ్లు
- మొత్తం 3,00,192 ఇళ్లు

### పేదల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ సహకారం

- గతంలో గ్రామీణ ప్రాంతంలో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 1 సెంటు స్థలం
  ఈ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్ల ఇళ్ల స్థలం
- ఉచిత ఇసుక పథకం కింద 20 టన్నుల వరకు ఇసుక
- ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, PVTG లకు రూ.1 లక్ష అదనపు ఆర్థిక సహాయం



ఇల్లు అంటే నాలుగు గోడలు కాదు. ఒక కుటుంబానికి గౌరవం... సంతోషం... భవిష్యత్తు... భద్రత అని నమ్మే ప్రభుత్వం మనది

12-11pg2exHMNWJQEKT 2_12-11pg2exHMNWJQEKT.qxd 12/Nov/25 12:44 AM Page 1





మంగళవారం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

# ఎంఎస్ఎంఇలతో 5 లక్షల ఉద్యోగాల కల్పన

**కనిగిరి, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెదఈర్లపాడులో గుంటూరు లింగస్వాపాలెం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఇ పార్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 49 పారిశ్రామిక పార్కులను వర్చువల్‌గా ప్రారంభిస్తూ, పెట్టుబడులు, ఉపాధి సృష్టి దిశగా కూటమి ప్రభుత్వం వేస్తున్న పాదాలను ఆయన వివరించారు.'యువత ఆలోచనలతో ముందుకు వస్తే ప్రభుత్వం చేయూత ఇస్తుంది. ప్రతి నియోజకవర్గంలో ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం. 175 నియోజకవర్గాల్లో అవకాశాల తలుపులు తెరుస్తున్నాం అని సీఎం అన్నారు. ఎంఎస్ఎంఇల ద్వారా 5 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కనిగిరి పార్కుతో పాటు 17 జిల్లాల్లో ఏర్పాటైన పార్కుల్లో భూములు పొందిన 1,597 సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.25,256 కోట్ల పెట్టుబడులతో 38 మెగా పారిశ్రామిక యూనిట్లు కూడా ఈ సందర్భంగా వర్చువల్‌గా ప్రారంభమయ్యాయి.

**పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి**

కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది"గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడగా, ఇప్పుడు పెట్టుబడులు వరదలా వస్తున్నాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. గూగుల్ విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం. డ్రోన్ సిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్, సెమీకండక్టర్ పరిశ్రమలు రాష్ట్రంలో స్థాపన దశలో ఉన్నాయి" అని వివరించారు. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఎంఓయులు కుదరనున్నాయి, వాటితో 8 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టి అవుతాయని తెలిపారు. వెలిగొండ పూర్తయితే కనిగిరి కనకపట్నం అవుతుంది రాష్ట్ర వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లు అందిస్తాం. కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం వంటి కరవు ప్రాంతాల రూపురేఖలు మారతాయి. శ్రీశైలం నుండే కాక గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతాలకు తెస్తాం అని చెప్పారు.

**సంపద సృష్టిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి**

ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త తయారై ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. రైతులు ఎఫ్‌పిఓలు ఏర్పరచుకుని పారిశ్రామికవేత్తలుగా మారండి. హార్టికల్చర్, ఆక్వా, సేవా రంగాల్లో కొత్త అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించే దిశగా కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, సెక్రెటరీ యువరాజ్, కలెక్టర్ రాజాబాబు, డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, కనిగిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, పారిశ్రామికవేత్తలు, జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే 2622 కోట్లివ్వండి

>> స్తంభాలు నేల కూలినట్లు స్పష్టం చేసింది. 2,318 ట్రాన్స్‌ఫార్మర్లు పాడయ్యాయని నివేదికలో ప్రభుత్వం తెలిపింది.మొంథా తుపాను కారణంగా పంటలు, రహదారులు, ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.6,384 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నది. మొంథా తుపాను వల్ల నష్టపోయిన 3.36 లక్షల కుటుంబాలకు రూ.3 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయాన్ని అందించినట్టు కేంద్ర బృందానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాలన్నింటిని తిరిగి సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి వివరించారు.మీరు ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో వాస్తవాలు గమనించి ఉంటారు.ఈ నష్టాన్ని భర్తీ చేయడానికి ఎటువంటి ఆర్థిక అవసరాలుంటాయో తెలుసుకున్నారు.కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు తాము కేంద్రం నుంచి తక్షణ సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబుకు తెలిపారు.కేంద్ర బృందాలు తుఫాను నష్టాలను అంచనా వేసేందుకు గోదావరి,కృష్ణా, ప్రకాశం గుంటూరు జిల్లాల్లో పర్యటించింది.తుఫాను దెబ్బ తిన్న పంట పొలాలను బృందాలు వెళ్లి పరిశీలించింది.రైతులు,ఆయా గ్రామాల ప్రజలు తమ గోడును వారికి నేరుగా విన్నవించారు.అనంతరమే వారు సీఎం చంద్రబాబును కలిసారు. ఏపి ఉన్నత అధికార యంత్రాంగం సైతం కేంద్ర బృందానికి నిన్న ఆర్టీజీఎస్ ద్వారా రాష్ట్రంలో తుఫాను నష్టాన్ని వివరించింది.

**త్వరితగతిన సాయం వచ్చేలా చూడండి..**

రాష్ట్రంలో జరిగిన తుఫాను నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినందున త్వరితగతిన నివేదిక ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని సీఎం కేంద్ర బృందాన్ని కోరారు. ఏపి నుంచి రెండు రోజుల్లో తుది అంచనాలను కూడా పంపుతామని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర బృందం.. త్వరితగతిన కేంద్రానికి సిఫార్సులు చేస్తామని వెల్లడించింది. ఆర్టీజీఎస్ నుంచి ముందస్తు హెచ్చరికలు పంపి సరైన సమయంలో విలువైన ప్రాణాల్ని కాపాడగలిగారని బృందం ముఖ్యమంత్రిని కొనియాడింది.భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చి పంటలు నీట మునిగినట్టు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించామన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిబంధనలు సవరించేలా సిఫార్సు చేయాలని సీఎం కోరారు. పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

**సముద్ర కోత నివారణ పనులకు నిధులివ్వండి..**

తూర్పు కోస్తాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎప్పుడూ తుఫాన్ల కారణంగా నష్టం జరుగుతూనే ఉందని ముఖ్యమంత్రి కేంద్ర బృందానికి తెలిపారు. సూళ్లూరుపేట నుంచి ఇచ్ఛాపురం వరకూ ఉన్న ప్రాంతాలు తుఫాన్ల కారణంగా తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయని వివరించారు. తుఫాన్ల గమనాన్ని గమనించేలా సాంకేతికత వినియోగిస్తున్నా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ఆస్కారం లేదని.. ఫలితంగా ఆస్తి నష్టం జరుగుతోందని అన్నారు. ఆర్టీజీ తో పాటు ఇతర సాంకేతిక వ్యవస్థల ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించగలిగినా నియంత్రణను చేయగలుగుతున్నామని సీఎం పేర్కొన్నారు. సముద్రపు నీరు, నదులు, వాగుల నుంచి వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా పంటలు, రహదారులు పెద్దఎత్తున దెబ్బతిన్నాయని అన్నారు. తీరప్రాంతాల్లోని సముద్ర కోత నివారణకు వేర్వేరు చోట్ల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరారు. కోస్టల్ సీ ఎరోజన్ మిటిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద సముద్రపు కోత నివారణ కోసం చేపట్టే పనులకు రూ.323 కోట్లు, విశాఖ సమీపంలో రూ.203 కోట్లు, శ్రీకాకుళం సమీపంలో రూ.98 కోట్లు నిధులు కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేసింది.

# బీహార్‌లో ఎన్డీయే హవా!

>> విషయం తెలిసిందే. అయితే, చాలా సంస్థలు మళ్లీ నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం కొలువు దీరుతుందని అంచనా వేశాయి. పలు సంస్థల ఎగ్జిట్ పోల్స్‌ను బట్టి చూస్తే, ఎన్‌డిఏ కూటమి 130 నుంచి 167 స్థానాలు కైవసం చేసుకుంటుందని అంచనా వేశాయి. ఆర్‌జెడి- కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ (ఎంజిబి) మాత్రం 70 నుంచి 108 స్థానాలు చేజిక్కించుకోవచ్చు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 122 సీట్లు గెలుచుకున్న పార్టీ లేదా కూటమి అధికారం చేపట్టనుంది. నవంబరు 14న ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఎగ్జిట్ పోల్స్ ఎలా ఉన్నా, అంతిమంగా ఓటరు తీర్పు ఎలా ఉందో ఆ రోజు తేలనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఎ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నేతలు మాత్రం కొట్టిపారేశారు. బీహార్ ఓటర్లు తమ వైపు ఉన్నారు, తమకే పట్టంకడతారని, నవంబర్ 14న తీర్పు చాలా స్పష్టంగా ఉండనుందని ఇండియా కూటమి సిఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 18న బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నామని తెలిపారు. ఎగ్జిట్ పోల్స్‌పై ప్రశాంత్ కిశోర్ తనదైన శైలిలో స్పందిస్తూ, మార్పు కోసమే తాము ప్రయత్నించాం, తమ పార్టీ ఈ ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.



మంగళవారం థింపూలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న భూటాన్ ప్రధాని త్సెరింగ్ తొబ్గే

# వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

>> మేరకు సుబ్బారెడ్డిని విచారణ చేయనున్నారు. కల్తీనెయ్యి బాగోతంలో పలురకాల వాదనలు వినిపించిన టిటిడి గత పాలకమండలి, అధికారులు ఇప్పుడు సిట్ ఆధారాలతో ప్రశ్నిస్తుండటంతో కేసు విచారణ కీలక మలుపుతిరిగింది. ఈ కేసులో సిట్ ఎదుటకు సుబ్బారెడ్డి వస్తుండటంతో శనివారం ఏం జరగనుందనేది మాత్రం ఇప్పటికే అర్థమైపోయింది. ఇదే సమయంలో మంగళవారం మాజీ ఇఒ ధర్మారెడ్డినుండి సేకరించిన కొన్ని వివరాలతో సుబ్బారెడ్డి అరెస్ట్ తప్పదనేది రాజకీయవర్గాల్లో చర్చ మొదలైంది. కల్తీనెయ్యి సరఫరా చేయడం వెనుక భారీ కుట్రదాగివుందని, భారీగా ముడుపులు ముట్టాయనే ఆధారాల వివరాలను సిట్ గుర్తించింది. 2022లో వైవినే కీలకమనేది దాదాపు సిట్ ఖరారుచేసింది. కల్తీనెయ్యి పాపానికి పాత్రధారులను కటకటాల్లోకి పంపిన సిట్ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి సిద్ధం చేసుకున్న నివేదికల మేరకు చివరగా సుబ్బారెడ్డిని విచారణకు పిలవడం కొంత ఉత్కంఠత రేపుతోంది. ఇప్పటికే సుబ్బారెడ్డి బ్యాంకు లావాదేవీలను సిట్ సేకరించింది. కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో అసలు సూత్రధారులైన టిటిడిపెద్దల అవీనీతి గుట్టు రట్టయ్యేసమయం సమీపించింది.

# స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

>> లిస్టును తప్పించే క్రమంలో ఆదే రహదారిపై వెళుతున్న మరో రెండు స్కూటర్లను ఢీ కొట్టింది. అతి వేగంగా రోడ్డు పక్కన మొక్కజొన్న కంకులు అమ్ముతున్న మంజుల, పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతున్న మాలకొండయ్య పైకి దూసుకెళ్లింది. వారిద్దరితో పాటు అక్కడే కంకులను కొనుగోలు చేసేందుకు నిలబడి ఉన్న స్టోన్ హౌస్ పేట ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఉద్యోగి అనిల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో స్కూటర్‌పై వెళ్తున్న నగరంలోని సిరి గార్డెన్స్ ప్రాంతానికి చెందిన తండ్రి కొడుకులు షేక్ కాజా నజీమ్ మొహిదీన్ (70), షేక్ ముజాహిద్ అలీ (35), మరో బైక్‌పై వెళుతున్న అదే ప్రాంతానికి చెందిన వై సురేష్ (35)లు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న కోటి అనే బైకర్‌కు కూడా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బైక్‌లు, ఒక టాటా ఏస్ ఆటో, చక్రాల బండి ధ్వంసమయ్యాయి.

**రోడ్డు క్రాస్ చేస్తున్న బైకర్ వల్లే ప్రమాదం?**

వెనక వచ్చే వాహనాలను పరిశీలించకుండా జాతీయ రహదారిపై జంక్షన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న కోటి అనే బైకర్ వలన ప్రమాదం చోటు చేసుకున్నట్లు, అదే సమయంలో అతివేగంతో వస్తున్న లారీ డ్రైవర్ బైకర్ను తప్పించే క్రమంలో మిగతా వారిపై విచక్షణ రహితంగా దూసుకెళ్లిపోవడంతో ఇంతటి విధ్వంసం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. రహదారి పక్కనే ఉన్న భారీ వృక్షం యొక్క కొమ్మలు విరిగిపోయాయి అంటే ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో ఊహించవచ్చు. ప్రమాద విషయం తెలియగానే సంఘటనా స్థలానికి చేరుకున్న డిటిసి డిఎస్పి గిరిధర్ పర్యవేక్షణలో నెల్లూరు నార్త్, సౌత్ ట్రాఫిక్ సిఐలు రామకృష్ణ, వెంకటరెడ్డి, బాలాజీ నగర్, నవాబుపేట సిఐలు సాంబశివరావు, వేణుగోపాల్ రెడ్డిలు మృదుల కుటుంబీకులకు సమాచారం అందించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై ఏర్పడిన ట్రాఫిక్‌ను పునరుద్ధ రించారు.

# వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తా

>> చేశాం. మైనారిటీలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం చేస్తున్నాం. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇచ్చాం. 175 మందిని డీఎస్సీ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయులుగా నియమించాం. పీఎం వికాస్ పథకం కింద రూ.11 కోట్లతో 1,500 మందికి నైపుణ్య శిక్షణ ప్రారంభించాం. రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి మైనారిటీ ఆడపిల్లలకు ఇంటర్ వరకూ ఉచితంగా చదివిస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మోజన్లకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నాం. హజ్ యాత్రికుల కోసం ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన వెయ్యికి పైగా మసీదులు, చర్చి, షాదీఖానాలు, కమ్యూనిటీ హాళ్లనిర్మాణం, పునరుద్ధరణకు రూ.200 కోట్లు మంజూరు చేస్తాం. వక్ఫ్ ఆస్తులను రక్షి స్తున్నాం. అర్హత కలిగిన ఇమామ్ లందరినీ ప్రభుత్వ ఖాజీలుగా నియమిస్తాం. నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ఖర్చు చేస్తాం" అని సీఎం తెలిపారు.

**ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డులు**

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి నగదు ప్రోత్సాహకాలను సీఎం అందించారు. మౌలానా ఆజాద్ జాతీయ పురస్కారం కింద రూ.2.5 లక్షల నగదును అవార్డు గ్రహీతకు అందించారు. అలాగే అబ్దుల్ హక్ అవార్డు కింద 1.25 లక్షలు, రైజింగ్ స్పోర్ట్స్ పర్సన్ విభాగంలో నలుగురికి లక్ష రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని సిఎం అందించారు.

# భారీ పేలుడు

>> సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణ నష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సుమారు 6 కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం వినిపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వారం - వర్జ్యం

12-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
అష్టమి రా.11.03
ఆశ్లేష సా.6.40, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.11-8.51
దు.ఉ.11.29-12.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి కీలక సమచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృషభం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** మిత్రుల నుండి మీరు ఆశించిన సహాయమును పొందగలుగుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి.

**కర్కాటకం :** అనేకాంశాలు మీ ఊహలకు అనుకూలంగా ఉంటాయి. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**సింహం:** విజయబాటలో పయనిస్తున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య:** అన్నీ అనుకూలంగా ఉన్నా గతంలో మీరిచ్చిన మాట నిలుపుకోవటానికి అడ్డంకులు వస్తాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల:** ఉన్నతాధికారుల వలన వచ్చే వేధింపులను లెక్క చేయరు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది. నిరుద్యోగుల శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కృషిలో, శ్రమలో లోపం లేనంత వరకు ఎవరికీ తలవంచనవసరం లేదని భావిస్తారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలలో ఆటంకాలు కలిగినా అధిగమిస్తారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభం. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.రాజకీయ, కళా, పారి శ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** ధనమే అన్నిటికి మూలమన్న సత్యాన్ని గ్రహిస్తారు. దైవ చింతన కలిగి వుంటారు. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందు తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కృష్ణా జిల్లాలో మరో ప్రమాదం
## నలుగురు మృతి

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** కారు అదుపుతప్పి పల్టీలు కొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందిన ఘటన మంగళవారం కృష్ణా జిల్లాలో జరిగింది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట సమీపంలో కారు అదుపు తప్పి జాతీయ రహదారిపై పైనుంచి సర్వీసు రోడ్డులోకి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో విజయవాడ, కుందేరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలవ్వడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు కుందేరు, విజయవాడ వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో చింతయ్య (17), చాట్రగడ్డ రాకేష్‌బాబు(24) ప్రిన్స్ బాబు(23), గోరిపర్తి బాపనయ్య(24)గా సంబంధిత అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తా

>> గురిచేశాడని, దీంతో తీవ్రంగా నష్టపోయానని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం శిరిగారిపల్లికి చెందిన కే.రవీంద్ర మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. మాజీ సైనికుల సేవలను గుర్తించి కడప నగరం లేదా చింతకొమ్మదిన్నె మండలంలో 250 మంది మాజీ సైనికుల కుటుంబాలకు ఉచితంగా లేదా, ప్రభుత్వ నామమాత్రపు ధరతో పదెకరాల స్థలాన్ని కేటాయించి అండగా నిలవాలని కడపకు చెందిన జై జవాన్ మూచ్యువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా గుంతకల్లు 7వ వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన సురేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. రోడ్లు, డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు విద్యా సదుపాయాలు మెరుగుపర్చాలని విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఏఎస్ఆర్ జిల్లా దేవీపట్నం, పూడిపల్లికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

పలు రాష్ట్రాల్లో ప్రజల నుంచి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసిన ఒంగోలుకు చెందిన మైత్రి ప్లాంటేషన్ అండ్ హార్టికల్చర్ రియల్టర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, పెరవలికి చెందిన ఎమ్.రంగస్వామి మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. వైఎస్సార్సీ హయాంలో తొలగించిన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించడంతో పాటు కష్టాల్లో ఉన్న తమకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజయవాడ రాణిగారితోటకు చెందిన షేక్ గుల్జార్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. పరిశీలించి తగినచర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# మావోయిస్టుల ఎన్‌కౌంటర్

>> గాయి. కాల్పుల్లో నలుగురు మృతిచెందగా మరికొంత మంది గాయపడినట్లు తెలుస్తుంది. ఎన్ కౌంటర్ ప్రాంతంలో అగ్ర నాయకులు ఉన్నట్లు తెలిసింది.అయితే ఎన్ కౌంటర్ పై పోలీసు ఉన్నతాధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ ఒకట బెటాలియన్ కమాండర్ మావోయిస్టు అగ్రనేత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిఘా వర్గాల కళ్లుకప్పి తిరుగుతున్న మోస్ట్‌వాంటెడ్ నేత మడివి హిడ్మ ఇలాక ( పువ్వర్తి)గ్రామంలో ఛత్తీస్‌గఢ్ హోంశాఖ మంత్రి విజయ్ శర్మ పర్యటించారు. ముందుగా పువ్వర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన బేస్‌క్యాంపులో ప్రత్యేక హెలికాప్టర్‌లో చేరుకున్న ఆయన అక్కడ అధికారులతో సమావేశం అయిన అనంతరం సమీపంలోని హిడ్మా ఇంటికి చేరుకున్నారు.అక్కడ హిడ్మా తల్లితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆమె యోగ క్షేమాలను తెలుసుకున్న ఆయన ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

# మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ, నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సిఎం చంద్రబాబు నాయుడు శ్లాఘించారు.మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తన కార్యాలయంలోని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి సిఎం చంద్రబాబు అంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలను సిఎం చంద్రబాబు తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే విద్యారంగంలోనే అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు.

**మౌలానా ఆజాద్ దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషిచేశారు: మంత్రి నారా లోకేష్**

స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వినూత్న సంస్కరణల ద్వారా దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కీర్తించారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని స్మరించుకుంటూ మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# 10 కోట్ల మంది

>> అభివృద్ధి శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా వచ్చానని, రైతు సేవకుడిగా వచ్చానని, వారి సేవ దైవ సేవగా భావిస్తానని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు గొప్ప ముందు చూపు గల వ్యక్తి అని, పవన్ కల్యాణ్ దృష్టి, నరేంద్ర మోడీ ఆలోచనా విధానం వలన ఈ ముగ్గురి ఆలోచనా విధానం గొప్ప సమ్మేళనంగా ఉందన్నారు. వెంగళాయపాలెం వంటి చెరువుకు దేశంలో ఇతర ప్రాంతాల్లో చేపడతామని చెప్పారు.

మహిళా స్వావలంబనకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద ప్రతి ఒక్కరూ పక్కా గృహం కలిగి ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు సర్వే నిర్వహించి ఏ ఒక్కరు గుడిసెల్లో ఉండకుండా చూడాలని సూచించారు. వివిధ కార్యక్రమాల క్రింద ఉత్పాదన పెంచే విధానం ఉందని, అందరూ మూడు పంటలు వేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. చిన్న సన్నకారు రైతుకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు చేపడుతోందని, ఇతర పంటలపై దృష్టి మార్చే విధంగా అవగాహన కల్పించడం మంచి విషయం అన్నారు. అటువంటి పంటల ఉత్పాదకాలను ఎగుమతులు చేయుటకు సహకారం అందిస్తామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మీ శివరాజ్ సింగ్ చౌహాన్ మామ అండగా ఉంటారని చెప్పారు. పెమ్మసాని చంద్ర శేఖర్ హిందీ, హిందీ ప్రాంత వాసులను ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రశంసించారు.

కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పల్లెలు దేశ ప్రగతికి పట్టుగొమ్మలన్నారు. 25 శాతం వర్షంపై ఆధారపడిఉన్నాయి, వీటికోసం ప్రధానమంత్రి వాటర్ షెడ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆలోచించారు. ఇటువంటి మంచి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మన రాష్ట్రం ఒక భాగం కావాలని ఆలోచించారని చెప్పారు. ఈ పథకాలు బాగా అమలుచేసి ఆదర్శంగా నిలవాలని రాష్ట్రానికి తీసుకువస్తున్నామని తెలిపారు. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఆంధ్రప్రదేశ్‌కు 40శాతం యూరియా సరఫరా చేశారని తెలిపారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నీటిని ఒడిసి పట్టుకోకపోతే అనేక రకాలుగా నష్టపోతామన్నారు. ప్రధాన మంత్రి చక్కటి కార్యక్రమం అమలు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగమైన వివిధ సంఘాలకు చెక్కులను అందజేశారు.


# దక్షిణ మధ్య రైల్వే ఎస్‌డిజిఎంగా అశీష్ మెహోత్ర

**గుంతకల్లు రైల్వే, నవంబరు11, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే ఎస్‌డిజీఎంగా అశీష్ మెహోత్రను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం నార్దన్ రైల్వే జోన్‌లో పనిచేస్తున్న భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్ కు చెందిన అనీష్ మెహోత్ర, దక్షిణ మధ్య రైల్వే ఎస్ డి జీ ఎం గా నియమితులైన ఆయన జోనల్ రైల్వే అవినీతి నిరోధక శాఖ ముఖ్య అధికారిగా కూడా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

# సిఐఐ భాగస్వామ్య సదస్సుకు విశాఖ ముస్తాబవుతోంది : మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 11,పభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 14,15 తేదీలలో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం ముస్తాబవుతోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. రహదారుల అభివృద్ధి,తీరప్రాంత సుందరీకరణ,కొత్త ల్యాండ్‌స్కేప్ పనులు అన్నీ వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షించడానికి, చిరస్థాయి ముద్ర వేయడానికి సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. ఈ మేరకు ఓ వీడియోను లోకేష్'ఎక్స్'లో పోస్టు చేశారు. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో 37 ప్లీనరీ స్టేషన్లు...5 కంట్రీ స్టేషన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. వివిధ దేశాల ప్రతినిథులు,పలు ప్రముఖ కంపెనీల సీఎక్స్‌వోలు,ఆర్థిక నిపుణులు అందులో పాల్గొననున్నారు. వివిధ దేశాల్లో వాణిజ్యానికి ఉన్న అవకాశాలపై చర్చిస్తారు. ప్రారంభ,ముగింపు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగనున్నాయి. వివిధ విభాగాలకు సంబంధించి 410 ఒప్పందాలను ప్రభుత్వం కుదుర్చుకోనుంది. వాటి ద్వారా సుమారు రూ.9.76 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని అంచనా అన్నారు,

12-11Pg3exHMNWJQE 3 ONG_12-11Pg3exHMNWJQE.qxd 12/Nov/25 12:36 AM Page 1




epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు




: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 281 పేజీలు: 12 వెల: 6.50



## బీహార్‌లో ఎన్డీయే హవా!

| వివిధ సంస్థల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు | | |
|---|---|---|
| ప్రజాపోల్ అనలిటిక్స్: | ఎన్‌డిఎ 186 | ఎంజిబి 50 |
| మ్యాట్రిక్స్ ఐఏఎన్ఎస్: | ఎన్‌డిఎ 147-167 | ఎంజిబి 70-90 |
| పీపుల్స్ ఇన్‌సైట్ : | ఎన్‌డిఎ 133-148 | ఎంజిబి 87-102 |
| జెవిసి పోల్ : | ఎన్‌డిఎ 135-150 | ఎంజిబి 88-10 |

**130-167 సీట్లు రావొచ్చని అంచనా**

**ఎగ్జిట్‌పోల్స్‌లో అధికశాతం అటువైపే**

**న్యూఢిల్లీ, నవంబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఏ కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రెండో విడత పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 67.14శాతం నమోదు కాగా, కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76శాతం పోలింగ్ నమోదైంది. నవంబర్ 14న జరిగే ఓట్ల లెక్కింపు జరుగనున్న >>2

# వెంటనే 2622 కోట్లివ్వండి

**తుఫాన్ సాయం మంజూరు చేయాలని కేంద్ర బృందాన్ని కోరిన సిఎం చంద్రబాబు**

**కోత దశలో మాగాణి, మెట్ట పంటలకు తీవ్ర నష్టం**

**3109 గ్రామాల ప్రజలు అతలాకుతలం**

**రూ. 5217 కోట్ల పరిహారం కోరుతూ మధ్యంతర నివేదిక ఇచ్చాం: సిఎం**



మంగళవారం సిఎం చంద్రబాబును కలిసిన కేంద్ర బృందం

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను అనుహ్యంగా ఎపిని నష్టపరిచిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. కోతకు వచ్చే దశలో మాగాణి,మెట్ట పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వారందరిని కేంద్రం అత్యవసర సహకారాన్ని అందించి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి పాసుమీ బసు నేతృత్వంలో కేంద్ర బృందం ముఖ్యమంత్రిని కలుసుకుంది. రాష్ట్రంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని కేంద్ర బృందం అంచనా వేసింది. కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాలను కేంద్ర బృందం సందర్శించింది. రూ. 5,267 కోట్ల మేర తుపాను నష్టం వాటిల్లినట్టు కేంద్రానికి ఇప్పటికే ఓ మధ్యంతర నివేదిక రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. తక్షణ సాయంగా రూ. 2,622 కోట్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అభ్యర్ధించింది. రాష్ట్ర వ్యాప్తంగా 443 మండలాల్లోని 3,109 గ్రామాలు మొంథా తుపాను కారణంగా ప్రభావితం అయ్యాయని ప్రభుత్వం పేర్కొంది. దాదాపు 10 లక్షల మంది తుపాను, భారీ వర్షాలకు ప్రభావితం అయ్యారని ప్రభుత్వం నివేదికలో వెల్లడించింది. 9960 ఇళ్లు నీట మునిగాయని 1.11 లక్షల కుటుంబాలు నిరాశ్రయులయ్యారని ప్రభుత్వం పేర్కొంది.

తుపానుతో పాటు భారీ వర్షం కారణంగా 4566 ఇళ్లు దెబ్బతిన్నాయని స్పష్టం చేసింది 1.61 లక్షల హెక్టార్లలో పంటదెబ్బతిందని నివేదికలో ప్రభుత్వం వివరించింది. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారని కేంద్రానికి నివేదించింది. వ్యవసాయ పంటలతో పాటు ఆక్వా, పశుసంవర్ధకం, చేనేత రంగం కూడా తీవ్రంగా నష్టపోయినట్టు వెల్లడించింది. 4794 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని, 12,856 విద్యుత్ >>2



## పాక్ కోర్టు వద్ద భారీ పేలుడు

**12 మంది మృతి, 20 మందికిపైగా గాయాలు**

**ఇస్లామాబాద్, నవంబరు 11:** పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మంగళవారం నాడు నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులోకనీసం 12మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల >>2

# వేటాడి శిక్షిస్తాం




- ఢిల్లీ పేలుడు ఘటనలో ఏ ఒక్కరినీ వదలబోమన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- కేసు ఎన్ఐఎకు అప్పగింత
- కారు నడిపిన నిందితుని సోదరులు, తల్లి అరెస్టు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం: ఢిల్లీ సిఎం

**న్యూఢిల్లీ,నవంబరు 11:** అంతర్జాతీయంగా ఆందోళనకు గురిచేసిన ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారుబాంబు కేసులో ప్రాథమికనివేదికను కేంద్రానికి అందచేసారు. సంఘటన ప్రాంతంలో ఎన్ఐఎ, ఎన్ఎస్‌జి ఢిల్లీపోలీసులు ఇతర ఫోరెన్సిక్‌నిపుణులు చేపట్టినదర్యాప్తును క్రోడీకరించి నివేదికను హోంశాఖకు అందచేసారు. ఉగ్రదాడిగానే నిర్ధారించారు. ముందురోజు 2900 కిలోల ఐఇడి సామగ్రిని స్వాధీనంచేసుకున్న భద్రతా బలగాలు ఉగ్రనెట్‌వర్క్ బలపడుతోందన్న ఇంటెలిజెన్స్ నివేదికలు ఆధారంగానే అప్రమత్తం అయిన దశలో ఈ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ఆత్మాహుతి దాడిగానే పరిగణిస్తున్నట్లు దర్యాప్తు అధికారులు తమ నివేదికలో పొందుపరిచారు. అలాగే నిందితులు ఈ పేలుడు సామగ్రిని తీసుకెళుతుండగా ఆకస్మికంగా జరిగినదిగా ముందు అనుమానించారు. పేలుడు సామగ్రి భారీ ఎత్తున పట్టుబడటంతో మిలిటెంట్లు తమవద్ద ఉన్న సామగ్రిని మరోప్రాంతానికి తరలించేక్రమంలోనే ఈపేలుడు జరిగిందని నిర్ధారించారు. సమగ్రదర్యాప్తుకోసం ఎన్ఐఎకు అప్పగించడంతో మొత్తం బృందాలు రంగంలోకి దిగాయి. ఇదిలా ఉంటే మంగళవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. దీనితో 12 మంది మృతులు 25 మందికిపైగా గాయపడినట్లు ఏజెన్సీలు తమ నివేదికలో తెలిపాయి. దీనికితోడు దర్యాప్తుచేపట్టిన ఏజెన్సీలతో హోంమంత్రి అమిత్‌షా ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. కర్తవ్యభవన్‌లోని కేంద్ర హోంశాఖ కార్యాలయంలో ఈసమావేశం జరిగింది. ఢిల్లీకమిషనర్ సతీష్ గోల్చా, ఎన్ఐఎ డైరెక్టర్‌జనరల్ సదానంద్ వసంత్, జమ్ముకాశ్మీర్ డిజిపి నళిన్‌ప్రభాత్ వర్చువల్‌గా హాజరుకాగా ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తన్‌కుమార్, ఎన్ఎస్‌జి డైరెక్టర్ జనరల్లు, ఫోరెన్సిక్ ఉన్నతాధికారులు, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ డైరెక్టర్, ఈ సమీక్షకు హాజరయ్యారు. అంతేకాకుండా ఈసందర్భంగా సేకరించిన సిసిటివి ఫుటేజినికూడా సమీక్షలో వీక్షించి పార్కింగ్ ఏరియా ప్రాంతాన్ని మొత్తం తనిఖీ చేసారు. అయితే కారులో ఉన్నది ఒక్కడేనని భావిస్తున్నారు. ఆతడిని ఆత్మాహుతి దాడిగానే పరిగణించాల్సి ఉంటుందని హోంమంత్రికి వివరించారు. నాలుగు గంటలపాటు జరిగిన సమీక్ష అనంతరం ఈ పేలుడు కేసును ఎన్ఐఎ దర్యాప్తునకు ఆదేశించినట్లు హోంమంత్రి ప్రకటించారు.

**పేలుడు వెనుక ప్రతి ఒక్కర్ని వేటాడతాం...అమిత్‌షా**

సుదీర్ఘ సమీక్ష జరిగిన తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ పేలుడు ఘటన వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ వేటాడాలని హోంమంత్రి ఆదేశించారు. ఢిల్లీతోపాటు సరిహద్దు రాష్ట్రాలు, ఉగ్రకదలికలున్న రాష్ట్రాల్లో భద్రతపై హోంమంత్రి రెండు పర్యాయాలు సమీక్షనిర్వహించారు. ఈ ఘటనలోప్రమేయం ఉన్న ఏఒక్కరినీ ఉపేక్షించేది లేదని, అందరిపైనా ఉక్కుపాదంమోపుతామని అమిత్‌షా వెల్లడించారు. ఎర్రకోట పేలుళ్లకేసు దర్యాప్తును వేగవంతంచేసిన చర్యల్లోభాగంగా పోలీసులు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసారు.



మంగళవారం గుంటూరులో గ్రామీణాభివృద్ధిలో భాగస్వామైన వివిధ సంఘాలకు చెక్కులు అందజేస్తున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, చిత్రంలో కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

## లక్‌పతి దీదీలుగా 10 కోట్ల మంది

**మహిళా స్వావలంబనకు మరిన్ని కార్యక్రమాలు**


**యేడాదికి కనీసం లక్ష ఆదాయం వచ్చేలా చర్యలు**

**వాటర్‌షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సులో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

**గుంటూరు, నవంబరు 11, ప్రభాతవార్త :** రానున్న రోజుల్లో 10 కోట్లు మందిని లక్‌పతి దీదీలుగా మార్చటానికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రతి ఏడాది లక్ష రూపాయల ఆదాయం కనీసం రావాలని, ప్రస్తుతం రెండు, మూడు కోట్లుగా ఉన్న లక్‌పతి దీదీల సంఖ్య పెంచటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వాటర్ షెడ్ మహోత్సవ్‌పై రెండు రోజుల జాతీయ సదస్సు రెండవ రోజు గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయపాలెంలో మంగళవారం జరిగింది. ఈ జాతీయ సదస్సులో కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ >>2

## కల్తీ నెయ్యి బాగోతం.. వైవి సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు

**15న విచారణకు వస్తానని వెల్లడి**



వైవి సుబ్బారెడ్డి

**తిరుపతి,నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో ప్రధాన సూత్రధారుల్లో ఒకరైన మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని విచారణ చేయడానికి సిబిఐ సిట్ సిద్ధమైంది. ఈ మేరకు ఆయనను సోమవారం నోటీసులు ఇచ్చిన సిట్‌బృందం 13వతేదీ గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. అయితే తాను 15వతేదీ శని వారం హాజరవుతానని సిట్‌కు సమాధాన మిచ్చినట్లు తెలిసింది. ఇప్పుడు పాత్రధారులైన సరఫరాదారులు, వైవి పిఎ చిన్నఅప్పన్న, అజయ్ కుమార్‌ల రిమాండ్ రిపోర్టుల్లో ఆధారాల >>2

## మరో ఆరుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

**చత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న కాల్పులు**

**చర్ల,నవంబర్ 11, ప్రభాతవార్త :** చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్ష్యంగా విస్తృత కూబింగ్ జరుగుతుంది. ఒక పక్క భారీగా లొంగుబాట్లు జరుగుతుండగా మరో పక్క ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. తాజా నేషనల్ అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు తెలిసింది. నేషనల్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న రన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు నక్సల్ తారసపడటంతో ఇరువురిమధ్య కాల్పులు జరి >>2



మంగళవారం మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

## వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తా

**రూ. 200 కోట్లతో ప్రార్థనా మందిరాలు, షాదీఖానాల పునరుద్ధరణ**

**మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో సిఎం చంద్రబాబు**

**ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేసిన వారికి అవార్డుల ప్రదానం**

**విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** మైనారిటీ సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మైనారిటీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "దేశభక్తికి చిరునామా మౌలానా అబుల్ కలామ్ అజాద్. ఆయన దేశంలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికారు. దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారు. 1951లో మొదటిగా ఐఐటీ స్థాపించారు. అజాద్ స్ఫూర్తితోవిద్యారంగంలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఉర్దూ వర్సిటీపెట్టాం. రాష్ట్ర విభజన తర్వాత కర్నూలులో ఏర్పాటు చేశాం. ఒకప్పుడు మైనారిటీ సోదరులు మక్కాకు వెళ్లేందుకు బెంగళూరు, ముంబయి వెళ్లేవారు. హైదరాబాద్‌లో అసెంబ్లీకి ఎదురుగా హజ్ హౌస్ కట్టి అక్కడి నుంచి విమానంలో మక్కా పంపాం. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ ఏర్పాటు ఘనత టిడిపిదే. ఆనాడు దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి తీసుకున్న చర్యలతో చాలా మంది ముస్లింలు లబ్ధి పొందారు" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సంక్షేమంలో మైనారిటీలకు ప్రాధాన్యత**

"2025-26 బడ్జెట్‌లో మైనారిటీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు కేటాయించాం. ఎన్నికల్లో హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు >>2

## ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తా

**గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన వారందరికీ న్యాయం చేస్తాం**

**తొలగించిన పెన్షన్‌లు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తాం**

**72వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్**



మంగళవారం చెన్నూరికి చెందిన దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందించిన మంత్రి నారా లోకేష్

**విజయవాడ,నవంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల సమస్యలన్నింటి పరిష్కరించే దిశలో నిరంతరం ప్రభుత్వం కార్యచరణ నిర్వహిస్తుందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. ప్రజా దర్బార్‌లో ప్రజలనుంచి వచ్చే ప్రతి అర్జీని తాను స్వయంగా పరిశీలిస్తానని తెలిపారు. సంబంధిత అంశం పరిష్కారమయి లబ్దిదారు సంతృప్తి చెందితేనే తనకు సంతోషం అన్నారు. గత ప్రభుత్వంలో పలువురు లబ్దిదారులకు ఎంతో కష్టం కలిగించారని, వారందరికి తాము న్యాయం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యానికి, దాష్టికాలకు గురయిన టిడిపి కార్యకర్తలు, సానుభూతిపరులకు జరిగిన అన్యాయానికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 72వ రోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞప్తులు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలుపరిష్కరించి అండగా నిలుస్తామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. టిడిపి సానుభూతిపరుడిననే కక్షతో వైఎస్సార్సీ హయాంలో అప్పటి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తనపై అక్రమంగా హత్య కేసు బనాయించి ఇబ్బందులకు >>2



ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీ

## స్కూటర్లను ఢీకొన్న కంటైనర్

**చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై నెల్లూరు వద్ద ఘోర ప్రమాదం**

**ముగ్గురు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు**

**నెల్లూరు క్రైమ్, నవంబరు 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగర శివార్లలో చెన్నై కోలకతా 45వ నెంబర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనంతో పాటు సేకరించిన సమాచారం మేరకు చెన్నై వైపు నుండి కావలి వైపుగా వెళుతున్న చేపల కంటైనర్ లారీ నెల్లూరు ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు క్రాస్‌చేస్తున్న ఒక మోటార్ సైకి >>2

**కృష్ణా జిల్లాలో మరో ప్రమాదం : నలుగురు మృతి** 2లో

వార్త


ప్రస్తుతమున్న అవకాశాన్ని వాడుకోలేని వారు, ఎన్ని అవకాశాలిచ్చినా ఏమీ చేయలేరు.

-యూరిపిడెస్

# ఉగ్రవాదానికి ఊపిరి పోస్తున్నదెవరు?


దేశంలో అరాచకం ప్రబలిపోయింది. అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. అనుకోని సంఘటనలు మరీను. పెరిగిన శాస్త్రవిజ్ఞానం, సాంకేతికత దుష్టుల చేతుల్లో పడింది. వారే వీటిని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు. డిటోనేటరు ఉపయోగించి ఢిల్లీలో ముష్కరులు కొందరు కారులో ఆత్మాహుతి పేలుడుకు రూపకల్పన చేశారు. ఢిల్లీలో ఎర్రకోట వద్ద ఒక్కసారిగా పేలిన కారు వలన పెద్ద విధ్వంసానికే ఒడికట్టారు. టెర్రరిస్టుల ఘాతుకమేనని తేలిపోయింది. వారు మాత్రమే ఇలాంటి దురాగతాలకు పూనుకుంటారు. తాము శత్రువుగా భావించిన దేశ ప్రజల చెడును కోరుకుంటారు. ఒకపక్క దేశ నిఘా వర్గాలు టెర్రరిస్టుల కుట్రలను భగ్నంచేసి వారి వల్ల కలిగే ఆగడాలను అరికడ్తున్న వేళ ఢిల్లీ ప్రేలుడు దుర్ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ వద్ద సోమవారం సాయంత్రం కారులో విస్ఫోటం సంభవించగా 6 కార్లు,రెండు ఆటోలు పూర్తిగా ధ్వంసంకాగా 12మంది మృతిచెందారు. మరికొందరు ఢిల్లీ ఆసుపత్రులలో క్షతగాత్రులై చికిత్స పొందుతున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటనతో దేశమంతటా 'రెడ్ అలర్ట్' ప్రకటించారు. ఈ కుట్రకు పాత్రధారులెవరో, సూత్రధారులెవరో కనుక్కొనేందుకు వారి తదుపరి దుశ్చర్యల ఆటకట్టించేందుకు ఢిల్లీ యుపి, హర్యానా, జమ్మూకాశ్మీర్, పంజాబ్, హైదరాబాద్, విజయవాడలలో హై అలర్ట్ ప్రకటించారు. లాల్‌ఖిలా మెట్రో స్టేషన్ ట్రాఫిక్ సిగ్నల్ దగ్గరకు చేరుకున్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. డాక్టర్ ఉమర్ మహ్మద్ అనే వ్యక్తి కారులో పేలుడు పదార్థాలుంచి ఆత్మాహుతి దాడికి సిద్ధమైనట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ పేలుడు ఘటనను దేశద్రోహం ఉపా చట్టం కింద కేసు నమోదుచేశారు. ఢిల్లీ ఘటనకు డాక్టర్ ఉమర్‌ను కీలక సూత్రధారిగా ఎంచి ఎన్ఐఎ అరెస్టు చేసింది. పేలుడు కోసం అమ్మోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను ఉపయోగించినట్లు తేలింది. ఈ రసాయనిక ద్రావణం అత్యంత ప్రమాదకరమైనది. గతంలో లెబనాన్‌లో జరిగిన అతిపెద్ద పేలుడుకు ఓడలో ఉన్న అమ్మోనియం నైట్రేటే కారణం. పేలుడు తర్వాత హానికర విష పదార్థాలను విడుదల చేస్తుంది. ప్రాణాపాయకరమే. బీరుట్ నగరానికి ఆర్థికనష్టం కలిగించిన అతిపెద్ద దుస్సంఘటన అది. దాదాపు 200 మంది చనిపోయారు. వేలాది మంది క్షతగాత్రులయ్యారు. ఆనాటి దుర్ఘటన తాలూకు పథకాన్ని అర్థం చేసుకుని అదే తరహాలో ఢిల్లీ కారుబాంబ్ బ్లాస్ట్‌కు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. విధ్వంసకారుల ఆలోచనలు అంతకన్నా మంచి దారిలో ఉండే అవకాశం లేదు. కాగా ప్రజల్లో అప్రమత్తత తీసుకురావడం ద్వారా అధిక ప్రాణ, మాన, ఆస్తినష్టాలు లేకుండా చూసుకోగలం. కశ్మీర్‌లోని పహల్గెం సంఘటనలో నేరుగా యాత్రికులపై కాల్పులు జరిపిన దురాగతం తర్వాత ఉగ్రవాదులు ఉన్మాదం ఎలా ఉంటుందో తెలియచేసే ఘటనగా ఈ ప్రేలుడు భావించవచ్చు. ఆత్మాహుతి దాడిగా దర్యాప్తు బృందాలు చెబుతున్నా ఉగ్రవాదానికి పరాకాష్టగా కారు పార్కింగ్‌లో రిమోట్‌తో పేల్చిఉంటారని కూడా అనుమానిస్తున్నారు. దేశంలోని ప్రధాన నగరాలన్నీ ప్రస్తుత దర్యాప్తు బృందాల నిఘా పరిశీలనలో ఉన్నారు. హైదరాబాద్‌లో కూడా ఉగ్రవాదుల మూలాలు లేదా వారి కన్నుసన్నల్లో పనిచేసే స్లీపర్ సెల్స్ ఉంటాయని గత అనుభవాలు చెబుతున్నందున హైదరాబాద్‌లో అనుమానితుల ఇండ్లల్లో పరిసర ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో జల్లెడపడుతున్నారు. భూటాన్ వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీ ఉగ్రకుట్ర మూలాలు కనిపెట్టామని బాధాతప్త హృదయంతో చెప్పారు. ఢిల్లీకి సమీపంలోని ఫరీదాబాద్‌లో 9 మంది ఉగ్రవాదుల్ని 2900 కిలోల బాంబు తయారీ పదార్థాలను పట్టుకున్నరోజునే ఇలాంటి దుస్సంఘటన జరగడంతో 'ఉగ్ర'కుట్ర తాలూకు సమాచారాన్ని దర్యాప్తు సంస్థలు విశ్లేషిస్తున్నాయి. ఈ భారీ కుట్రకు కారకులై ఉంటారన్న అనుమానితులైన వారిని 3 రాష్ట్రాల్లో 8 మంది ఉగ్రవాదుల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే మరో విధమైన కుట్రలు కూడా బయటపడ్డాయి. ఉగ్ర లింకులున్నవారంతా డాక్టర్లే కావడం విచారకరం. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అహ్మద్ సయ్యద్ మొహియుద్దీన్ ఇంట్లోనే 'రెసిన్' అనే విషపదార్థాన్ని తయారు చేస్తున్నక్రమంలో పట్టుకున్నారు. మంచినీటి ట్యాంకుల్లో ప్రసాదాల్లో ఈ విషపదార్థాన్ని కలిపి భారీ సంఖ్యలో మనుషుల్ని చంపే పన్నాగంగా పోలీసులకు ప్రాథమిక సమాచారం లభించింది. తాజా పరిస్థితులను బట్టి ఉన్న విద్యావంతుల్లో కొందరు ఉగ్రవాదానికి ప్రోత్సాహకాలుగా బయటికొస్తున్నారు. ఈవిషయం తలుచుకోవడానికి విస్మయం కలిగిస్తోంది. ఒక చోట అత్యంత భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ మరో చోట జరుగకూడదని ఘోరం జరిగిపోయింది. ఇలా ఉగ్రవాదంవైపు ఉన్నత విద్యావంతుల్ని మరలించడమే కాదు. వారే క్రియాశీలకంగా ఉండేట్లు భారత్‌పట్ల శత్రుత్వాన్ని నూరిపోయడంలో ఉగ్రవాద సంస్థలు ఎంతకైనా తెగిస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలా భారత్‌లో దొరికిన ఉగ్రవాదులు విద్యాసంస్థలకు ధాతృత్వ సంస్థలనుంచి నిధుల కోసం కృషి చేయడం కొత్త కోణంగా ఆవిష్కృతమైంది. వీరికి పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయో దర్యాప్తు సంస్థలు తేల్చిచెప్పాలి. ఇరు దాయాది దేశాల మధ్య పోరు తప్పించుకోలేక పాలకులే పరోక్షంగా చిచ్చుపెట్టడం క్షమించరానిది.

నలుగురు రావడం ఆరంభం, నలుగురు సఖ్యతగా కలవడం అభివృద్ధి, నలుగురు కలిసి పనిచేయడం విజయం.



జ. ఇలియట్

నైతిక విలువలు విడిచిపెట్టి పూజచేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా, అది భక్తి కాదు రాక్షసభక్తి. కనుకనే రావణాదులు నాశనమయ్యారు.



బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### ఢిల్లీలో పేలుళ్లు అమానుషం

దేశ రాజధాని ఢిల్లీ పేలుళ్లతో దద్దరిల్లింది. ఎర్రకోట సమీపంలో పార్క్ చేసిన రెండుకార్లలో వరుస పేలుళ్లు సంభవించాయి. ఈ ఘటనలో 9మంది మృతి చెందారు అనేక మంది గాయపడ్డారు పేలుడు ధాటికి పలువురి శరీరాలు ఛిద్రమయ్యాయి. దీంతో ఆప్రాంతంలో భీతావహ దృశ్యాలు అక్కడివారిని కలిచివేశాయి. మరోపక్క మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశముందని పోలీసు ఉన్నతాధికారులు అంటున్నారు. ఢిల్లీ సహా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ఉగ్రవాదులు మరో మారు పంజా విసిరారు. మరోమారు ఇలాంటి ఘటనలుజరగకుండా జాగ్రత్త తీసుకోవాలి. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి దాడి ఘటనకు ప్రణాళిక వేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలి

పాఠశాలలో ఉన్న సంవత్సరానికి 220 పని దినాలలో ఒక్క రోజు కూడా పిల్లలకోసం లేదు. చాచా నెహ్రూ పుట్టిన రోజైననవంబర్ 14న బాలలదినోత్సవంగా జరుపుకుంటాం. కానీ ఆ రోజుకూడా పాఠాలు రోజూ లాగే చెప్పుకుంటూ ఉంటాం. కనీసం సంవత్సరంలో ఒక్క రోజు కూడా ఆటలు, పాటలు కోసం వినియోగించము. పిల్లలు ఉన్న పాఠశాలలో రకరకాల దినోత్సవాలపేరుతో పిల్లలు, పాఠశాల సమయం వృధాచేస్తాం. పిల్లలకు సృజనాత్మక అంశాలతో కూడిన ఎజండా విడుదల చేయాలి. అంతేకాకుండా ప్రతీ సంవత్సరం పిల్లల పండుగ కడు రమ్యంగా జరిగేటట్లు చూడాలి. దీనికోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలి. పిల్లలు పండుగ నాడు పిల్లలు నచ్చే మెచ్చే అంశాలనే అమలు పరచాలి.

- రాళ్లబండి సంగం నాయుడు, విజయనగరం

### మారుతున్న విలువలు

ఇటీవలికాలంలో పట్టణ ప్రాంతాల్లో 'లివింగ్ రిలేషన్‌షిప్' అనే ధోరణి వేగంగా విస్తరిస్తోంది. వివాహం చేసుకోకుండానే ప్రేమజంట కలిసి జీవించడం అనే ఈ విధానం పాశ్చాత్య ప్రభావంతో మన సమాజంలో స్థిరపడుతోంది. కొందరు దీన్నిస్వేచ్ఛా జీవనానికి ప్రతీకగాచూస్తే, మరికొందరుసాంప్రదాయ విలువలకువ్యతిరేకంగా భావిస్తున్నారు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ప్రజలతో ఉన్నవారికే నాయకత్వ పగ్గాలు

న్యూయార్క్ నగరానికి పిన్నవయస్కుడైన జోహ్రాన్ మందానీ ఎన్నిక కావడం చాలా కోణాల్లో శుభ సంకేతం. అంతే కాదు ఒక కొత్త చరిత్ర. వందేళ్ల తర్వాత అతి తక్కువ వయసులో ఎన్నికైన 34ఏళ్ల ఆయువకుడు ట్రంప్ విధానాలకు వ్యతిరేకం. దక్షిణాసియా మూలాలు, ఇంకా చెప్పాలంటే భారత మూలాలు కలిగి ఆ నగరంలో అత్యున్నత పదవికి ఎన్నికైన మొదటి వ్యక్తి. అక్కడి వాళ్లు ద్వేషించక పోయినా, అంతగా ఇష్టపడని మతానికి చెందినవ్యక్తి. సంపన్నులు, పెట్టుబడి దారులు శాసించే రాజకీయ రంగంలో నిలదొక్కుకున్న సాధారణ పౌరుడు. ఇన్ని విశేషాలతో గెలవడమేకాదు ఆయన ఎన్నికైతే ఫెడరల్ నిధుల్ని న్యూయార్క్ అందనివ్వనని ప్రస్తుత అధ్యక్షుడు, ప్రత్యర్థి పార్టీ పెద్ద,ట్రంప్ నేరుగా భయపెట్టినా ప్రజామోదం పొందిన నాయకుడు. ఆయన గెలుపుతో అమెరికా పౌరసమాజం ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పదనాన్ని మరోమారు చాటింది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మితిమీరిపోతున్న వ్యక్తిగత దూషణలు

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ముఖ్యమైన మూడు పార్టీలు అనగా రూలింగ్ కాంగ్రెసు, బి.జె.పి, బి.ఆర్.ఎస్. తీవ్రంగా తమ పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. గెలుపు తమదే అని ధీమాగా ప్రకటనలు చేసారు. తమస్తోమత కొలది ఓటర్లకు డబ్బు పంచారని కూడా వార్తలొచ్చాయి. ఈదేశంలో ఓటర్లను కొనకపోతే గెలుపు అసంభవమని అందరికి తెలిసిందే. ముఖ్యంగా ప్రజలను కలవరపరుస్తున్నదీ, అర్థంకానిది మరొకటున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారేమంటారంటే బిజెపి కిషన్‌రెడ్డి బిఆర్ఎస్ కెటిఆర్ బ్యాడ్ బ్రదర్స్ అని అంటే కెసిఆర్ గారు రేవంత్ రెడ్డిలు బ్యాడ్ బ్రదర్స్ అని కిషన్ రెడ్డి గారంటారు. ఇకపోతే హరీష్ రావు గారి ఉవాచ ఏమంటే రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి గారిది ఫెవికాల్ బంధమట.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పరిశ్రమలతో విద్యాసంస్థల అనుసంధానం

ప్రస్తుతం ఉన్న డిగ్రీ, పీజీ సిలబస్‌లో కాలానికి అనుగుణమైన మార్పులు అత్యవసరమయ్యాయి. ఉద్యోగ మార్కెట్ పెద్దఎత్తున మారిపోయింది. పరిశ్రమలు నైపుణ్యాలు, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యాన్ని కోరుతున్నాయి. విద్యార్థి పుస్తక జ్ఞానంతోబయటకువస్తున్నాడు. ప్రభుత్వం ముందుగా పరిశ్రమ-విద్యా సంస్థల అనుసంధాన విధానాన్ని బలోపేతం చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైల్వే సంస్కరణల ముసుగులో వ్యాపార ధోరణి!

**రిజర్వేషన్ పొందలేక రైలుబోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్‌లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ కేంద్రప్రభుత్వం గర్వంగా చెప్పుకునే 'అమృత్ కాలం'కి విరుద్ధమైన దృశ్యాలు. అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే, కానీ అవి సేవాధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్‌లు తగ్గించడం, ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం ఇవన్నీ ప్రజా సేవకుబదులు లాభదాయక వ్యాపారం వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తిరగదు. రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు ఇనుపనాడి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరికీడుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి, లాభాల వైపు కాదు.**

అప్పన్న గొనప

భారత రైల్వేలు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రాణాధారంగా శతాబ్దాలుగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న సంస్థ. ప్రతి రోజు సుమారు 2.3 కోట్ల మంది రైలు ద్వారా ప్రయాణం చేస్తారు. 1853లో ప్రారంభమైన ఈ వ్యవస్థ దేశ ఐక్యత, చౌకైన ప్రయాణం, గ్రామీణ ప్రగతి, కార్మిక జీవనాధారం వంటి అనేక రంగాలకు మూలస్థంభంగా నిలిచింది. కానీ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 'సంస్కరణలు' రైల్వే వ్యవస్థను వాణిజ్యపరమైన దిశలో మలుస్తూ, సామాన్య ప్రజల సేవల నుండి దూరం చేస్తున్నాయన్న అభిప్రాయం పెరుగుతోంది. 'సంస్కరణ' అనే పదం ఆచరణలో సాంకేతికత, సమర్థత, పారదర్శకతను సూచించాలి. కానీ భారత రైల్వేల్లో ఆ పదం ప్రస్తుతం 'ప్రైవేటీకరణ'కు సమానార్థకమైపోయింది. ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ ఆత్మను దెబ్బతీస్తూ, రైల్వే వ్యవస్థను కార్పొరేట్ దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు నిర్ణయాలు చూపుతున్నాయి. టికెట్ ధరల పెరుగుదల, సాధారణ స్లీపర్ కోచ్‌ల సంఖ్య తగ్గించడం, రిజర్వేషన్ సౌకర్యాల కఠినతరం, ప్రైవేట్ భాగస్వామ్యాల విస్తరణ ఇవన్నీ సాధారణ ప్రజలకు ప్రతికూలంగా మారాయి. గత 10ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే, 2014లో దేశవ్యాప్తంగా ప్యాసింజర్ ట్రైన్‌లలో స్లీపర్ కోచ్‌ల సంఖ్య సుమారు 47,000 ఉండగా, 2024నాటికి అది 38,000కు తగ్గింది. అదే సమయంలో ఎయిర్‌కండిషన్ (ఎసి) కోచ్‌ల సంఖ్య 19,000 నుండి 32,000కు పెరిగింది. అంటే సామాన్యుడు ఉపయోగించే స్లీపర్ సీట్లు 20శాతం తగ్గి, ధనవంతులకు అనువైన ఎసి సీట్లు 68 శాతం పెరిగాయి. వందే భారత్, తేజస్, బుల్లెట్ ట్రైన్ వంటి లగ్జరీ ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం ఈ మార్పుకు కారణమైంది. ఇది 'సబ్కా సాత్ సబ్కా వికాస్' అనే నినాదానికి విరుద్ధంగా ఉంది. రైల్వే బడ్జెట్ 2017లో సాధారణ బడ్జెట్‌లో విలీనం చేయడం కూడా పారదర్శకతను దెబ్బతీసింది. అప్పటి నుండి రైల్వే ఆదాయం, ఖర్చులు, సామాజిక సేవా రాయితీలపై స్వతంత్ర చర్చలు జరగడం తగ్గిపోయాయి. కంప్ట్రోలర్ ఆడిటర్ అండ్ జనరల్ (కాగ్) నివేదిక ప్రకారం, ప్యాసింజర్ సేవల నుండి వచ్చేఆదాయం మొత్తం రైల్వేరాబడిలో 2014లో 43శాతం ఉండగా, 2023లో అది 29శాతానికి పడిపోయింది. ఫ్రైట్ (సరకు రవాణా) ఆదాయం 63శాతానికి పెరిగింది. అంటే రైల్వేలు ప్రజా రవాణా కంటే వాణిజ్య రవాణాపైనే దృష్టి పెట్టాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్టేషన్ రీ డెవలప్‌మెంట్' 'రైల్‌పీఎస్‌యూ మోనిటైజేషన్', ప్రైవేట్ ట్రైన్ ఆపరేటర్ స్కీమ్' వంటి సంస్కరణలు ప్రజా సేవల కంటే ఆదాయ వనరుల పెంపుపై ఎక్కువగా కేంద్రీకృతమై ఉన్నాయి. సుమారు 150 ట్రైన్‌రూట్లు ప్రైవేట్ ఆపరేటర్లకు ఇవ్వాలన్న ప్రణాళిక ఉండగా, వాటి టికెట్ ధరలు ప్రస్తుత సాధారణ రేట్లకంటే 25-35 శాతం ఎక్కువగా ఉండేఅవకాశం ఉంది. ఇక స్లీపర్ కోచ్‌ల తగ్గింపు వల్ల గ్రామీణ మధ్యతరగతి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐఆర్‌సిటిసి డేటా ప్రకారం, 2023-24 సంవత్సరంలో రిజర్వేషన్ వేటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికుల సంఖ్య 4.2 కోట్లకు చేరింది. ఈసంఖ్య 2015లో 2.8కోట్లుగా ఉండేది. అంటే సీట్లు తగ్గి, డిమాండ్ పెరిగిపోయింది. పేద ప్రజలు



తక్కువ ధరలో ప్రయాణించే అవకాశం కోల్పోతున్నారు. డైనమిక్ ప్రైసింగ్ విధానం(విమాన టికెట్‌ల తరహా చార్జీలు) కూడా సాధారణ ప్రజల భారం పెంచుతోంది. ఒకే రైలులో ఒకే కోచ్‌కి భిన్నమైన ధరలు వసూలు చేయడం వల్ల పేద ప్రయాణికులు వెనక్కు తగ్గుతున్నారు. సీనియర్ సిటిజన్, విద్యార్థులు, రోగులు వంటి వర్గాలకు ఇచ్చే కన్సెషన్‌లు కూడా 2020తర్వాత నిలిపివేయబడ్డాయి. గణాంకాల ప్రకారం, 2019లో 11.5 కోట్లమంది కన్సెషన్ పొందగా, 2023లో అది2.3కోట్లకు పడిపోయింది. మరోవైపు, ఉద్యోగ నియామకాల తగ్గింపు కూడా గమనార్హం. 2015లో రైల్వేలో 15.3 లక్షల మంది పనిచేస్తుండగా, 2024లో అది 12.5 లక్షలకు తగ్గింది. సుమారు 3లక్షల ఉద్యోగాలు 'నాన్‌క్రిటికల్' పేరుతో రద్దుఅయ్యాయి. స్థానంలో అవుట్‌సోర్సింగ్ పెరిగింది. ఈ చర్యలు భద్రతా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. 2023లో రైల్వే ప్రమాదాలసంఖ్య 275 కాగా, 2014లో అది160 మాత్రమే. అంటే భద్రతా అంశాలు సాంకేతిక సంస్కరణల వెనుక మరిచిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్న 'వందే భారత్' ప్రాజెక్ట్‌లు దేశవ్యాప్తంగా 100రైళ్లు నడుస్తు న్నాయి. కానీ వీటిలో ప్రయాణించే వారిలో 90శాతం మంది మధ్యతరగతికి పైబడినవారు. సాధారణ స్లీపర్ ప్రయాణి కులు వీటికి దూరంగా ఉన్నారు. ఆ రైళ్ల టికెట్ ధరలు సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లకంటే సగటున 60శాతం ఎక్కువగా ఉన్నాయి. ఒక విశ్లేషణ ప్రకారం, సికిందరాబాద్ నుండి విశాఖపట్నం వందే భారత్ సీటు ధర రూ.1640 ఉండగా, అదే మార్గంలోని సాధారణ రైలు స్లీపర్ టికెట్ రూ.460 మాత్రమే. ఈ వ్యత్యాసం కేంద్ర ప్రభుత్వ రైల్వే విధానదిశను స్పష్టంగా తెలియజేస్తుంది. ప్రభుత్వం 'సంస్కరణలు' పేరుతో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సామాన్యుడు రైలు ప్రయాణం నుండి క్రమంగా దూరమవుతున్నాడు. నేషనల్ సాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) 2023 గణాంకాల ప్రకారం, గ్రామీణ ప్రాంతాల 62శాతం ప్రజలు రైల్వేబదులు బస్సులు లేదా ఇతర వాహనాలను ఎంచుకుంటున్నారు. 2014లో ఆ సంఖ్య 41 శాతం మాత్రమే. కారణాలు -టికెట్ ధరలు, సీట్లులభించకపోవడం, ఆన్‌లైన్ సాంకేతిక అడ్డంకులు, సౌకర్యాల లేమి. భద్రత పరంగాకూడా పరిస్థితి ఆందోళనకరం. సిగ్నల్ మానిటరింగ్, పాయింట్ మెషిన్ మెయింటెనెన్స్ వంటి విభాగాల్లో సిబ్బంది తగ్గిపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ, ప్రైవేట్ కంపెనీ లకు మెయింటెనెన్స్ కాంట్రాక్టులు ఇవ్వడం భద్రతా ప్రమాణాలను మరింత ప్రమాదంలో పడేస్తోంది. ఇక స్టేషన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల పేరుతో ప్రధాన నగరాల్లోని రైల్వే భూములను వాణిజ్య అవసరాల కోసం కేటాయించడం జరుగుతోంది. న్యూఢిల్లీ, ముంబై,లక్నో వంటి నగరాల్లో రైల్వే భూముల విలువ రూ.2.3 లక్షల కోట్లుగా అంచనా వేయబడగా,వాటిలో పెద్దభాగం కార్పొరేట్ ఒప్పందాలకు కేటాయించబడింది. ఈ విధమైన సంస్కరణలు రైల్వేలను ప్రజా సేవారంగం నుండి 'రెవెన్యూ జనరేటింగ్ కార్పొరేట్ మోడల్"గా మార్చుతున్నాయి. ఇన్ని మార్పుల మధ్య సామాన్యుడు ఎదుర్కొంటున్న దైనందిన ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి రావడం లేదు. రిజర్వేషన్ పొందలేక రైలుబోగీలలో కిటకిటలాడే జనాలు, టికెట్ రేట్ల భారంతో వెనక్కు వెళ్లే విద్యార్థులు, స్టేషన్‌లో తాగునీరు లేదా టాయిలెట్ లేని పరిస్థితుల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు ఇవన్నీ కేంద్రప్రభుత్వం గర్వంగా చెప్పుకునే 'అమృత్ కాలం'కి విరుద్ధమైన దృశ్యాలు. అంతిమంగా చెప్పాలంటే, రైల్వే సంస్కరణలు అవసరమే,కానీ అవి సేవాధోరణిని నశింపచేయకుండా ఉండాలి. స్లీపర్ కోచ్‌లు తగ్గించడం,ధరలు పెంచడం, ప్రైవేటీకరణ పెరగడం ఇవన్నీ ప్రజా సేవకుబదులు లాభదాయక వ్యాపారం వైపు తీసుకెళ్తున్న సూచనలు. ప్రజల విశ్వాసం కోల్పోతే రైల్వే గాడి తిరగదు. రైల్వేలు భారత ప్రజాస్వామ్యపు ఇనుప నాడి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు నిజంగా అభివృద్ధి దిశగా నడుస్తున్నాయా లేక ప్రజల సేవా దిశ నుండి తప్పిపోయాయా అనే ప్రశ్నకు సమాధానం ఇప్పుడు ప్రజల అనుభవంలోనే దాగి ఉంది. రైల్వే చక్రం గిరికీడుతూ ఉండాలంటే, దాని దిశ ప్రజల వైపు ఉండాలి, లాభాల వైపు కాదు. •

# వీధి కుక్కల నియంత్రణలో నెదర్లాండ్స్ ఆదర్శం

బసవరాజు నరేవీదర్ రావు

ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 20 కోట్ల వీధి కుక్కలున్నట్టు తెలుస్తున్నది. వీటివల్ల సంక్రమించే ప్రమాదకరమైన రేబీస్ వ్యాధి ప్రతియేటా వేలాది మందిని బలికొంటున్నది. అందువల్ల వీధి కుక్కల నియంత్రణ పలుదేశాలకొక ప్రధాన సమస్యగా పరిణమించింది. ప్రపంచంలోని దేశాలన్నీ పౌరులమీద వీధికుక్కల దాడులతో తల్లడిల్లుతన్నా , ఒక్క దేశంలో మాత్రం వీధుల్లో వీధికుక్కలు కనిపించవు. అందువల్ల కుక్కకాటు బాధితులు ఆ దేశంలో మచ్చుకయినా కనిపించరు. దీనివల్ల వీధికుక్కల సంపూర్ణ నియంత్రణలో విజయం సాధించిన తొలిదేశంగా గుర్తించబడిందా దేశం. ఆ దేశమే యూరప్‌లోని నెదర్లాండ్. అయితే ఈవిజయం ఆ దేశంలో ఒక్క రోజులో రాలేదు. దశాబ్దాలుగా ఆదేశ ప్రభుత్వాల కృషి ఈ విజయం వెనుక దాగివుంది. అంతేకాదు ఆదేశ జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ కృషికి అండగా నిలిచారు. వాస్తవంగా 18, 19 శతాబ్దాల్లో నెదర్లాండ్ సంపన్న కుటుంబాల్లో పెంపుడు కుక్కలని హోదాకు చిహ్నంగా భావించేవారు. అందువల్ల ప్రతి సంపన్న కుటుంబం కొన్ని కుక్కలని పెంచుకొనేది. అయితే 19వ శతాబ్ధంలో ఆ దేశంలో కుక్కల్లో రేబీస్ వ్యాధి ప్రబలింది. దీనితో భయపడ్డ కుక్కల యజమానులు అన్నేళ్ళుగా తాము అల్లారు ముద్దుగా పెంచుకొన్న పెంపుడు కుక్కలని వీధుల్లోకి తరిమారు.. ఈ కుక్కల్లో చనిపోయేవి చనిపోగా బ్రతికిన కుక్కలు తమ సంతతని వీధికుక్కలుగా విపరీతంగా పెంచుకొన్నాయి. ఒక ఆడకుక్క ఏడాదికి పది పిల్లలని సృష్టిస్తూ అయిదు సంవత్సరాల్లో తనకుటుంబాన్నిఅయిదువేలకు పెంచుతుంది. అందువల్ల సరైన ఒక విధానం, దానితోపాటే నిరంతర కృషి వుండాలని నెదర్లాండ్ ప్రభుత్వం భావించింది. దానికనుగుణంగా కార్యాచరణ కొనసాగింది. వివిధ వర్గాలనుండి సూచనలు సేకరించిన ప్రభుత్వం చివరగాఈ సిఎన్‌విఆర్ పద్ధతిని తన విధానంగా మార్చుకొంది. వివరంగా చెప్పాలంటే, మొట్టమొదట వీధి కుక్కలని పట్టుకొని సంరక్షణ గృహాలకు తరలిస్తారు, రెండవ దశలో శస్త్ర చికిత్స ద్వారా వాటికి కుటుంబ నియంత్రణ చేస్తారు. మూడవ దశలో వాటికి వ్యాధులు సోకకుండా టీకాలు ఇస్తారు. ఆ తరువాత వాటిని ఎక్కడినుండి తెచ్చారో అక్కడే వదిలి పెడతారు. ఈ విధానం పాటించడంతో నెదర్లాండ్‌లో వీధికుక్కల నియంత్రణ సంపూర్ణ విజయవంతమైంది. నెదర్లాండ్ విధానాన్ని పరిశీలించిన వివిధ దేశాలు తమ దేశాల్లో కూడా ఈ విధానాన్ని అనుసరించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇక మన దేశ విషయానికొస్తే మన దేశంలో 1.53కోట్ల వీధి కుక్కలున్నాయని, వీటివల్ల సంక్రమించే రేబీస్‌తో20వేలమంది మరణిస్తున్నారని తెలుస్తున్నది. ప్రత్యేకంగా మన రాష్ట్రమ్లో 5.5 లక్షల వీధికుక్కలున్నట్టు,, వీటవల్ల రేబిస్ సోకిపదుల సంఖ్యల్లో పౌరులు మరణిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. మనకేంద్ర ప్రభుత్వం ఈవిషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ వీధికుక్కల నియంత్రణకు తగు చర్యలని చేపట్టాల్సిన అవసరముంది. అంతేకాదు అవసరమనిపిస్తే అమాత్యులతో కూడిన ఒక అధికారుల బృందాన్ని నెదర్లాండ్ పంపించి, ఆ ప్రభుత్వం అనుసరించిన విధానాలను పరిశీలించి, వాటిని మన దేశంలో అమలు పరిచి వీధి కుక్కలను నియంత్రించాల్సిన అవసరముంది. •

# 'న్యూ మల్టీ పోలార్ వరల్డ్' ఇక అసాధ్యమేనా?

సుంకవల్లి సత్తిరాజు

భారత్ పై అమెరికా వత్తిళ్లు పని చేస్తున్నాయా? అంటే కొన్నిసార్లు అవునని, మరికొన్ని సార్లు కాదనే సమాధానం మనకు లభిస్తుంది. అమెరికా భారత్‌పై ఇప్పటికే వాణిజ్య సుంకాలు పెంచి, వీసా నిబంధనలు కఠినతరం చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై విదేశాల్లోనే కాకుండా స్వదేశంలో కూడా తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నది. ఇటీవల యు.ఎస్‌లోని రాష్ట్రాల గవర్నర్ల ఎన్నికల్లోను,ఆర్థిక రాజధాని న్యూయార్క్ మేయర్ ఎన్నికలోను రిపబ్లికన్ పార్టీ చిత్తుగా ఓడిపోవడమే ఇందుకు నిదర్శనం. అయినా ట్రంప్ ధోరణిలో మార్పు రావడం లేదు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేయడానికి మరో పర్యాయం అవకాశం లేనందున తనకు ఇదే ఆఖరి అవకాశంగా భావించిన ట్రంప్ తన అహాన్నిబలంగా ప్రదర్శిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నాడు. ఇతర దేశాల వ్యవహారాల్లో తలదూర్చుతూ, యుద్ధ సమయాల్లో తనకు అనుకూలమైన దేశాలకు ఆర్థిక, ఆయుధ సహాయం చేస్తూ అమెరికా ఆర్థికంగా నష్టపోతున్న మాట వాస్తవం. రష్యా,ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి అప్పటి జోబైడెన్ నాయకత్వంలోని అమెరికా ప్రభుత్వమే కారణం. రష్యా సమగ్రతను, సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని రెచ్చగొట్టి, భారీగా ఆయుధాలను సరఫరా చేసి, ఆర్థిక సహాయం చేసి రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధాన్ని సుదీర్ఘ కాలం కొనసాగేలా చేసిన అమెరికా ప్రస్తుతం శాంతి ప్రవచనాలు వల్లించడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా బహు విచిత్రంగా ఉంది. రష్యా ఉక్రెయిన్ దేశాలు ఈ యుద్ధంలో అపారమైన ప్రాణనష్టం చవిచూస్తున్నాయి. వేలాది మంది పౌరులు, సైనికులు మరణించినట్టు కొన్ని నివేదికలు సూచిస్తున్నా లక్షలాది మంది పౌరులు,సైన్యం ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ఊహించిన దానికంటే భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించిన దాఖలాలు కనబడుతున్నాయి. ఈ పాపం అమెరికాదే. అమెరికా జోక్యం లేకపోతే ఈ యుద్ధం ఎప్పుడో ముగిసిపోయేది. ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలనుకోవడం, అందుకు అమెరికా,నాటో దేశాలు వత్తాసు పలకడమే ఇంతటి విధ్వంసానికి కారణం. తన పొరుగునున్న ఉక్రెయిన్‌లోకి నాటోదేశాలు ప్రవేశిస్తే, అది రష్యా సమగ్రతకు, సార్వభౌమత్వానికి పెను ప్రమాదమన్న విషయం అమెరికా, ఉక్రెయిన్ దేశాలకు తెలియదా? ఇందుకు రష్యా అంగీకరించి మిన్నకుంటుందా? అందుకే రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగింది. అయితే రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా రష్యాతోసహా పలు ప్రపంచదేశాలు మొదట్లో భావించాయి. అయితే అమెరికా, నాటో దేశాల సహాయంతోనే ఉక్రెయిన్ ఇంతకాలం బలమైన ఆయుధ సంపత్తి గల రష్యాను ధీటుగా ఎదుర్కొంటున్నది. ఈయుద్ధాన్ని ట్రంప్ మొదటి నుండి వ్యతిరేకిస్తున్న మాట వాస్తవం. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ తాను అధికారంలోకి వస్తే యుద్ధాన్ని క్షణాల్లో ఆపేస్తానని ప్రకటించారు. అయితే ట్రంప్ వాగ్దానం ఇప్పటికీ ఆచరణకు నోచు




కోలేదు. రష్యా,ఉక్రెయిన్ దేశాలు పట్టువిడుపులు లేకుండా యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ విషయంలో ఉభయ దేశాలు ట్రంప్ మాటను పెడచెవిన పెట్టి మారణహోమం కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధానికి ఆజ్యం పోసిన అమెరికా ఇప్పుడు భారత్‌ను నిందిస్తూ, భారత్‌పై వాణిజ్య సుంకాలను భారీగా పెంచుతూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని హెచ్చరించడంలో హేతుబద్ధత లేదు. చైనా తర్వాత రష్యా చమురుకు భారత్ పెద్ద దిగుమతిదారుగా ఉంది. ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడినా, రష్యా భారత్‌కు తక్కువ ధరకే చమురును ఎగుమతి చేస్తున్నది. రష్యాతో భారత్‌కు చిరకాల వాణిజ్య, దౌత్యపరమైన సన్నిహిత సంబంధాలున్నాయి. రష్యాతోగల వ్యూహాత్మక రక్షణ, సాంకేతిక ఒప్పందాలు భారత్‌కు ఎంతగానో సాయపడుతున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ప్రదర్శించిన సైనిక, వైమానిక, సాంకేతిక వ్యూహాలకు పాక్ బెంబేలెత్తిపోయింది. పాక్‌కు అమెరికా సరఫరా చేసిన ఆయుధాలు కూడా ఎందుకూ కొరగాకుండా పోయాయి. పటిష్టమైన భారత్ రక్షణవ్యవస్థను చూసి అమెరికా కూడా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలోనే భారత్ రష్యాల మధ్య స్నేహసంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి అమెరికా కుట్రలు పన్నుతున్నది. ఈప్రయత్నాల్లో భాగమే భారత్‌పై సాగిస్తున్న ట్రేడ్‌వార్, వీసా ఆంక్షలు. కెనడా కూడా అమెరికా బాటలోనే పయనిస్తూ, భారతీయులకు స్టడీ పర్మిట్లను భారీగా తగ్గించింది. ఆస్ట్రేలియాలోకూడా భారతీయులకు వ్యతిరేకంగా ఇటీవల పెద్ద ర్యాలీ జరిగిన సంగతి విదితమే. అమెరికా వత్తిడికి తలొగ్గిమరికొన్ని దేశాలు భారత్ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించాలని చూస్తున్నా, భారత్‌తో వాటికున్న వాణిజ్య అవసరాల రీత్యా వెనకడుగు వేస్తున్నాయి. అయితే అమెరికా మాత్రం మాటల్లో భారత్‌ను గొప్ప దేశం, మిత్ర దేశం అంటూ ప్రశంసిస్తూనే భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నది. ఆ ప్రయత్నంలో భాగమే రష్యాతో భారత్‌కు గల సంబంధాలను దెబ్బతీయడం. రష్యా వద్ద చమురు కొనుగోలు చేయవద్దనే అమెరికా ప్రయత్నం ఫలిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలు భారత్ ఆయిల్ కంపెనీలు రష్యా నుండి క్రూడాయిల్ దిగుమతులను తగ్గించుకుంటున్నాయి. ఈ ఏడాది చివరికల్లా రష్యా నుండి భారత్ కు ఆయిల్ దిగుమతులు భారీగా తగ్గే అవకాశముంది. ఈ సంఘటనతో పాకిస్థాన్‌ను ఎదిరించినట్టుగా అగ్రరాజ్యమైన అమెరికాను భారత్ ఎదురించే సాహసం చేయబోదన్న వాస్తవం నిరూపితమైనది. అమెరికాతో గల సహజమైన మైత్రి,వాణిజ్య సంబంధాల దృష్ట్యా భారత్ ఏరికోరి ఇబ్బందులు కొనితెచ్చుకోలేదు. ఈ కారణంగానే అమెరికా పట్ల భారత్ గట్టిగా వ్యవహరించడం లేదన్నది వాస్తవం. ఇక 10 దేశాల సభ్యులతో కూడిన 'బ్రిక్స్ కూటమి'కూడా అమెరికా డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకురాలేదనే వాదన కూడా నిజమే. చైనా తన దేశ కరెన్సీ యువాన్ విలువ పెంచుకోవాలని,అమెరికా డాలర్ విలువను తగ్గించాలని ప్రయత్నిస్తున్నా భారత్ చైనాతోకలిసి ఈ సాహసం చేయబోదనే చెప్పాలి. అమెరికా జిడిపి (30.6 ట్రిలియన్ డాలర్లు)భారత్ జిడిపి (4.19ట్రిలియన్ డాలర్లు)తో పోల్చి చూస్తే సుమారు ఏడు రెట్లు అధికం. ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగినప్పటికీ2047వరకు అమెరికా ఆర్థిక వ్యవస్థను చేరుకోవడం భారత్‌కు అసాధ్యం. భారత్ కంటే అనేకవిషయాల్లో ముందంజలో ఉన్న అమెరికా ప్రస్తుతం పాక్‌తో అంటకాగుతూ భారత్‌ను ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించడం హాస్యాస్పదం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగాపని చేసే అమెరికా తన స్వప్రయోజనాల కోసం పాక్‌నుచేరదీయడం అత్యంత ప్రమాదకరం. ఇటీవల రష్యా,భారత్, చైనాలు అమెరికాకు ధీటుగా బలమైన ప్రత్యామ్నాయం కాగలవన్న నమ్మకంఏర్పడినా,భారత్ చైనాలు ఒకరినొకరు విశ్వ సించే పరిస్థితులు లేనందున ప్రపంచదేశాలు ఆశించే న్యూ మల్టీ పోలార్ వరల్డ్ ఒకమిథ్యగా మిగిలే అవకాశాలే అధికం. •

Main tab page 111_Main tab page 111.qxd 11/11/2025 11:09 PM Page 1



## సిఎంకు ఒక్కరోజు వేతనం అందజేసిన పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఏపిలో ఇటీవల సంబవించిన మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులకు, ప్రజలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా సహకారం కేంద్ర బ్యాంక్ ఉద్యోగులు వారి అక్టోబర్ నెలలో ఒకరోజు వేతనం రూ.5,24,092లను సియంరిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. మంగళవారం పిసిపల్లి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు టిడిపి ఉపాధ్యక్షులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో చెక్కును పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య అందజేశారు. విపత్తు సమయంలో రాష్ట్ర ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత ఇచ్చుటకు ప్రకాశం జిల్లా సహకార కేంద్రబ్యాంక్ ఉద్యోగులు ముందుంటారని పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని అభినందించారు.

## పరిశ్రమలపార్కు ప్రారంభోత్సవానికి హాజరైన అధికారులు

**కొండపి, ప్రభాతవార్త**






కొండపి మండలంలోని నెనోరుపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్మెస్ ఎంఇ పరిశ్రమల పార్కును, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనుండగా ఈ కార్యక్రమానికి మండల అధికారులు హాజరయ్యారు. జిల్లాలోని కనిగిరి నియోజకవర్గం పెదర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి అనంతరం జిల్లాలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల పార్కులను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అధికారకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయా పరిశ్రమల పార్కు ఏర్పాటు వలన జరుగు అభివృద్ధి ఉపయోగాలు గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులతో పాటు గ్రామస్తులు భారీ స్థాయిలో హాజరయ్యారు.

## నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

### - పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ కుమార్

**ఒంగోలు, ప్రభాతవార్త**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దాసుధీర్ కుమార్ అన్నారు. ఒంగోలు తన కార్యాలయంలో ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ రవికుమార్, కో కన్వీనర్ చక్కా వెంకట కేశవరావు, జిల్లా ఆర్యవైశ్య జర్నలిస్టులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా ఏర్పాటు చేయడం ఒక నూతన అధ్యయమని కొనియాడారు. ఈ సంఘం ఏర్పాటుకు కృషిచేసిన రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ రవికుమార్ను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, సేవా రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జలదంకి వెంకటకృష్ణారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, కోశాధికారి రావికింద లక్ష్మీనరసింహం, జెమిలి నాగేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు చంద్ర పాల్గొన్నారు.

## 16న సనాతన ధర్మక్షయము కలి ధర్మమయము పుస్తకావిష్కరణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రముఖ కవి అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మము కలి ధర్మక్షయళము పుస్తకం ఆవిష్కరణ ఈనెల 16వ తేదీ జరుగుతుందని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తేళ్ళ అరుణ మాట్లాడుతూ 16వ తేదీన ఒంగోలు జిల్లా గ్రంథాలయంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడూరి వెంకటేశ్వరరావు పాల్గొంటారని ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందర రావు పుస్తక సమీక్ష చేస్తారని పేర్కొన్నారు. ఇంకా పలువురు సాహిత్య వేత్తలు విశిష్ట అతిథులుగా, గౌరవ అతిథులుగా పాల్గొంటారని ఆమె తెలిపారు. అదేవిధంగా సాహిత్య రంగంలో కృషిచేసిన పలువురికి ఆత్మీయ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సాహిత్య వేత్తలు, కవులు, కళాకారులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తేళ్ళ అరుణ విజ్ఞప్తి చేశారు .కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, జిల్లా కోశాధికారి బీరం అరుణ, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య తదితరులు పాల్గొన్నారు

## బాబు గారు ఇలాంటి తప్పులు చేయొద్దు ప్లీజ్..!

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చేస్తున్న వ్యాఖ్యలపై పార్టీ ఎమ్మెల్యేల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయంటున్నారు. చిన్న విషయాన్ని కూడా పెద్దగా చూపుతుండటం వల్ల నియోజకవర్గాల్లో తాము చులకన అవుతామని కొందరు ఎమ్మెల్యేలు మదనపడుతున్నారని టీడీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అధినేతలో ఎప్పుడూ ఇలాంటి ధోరణి చూడలేదని, కానీ ఈ సారి ఆయన తీసుకుంటున్న అతి జాగ్రత్తల వల్ల మొదటికే మోసం జరిగే ప్రమాదం ఉందని సీనియర్లు వాపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కోసం తెలిసిన తాము క్రమశిక్షణ రాహిత్యంతో ఎలా నడుచుకుంటామని, ఏదో సందర్భంలో చేసిన చిన్న పొరపాట్లను కూడా పెద్దవిగా చేసి చూపడం కరెక్ట్ కాదని ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఆవేదన చెందుతున్నారని అంటున్నారు. పార్టీలో 48 మంది ఎమ్మెల్యేలు సరిగా పని చేయడం లేదని, వారందరికి నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు ఇటీవల ప్రచారం జరిగింది. ఈ నెల 8న పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన సీఎం చంద్రబాబు పార్టీ బ్యాక్ ఆఫీసు సిబ్బంది, ఫోగ్రాం కమిటీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 48 మంది ఎమ్మెల్యేలు నెల నెలా జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎగరవేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని సీరియస్ అయ్యారు. అయితే ఈ విషయంలో ముఖ్యమంత్రి కోప్పడటంలో తప్పేమి లేకపోయినా, ఆ విషయాన్ని మీడియాకు లీకు చేయడంపైనే ఎమ్మెల్యేల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు చెబుతున్నారు. ఈ విషయంలో పార్టీ కార్యాలయ సిబ్బందిని సీఎం అదుపు చేయాల్సిన అవసం ఉందని ఎమ్మెల్యేలు కోఉతున్నారని చెబుతున్నారు. 48 మంది ఎమ్మెల్యేల నుంచి వివరణ తీసుకోవాలని, పార్టీ ప్రభుత్వ పనుల్లో పాల్గొనేలా వారిని గైడ్ చేయాలని సీఎం సూచిస్తే, మీడియాలో తప్పుగా ప్రచారం జరిగిందని పలువురు ఎమ్మెల్యేలు పార్టీ పెద్దల వద్ద ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని ప్రత్యర్థి మీడియా తప్పుగా ప్రచారం చేస్తోందని ఎమ్మెల్యే వాపోతున్నారు. తాము సిగా పని చేయడంలేదని ముఖ్యమంత్రి అన్నారని, నియోజకవర్గాల్లో తమకు వ్యతిరేక వాతావరణం ఉందని ప్రత్యర్థులు చాటున్నారని, దీని వల్ల రాజకీయంగా ఇబ్బంది తలెత్తుతుందని ఎమ్మెల్యేలు వాదిస్తున్నట్లు చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో కొన్ని ఇబ్బందులు సమయానికి చెక్కులు అందకపోవడం వంటి కారణాల వల్ల ఎక్కడో, ఎప్పుడో లోపం జరిగి ఉంటుందని, అంత మాత్రాన తాము పూర్తి పని చేయడం లేదన్న అభిప్రాయానికి రావడం కరెక్టు కాదని కొందరు ఎమ్మెల్యేలు పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చినట్లు చెబుతున్నారు. అయితే పార్టీ కార్యాలయంలో పని చేసిన వారు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మాట్లాడే అంతర్గత విషయాలను రహస్యంగా ఉంచాల్సింది పోయి మీడియాకు లీక్ చేయడం వల్ల ఎక్కువ నష్టం జరుగుతుందని అంటున్నారు. ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారని, 48 మంది ఎమ్మెల్యేలు సరిగా పని చేయడం లేదని ప్రచారం జరగడం వల్ల ప్రభుత్వ పరపతి బలహీనమయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యేలు హెచ్చరిస్తున్నారని అంటున్నారు. 135 మంది ఎమ్మెల్యేల్లో 48 మంది అంటే దాదాపు మూడొంతుల మంది టీడీపీ ఎమ్మెల్యేలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు అధినేత చెప్పినట్లు పార్టీ కార్యాలయం నుంచి లీకులు ఇవ్వడంపై ఎమ్మెల్యేలు విస్మయం వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. దీన్ని అలుసుగా తీసుకుని ప్రత్యర్థులు ప్రజల్లో గందరగోళం సృష్టించేలా వార్తలు ప్రచారం చేసే అవకాశం ఉందని వాపోతున్నారు. ఇకపై ఇలాంటిది ఏదైనా ఉంటే పార్టీ కార్యాలయం నుంచి నేరుగా తమకు సమాచారం ఇవ్వాలని, అలా కాకుండా పత్రికలకు లీకులు ఇవ్వడం వల్ల అధినేత చంద్రబాబుకు మచ్చ తేవొద్దని కొందరు ఎమ్మెల్యేలు పార్టీ కార్యాలయ సిబ్బందిని కోరినట్లు చెబుతున్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన బొట్లా రామారావు

**ఒంగోలు, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మెహన్‌రెడ్డిని తాడేపల్లిలోని కార్యాలయంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, దర్శి, సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గముల పరిశీలకులు బొట్లా రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు.

# వెలుగొండ జలాలతో కనకపట్నంగా కనిగిరి

- సీఎం చంద్రబాబునాయుడు
- ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి శ్రీకారం
- కనిగిరి ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభం చేసిన సీఎం
- పరిశ్రమలకు భూమి, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తాం
- ఎంఎస్ఎంఈ ద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం



**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెద్దచెర్లోపల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆలోచనలతో ముందుకు రండి, అవకాశాలు మీ ముందే ఉన్నాయి. ప్రభుత్వం చేయూత ఇస్తుంది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పెట్టుబడులకు అనువుగా ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. సమగ్ర పారిశ్రామికాభివృద్ధి దిశగా రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్న సీఎం, ప్రకాశం జిల్లాలో కూడా పరిశ్రమలతో పాటు నీటి వనరుల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. 2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్ల అందిస్తాం. కనిగిరి ఇక కనకపట్నంగా మారుతుందని స్పష్టం చేశారు.

**ప్రకాశం జిల్లాకు నీళ్లు, పరిశ్రమలు- రెండు అస్త్రాలతో అభివృద్ధి:**

ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం వంటి కరువు ప్రాంతాలకు పరిశ్రమలు, నీటి వనరులు తీసుకురావడం మా ప్రాధాన్యం, శ్రీశైలం నుంచే కాదు, గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతాలకు తెస్తాం అని హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వృద్ధికి తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించిందని సీఎం వివరించారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటవుతోంది. ఇది జిల్లాకు పరిశ్రమల కేంద్రంగా మారేందుకు దోహదం చేస్తుంది అని పేర్కొన్నారు.

**కనిగిరి పార్కుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 50 పార్కులు ప్రారంభం:**

ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా 17 జిల్లాల్లో ఏర్పాటు చేసిన మరో 49 ఎంఎస్ఎంఈ పార్కులను కూడా ప్రారంభించారు. 868 ఎకరాల విస్తీర్ణంలో రూ.873 కోట్లతో ఈ పార్కులు అభివృద్ధి చేయబడ్డాయి. పారిశ్రామిక పార్కుల్లో భూమి పొందిన 1,597 ఎంఎస్ఎంఈ సంస్థలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించగా, రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పడిన 38 మెగా పారిశ్రామిక యూనిట్లు కూడా వర్చువల్‌గా ప్రారంభమయ్యాయి. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలి. ఉపాధి ఇవ్వడం మాత్రమే కాదు. పరిశ్రమలకు నడిపే స్థాయికి యువత ఎదగాలి. అందుకు కావాల్సిన అన్ని సదుపాయాలను ప్రభుత్వం అందిస్తుందని సీఎం అన్నారు.

**మహిళలకు, రైతులకు కొత్త దారులు:**

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దుతామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. రైతులు ఎఫ్‌పీవోలు ఏర్పరుచుకుని పారిశ్రామిక రంగంలోకి రావాలి. హార్టికల్చర్, ఆక్వా సేవా రంగాలన్నింటిలోను రాష్ట్రం ముందుకు దూసుకుపోతుంది. ప్రతి ప్రాంతం వనరులను సద్వినియోగం చేసుకుని సంపద సృష్టిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఒనుడా ఛైర్మన్ షేక్ రియాజ్, ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజు, సెక్రటరీ యువరాజ్, కలెక్టర్ రాజాబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ ఏరువ రమాదేవి శ్రీనివాసులు, జిల్లా ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు, షేక్ ఫిరోజ్, అచ్చాల రవి, షేక్ రీట్ ఫయాజ్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, ముచ్చిమూరి చెంచిరెడ్డి, బాలు ఓబుల్‌రెడ్డి, కొండా కృష్ణారెడ్డి, గంగవరు నాగిరెడ్డి, ఆర్కే గ్రాండ్ అధినేత పోలంరెడ్డి రామకృష్ణారెడ్డి, ఉండేల శ్రీనివాసరెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.








## ఒంగోలుకు వస్తున్న బస్సు దగ్ధం

**ఒంగోలు, ప్రభాతవార్త**

హైదరాబాద్ నుంచి ఒంగోలుకు వస్తున్న విహారీ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును ఆపి, క్లినర్‌తో కలిసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు వారు పేర్కొన్నారు. బస్సులో ఎలాంటి భద్రతా పరికరాలు లేవని, ఇంజిన్‌లో మంటలు అంటుకున్న కొద్దిసేపటికి బస్సు పూర్తిగా కాలిపోయిందని ప్రయాణికులు ఆరోపించారు.



# పర్చూరును తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా ప్రకటించండి

- కొండంత వేదన.. రైతాంగాన్ని ఆదుకోండి
- ప్రతి రైతుకు న్యాయం చేయాలి
- వరదకు శాశ్వత పరిష్కారం చూపాలి
- కేంద్ర బృందానికి ఎమ్మెల్యే ఏలూరి లేఖ
- ఎమ్మెల్యే లేఖను అందించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్లు







**మార్టూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో పర్చూరు నియోజకవర్గం తీవ్రమైన వరద విపత్తును ఎదుర్కొని వ్యవసాయం, వాగులు- కాలువలు, రహదారులు సహా అన్ని రంగాలు భారీ నష్టాన్ని చవి చూశాయని, కోట్లాది రూపాయల నష్టాన్ని పూడ్చేందుకు భారీగా సాయం అందించి, ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్(ఐఎంసీటీ) వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పి.పౌసుమి బసు, మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్‌లతో పాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ప్రఖర్ జైన్, ఇల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌లకు లేఖను మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్లు తిరుమలశెట్టి శ్రీహరి, షేక్ శంషుద్దీన్, కారుమంచి కృష్ణ, కోడూరి శేష బ్రహ్మాచారి, నాయకులు కొల్లా శ్రీనివాసరావు, హుస్సేన్, చౌదరి, వాసులు అందజేశారు. సమగ్ర నివేదిక అందజేస్తూ నియోజకవర్గాన్ని తీవ్ర వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించి ప్రత్యేక పునరుద్ధరణ నిధులు కేటాయించాలని కోరారు. పర్చూరు ప్రాంతం పూర్తిగా వ్యవసాయ ఆధారితమై ఉండటం వల్ల తుఫాన్ ప్రభావం నేరుగా రైతుల జీవనోపాధిపై పడిందని ఎమ్మెల్యే వివరించారు.

**వేలాది ఎకరాల్లో పంటల నష్టం- అన్నదాతలపై తీవ్ర భారం:**

తుఫాన్ ప్రభావంతో వరి, పత్తి, మినుము, మిర్చి వంటి ప్రధాన పంటలు వరదలు ముంచెత్తాయి. వేల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. రైతుల వద్ద నిల్వ ఉన్న నల్ల బర్లీ పొగాకు మండెలు వరద నీటిలో మునిగి దెబ్బతిన్నాయి. తక్షణమే ఈ పంటలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేసిన రైతులు ఒక్క సారిగా తీవ్ర ఆర్థిక సందిగ్ధంలోకి వెళ్లారు. ఈ నష్టం నుంచి బయటపడేందుకు 100 శాతం పంట నష్టపరిహారం ప్రకటించకపోతే రైతుల పరిస్థితి మరింత దిగజారుతుందని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

**ప్రవాహం లేక పంట భూముల సముద్రాలా:**

గత ఐదేళ్లు కాలువల ఆధునీకరణకు నోచుకోకపోవడంతో వాగులు, కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. ప్రధానంగా సాకి వాగు, పర్చూరు, వాగు, నక్కల వాగు, కప్పల వాగు, తొండి వాగు, ఆలేరు, అప్పేరు, రొంపేరు వంటి కీలక వరద కాలువలు పూడికతో, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. నీరు ప్రవహించేందుకు అవకాశం లేకపోవడంతో వాగులలో నీరు పంట భూముల్లోకి చేరాయి. పలు చోట్ల కట్టలు తెగిపోవడం, గండ్లు పడటం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

**కొమ్మమూరుపై వందకు పైగా గండ్లు:**

తుఫాన్ సమయంలో కృష్ణా వెస్ట్రన్ డెల్టా(కొమ్మమూరు) కాలువ ఒత్తిడిని తట్టుకోలేక వందకు పైగా ప్రదేశాల్లో గండ్లు పడ్డాయి. పరిసర గ్రామాలు ఒక్క సారిగా వరద నీటిలో చిక్కుకున్నాయి. కొమ్మమూరు కాలువ పునరుద్ధరణకు ప్రత్యేక ఆధునికరణ ప్యాకేజీ ఇవ్వాలని ఎమ్మెల్యే కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోతుకట్ల సమీపంలోని సాకి వాగు, అలాగే కారంచేడు వద్ద ఉన్న కేడబ్ల్యూడీ అండర్ టన్నెల్లు బ్రిటీష్ కాలం నాటి నిర్మాణాలు అప్పటి నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించినవి కావడం ప్రస్తుతం పెరిగిన వర్షపాతం, వరద నీటి ప్రవాహం వెళ్లేందుకు అనువుగా లేకపోవడంతో వరద, పొలాలు, రోడ్లపై ప్రవహించింది. వీటి పరిధిలో కొత్త అండర్ టన్నెల్స్ నిర్మించాలని కోరారు.

**హైవేలో కల్వర్టులు లేకపోవడంతో గ్రామాలు ముంచెత్తాయి:**

ఇటీవల నిర్మించిన పిడుగురాళ్ల- ఓడరేవు జాతీయ రహదారిలో వరద నీటికి కాలువ లేకపోవడంతో తీవ్ర అడ్డంకిగా మారిందని ఎమ్మెల్యే ఏలూరి లేఖలో పేర్కొన్నారు. రహదారి పొడవునా వరద కాలువ పలు చోట్ల కల్వర్టులు లేకపోవడంతో నీరు నిలిచిపోయిందన్నారు. దీంతో పర్చూరు, కారంచేడు పరిధిలోని పలు గ్రామాలు మొత్తం వరద నీటిలో మునిగిపోయాయి.

**కేంద్ర అత్యవసర నిధులు విడుదల చేయాలని ఏలూరి విజ్ఞప్తి:**

పర్చూరును తీవ్ర వరద ప్రభావితం ప్రాంతంగా ప్రకటించాలి. రైతులకు 100 శాతం పంట నష్టపరిహారం ఇవ్వాలి, వాగులు, వరద కాలువలు, అత్యవసర పునరుద్దరణ చేపట్టాలి. కొమ్మమూరు కెనాల్‌కు ప్రత్యేక ఆధునికరణ ప్యాకేజీ ఇవ్వాలి. పోతుకట్ల- సాకి వాగు, కారంచేడు - కేడబ్ల్యూడీ పరిధిలో కొత్త అండర్ టన్నెల్స్ నిర్మించాలి. హైవేతో పాటు గ్రామీణ రహదారుల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ఈ విపత్తు తీవ్రతను పట్టించుకుంటే పర్చూరు నియోజకవర్గం పూర్తి స్థాయిలో వరద ప్రభావితంగా మారిపోయింది. రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. కట్టలు, వాగులు, కాలువలు, రహదారులు, అన్నీ దెబ్బతిన్నాయి. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న కష్టాల్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## యడవల్లి, గంటవానిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**పెద్దదోర్నాల, నవంబర్ 11, ప్రభాతవార్త**



దోర్నాల మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మిరప పంట ను సందర్శించి రైతులకు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. ప్రస్తుతం మిరప పంటలో నీరు నిలబడి ఉన్నా పొలాల్లో నీటిని తీసివేసి పై పాటుగా 19:19:19 1 కేజీ ఎకరానికి పిచికారి చేయాలని తెలిపారు. అలాగే పొగాకు పంట ను ప్రభుత్వం వారు నిషేధం చేయడం జరిగింది. కాబటిన రైతులు పొగాకు పంటను సాగు చేయరాదని తెలిపారు. పొగాకు పంటకు బదులుగా మొక్కజొన్న, అలసంద, మినుములు, శనగ పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ కృష్ణవేణి, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండల అకడమిక్ ఫోరం సమావేశం ఏర్పాటు



**మార్టూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ కార్యాలయంనందు సమావేశం ఏర్పాటు చేయడమైంది. ఈ సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేయబడిన అకాడమిక్ ఫోరమ్ సభ్యులైన ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ పాల్గొన్నారు. ఈ అకడమిక్ ఫోరం రానున్న రోజులలో మండలంలోని పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను, పాఠశాల సౌకర్యాలను పరిశీలన చేయనున్నారని ఎంఈఓ తెలిపారు. ఈకార్యక్రమంలోకే.ప్రేమలత,మండలంలోని నాలుగుస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు,సీఆర్పీలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్థానంలో వాటర్ క్యాన్లు..

**- తప్పుడు లెక్కలతో ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న రేషన్ డీలర్లు**

**- రేషన్ బియ్యం బదులు డబ్బులు ఇస్తున్న సదరు డీలర్ల నిర్వాకం**

**- రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ తంతు నడుస్తుందని ప్రజల విమర్శలు**


**పుల్లలచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త**



ప్రభుత్వాలు పేదల ఆకలి బాధలు తీర్చాలనే సదుద్దేశంతో పేద ప్రజలకు రేషన్ బియ్యం అందించాల ఈ మంచి నిర్ణయం తీసుకుంది. కానీ రేషన్ దుకాణాల్లో డీలర్లు కార్డు దారులను నిలువునా మోసం చేస్తున్నారు. రేషన్ బియ్యం తూకంలో వినియోగించాల్సిన బియ్యం ఉంచాల్సిన స్థానంలో వాటర్ క్యాన్లను ఉంచి కార్డుదారులకు అందిస్తున్నారు. ఈ విచిత్ర సంఘటన పుల్లలచెరువు మండలంలోని శతకోడు ఓ రేషన్ షాపు పరిధిలో జరుగుతున్న తంతు ప్రభాతవార్త కంట పడింది. కొందరు కార్డుదారులకు ఇలా బియ్యం బరువును చూసేందుకు ఈ పాస్ యంత్రంపై ఇలా బియ్యం ఉంచకుండా నీళ్ల డబ్బాను ఉంచి తూకం సరి చూస్తున్నట్లు పలువురు తెలిపారు. అంతే కాకుండా కార్డు దారులకు సక్రమంగా రేషన్ బియ్యం కూడా ఇవ్వడం లేదని, పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని ఇలా బియ్యం బదులుగా డబ్బులు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలను ఎక్కడా జరగకుండా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. సదరు డీలర్ నిర్వామకం ఇలా బయటపడడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు తనిఖీలు లేకపోవడం, రేషన్ దందా దాదాపు అన్ని షాపుల్లో రాజకీయ నాయకుల ప్రమేయంతో జరుగుతుండడంతో చివరకు పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం సరఫరాలలోనూ ఇలా చేతివాటం చూపిస్తూ ఇటు సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై ఎంచక్కా ఇలాంటి వ్యవహారాలను నిసిగ్గగా కొనసాగిస్తుండడం విశేషం. జిల్లా సివిల్ సప్లై అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా సదరు డీలర్పై కఠిన చర్యలు తీసుకోవాలని కార్డు దారులు కోరుతున్నారు.

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన పోక నాయుడు

**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో మంగళవారం ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా పామూరు తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకుడు, మాజీ తెలుగుదేశం విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పోక నాయుడు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిని చూసేందుకు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు అభిమానులు హెలిప్యాడ్ వద్దకు తరలివచ్చారు. పోక నాయుడు మాట్లాడుతూ నా ఆరాధ్య దైవం ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం రాత్రి పగలు తేడా లేకుండా కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ మరోసారి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు జై చంద్రబాబు ,జై తెలుగుదేశం నినాదాలతో హెలిప్యాడ్ ప్రాంగణాన్ని మార్మోగించారు. ముఖ్యమంత్రిని చూసి కార్యకర్తలు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి, పామూరు ప్రాంతాల టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన టీడీపీ నాయకులు



**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని స్వాగతించేందుకు కనిగిరి నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హెలిప్యాడ్ వద్దకు తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, అంజుమన్ ఇస్లామియ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి షేక్ రెహ్మాన్, మాజీ కౌన్సిలర్ బుల్ల బాలబాబు, మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రిని చూసేందుకు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు హెలిప్యాడ్ వద్దకు తరలివచ్చారు. సీఎం రాకతో హెలిప్యాడ్ ప్రాంగణం జై చంద్రబాబు–జై తెలుగుదేశం నినాదాలతో మార్మోగింది. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి, అవకాశాల మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధికి ఆయన చూపిస్తున్న ప్రాధాన్యం గర్వకారణం అని తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన శ్యామల కాశిరెడ్డి

**వెలిగండ్ల, నవంబర్ 11, ప్రభాతవార్త**



పెద్దచెర్లోపల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి సాదర ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్యామల కాశిరెడ్డి వెనుకబడిన ప్రాంతమైనటువంటి కనిగిరి నియోజకవర్గ యువతకు ఉపాధి కల్పించే క్రమంలో భాగంగా నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసినందుకుగాను ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మానేపల్లిలో స్వామిత్వ సర్వేపై అవగాహన సదస్సు

**పుల్లలచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త**



ఇంటి యజమానులకు ఉన్న ఆస్తిపై హక్కు పత్రాలు ఇచ్చేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వామిత్వ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంజీవరావు తెలిపారు. మంగళవారం మానేపల్లి సచివాలయం పరిధిలో స్వామిత్వ సర్వేపై లబ్దిదారులకు గ్రామంలోని ఇంటి యజమానులకు ఆస్తి హక్కు పత్రాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సేకరించిన సర్వే వివరాలు పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే తెలుపుకోవచ్చని తెలిపారు. సమావేశంలో మానేపల్లి సర్పంచ్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## హామీ ఇచ్చారు.. ఆచరణ మరిచారు..!

**- చెరువు కట్టపై ఆక్రమణల తొలగింపు లేనట్లేనా..?**

**- కలెక్టర్ ఆదేశించినా కదలని ఆక్రమణలు**

**పుల్లలచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త**





పుల్లలచెరువు మండల కేంద్రంలోని రామానాయుడు చెరువు కట్టపై రోజు రోజుకు ఆక్రమణలు పెరుగుతున్నాయే తప్ప తరగడం లేదు. ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఆ చెరువు కట్టపై ఉన్న ఆక్రమణలను మట్టి దిబ్బలను ఎరువు దిబ్బలను తొలగించాలని అధికారులను కోరగా, స్పందించిన పుల్లలచెరువు పంచాయతీ కార్యదర్శి సమావేశం ముగిసిన మరునాటికి ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని సభ్యులకు హామీ ఇచ్చారు. అయినా నేటి వరకు ఆచరణలో ఎలాంటి ఆక్రమణలు తొలగించలేదు. అనునిత్యం ఆ రహదారి ప్రధాన రహదారి కావడంతో ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉమ్మడివరం వెంకటరెడ్డిపల్లె, రాచకొండ మల్లాపాలెం తదితర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో అటుగా వెళ్లే ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. రోడ్డు మూసుకుపోయేంత వరకు ఆక్రమణలు గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే రహదారిపై కనిపిస్తున్నా అధికారులు మాత్రం ఆక్రమణలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గత కొన్ని నెలల క్రితం ఈ గ్రామంలో పర్యటించిన అప్పటి కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆక్రమణ పరిశీలించి, వెంటనే ఈ ఆక్రమణలు తొలగించాలని అప్పటి ఎంపీడీవోకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. అయినా జిల్లా కలెక్టర్ ఆదేశాలను లెక్క చేయలేదు. ఇప్పుడు కూడా గ్రామ ప్రజలు, విద్యార్థులు ఈ ఆక్రమణలపై ఎన్ని సార్లు అధికారులకు తెలిపిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో అధికారులపై ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ చెరువు కట్టఆక్రమణలపై దృష్టి సారించి పూర్తి స్థాయిలో ఆక్రమణలను తొలగించి, ఆ రహదారిని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా ఉద్యమానికి పిలుపు

**- నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలి**

**- యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి**

**పుల్లలచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త**




ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండకడుతూ పేద విద్యార్థుల నెత్తిన భారం మోపే విధంగా ప్రభుత్వం వైఖరికి నిరసనగా రేపు ఉదయం 10గంటలకు యర్రగొండపాలెంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డిమాండ్ చేస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున ఈ కార్యక్రమానికి వినియోజకవర్గ వైఎస్సార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ భారీగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నల్ల బర్లీ పొగాకు సాగు వద్దు



**తాళ్లూరు, నవంబర్ 11,ప్రభాతవార్త**

మండలంలోని రైతులు నల్ల బర్లీ పొగాకు సాగుచేయవద్దని మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదురావు సూచించారు. మంగళవారం మండలం లోని లక్కవరం,దోసకాయలపాడు గ్రామాల్లో నల్ల బర్లీ పొగాకు సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు సాగును నిషేధించిందన్నారు. జీవో నంబర్ ఆర్టీ 740 నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు నర్సరీలను కూడా నిషేధించిందని, నల్ల బర్లీ పొగాకు సాగుచేయవద్దని తెలిపారు. రైతులు సాగు చేసినా ప్రభుత్వం కొనుగోలు చేయదని, దానివలన రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏలు చైతన్య, భార్గవి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి ఆటల పోటీలకు శ్రీ సరస్వతి విద్యార్థులు ఎంపిక

**తాళ్లూరు, నవంబర్ 11,ప్రభాతవార్త**



స్థానిక శ్రీ సరస్వతి హై స్కూల్ విద్యార్థులు డివిజన్ స్థాయిలో ఖోఖో,కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని స్కూల్ చైర్మన్ ఏ.వి రమణారెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలు డి.ఆర్. మున్సిపల్ హైస్కూల్లో జరిగిన అండర్ 17 ఖోఖోలో తొమ్మిదో తరగతికి చెందిన ఉల్లి జస్వంతి రాయల్ అలాగే కబడ్డీ పోటీల్లో తొమ్మిదో తరగతి కి చెందిన మందాడి వసంతప్రియ ఎంపిక కావడం జరిగిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి ఆటల పోటీలకి ఎంతో కావడం పట్ల ఏ.వి రమణారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీరామమూర్తి, పీఈటి బిజ్జంవికాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఏపి ఎరువులపై అపోహలొద్దు

**పొన్నలూరు,నవంబర్ 11,ప్రభాతవార్త**




డిఏపీ ఎరువులపై రైతులు ఎటువంటి అపోహలకు పోవొద్దని మండల వ్యవసాయాధికారి వి. రాము రైతులను కోరారు. మంగళవారం చెరుకూరు,ముండ్లమూరివారి పాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా డిఏపి ఎరువులు అన్ని రకాలు ఒకటేనని, అన్నింటిలో నత్రజని, భాస్వరం ఒకే మోతాదులో ఉంటాయని రైతులు అపోహ చెందవద్దని తెలిపారు. కొందరు రైతులు తెలుపు రంగు డిఏపీ మాత్రమే కావాలని ఎదురుచూస్తున్నారని నలుపు రంగు డిఏపిలో కూడా తెలుపురంగు ఎరువులో ఉండే నత్రజని, భాస్వరం ఉంటాయని రైతులకు వివరించారు. అనంతరం పొగాకు నారు మడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు పిఏసిఎస్ అధ్యక్షుడు వడ్డే మాల్యాద్రి, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ సబీహ, కె.హరీష్ ,రైతులు పాల్గొన్నారు.

## 10 పరీక్షల ఫీజు చెల్లింపునకు 25 వరకు గడువు

**దొనకొండ,నవంబర్ 11,ప్రభాతవార్త**

మార్చిలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు ఫీజు చెల్లింపునకు సంబంధించిన షెడ్యూలును ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ సోమవారం విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులు, ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈనెల 13 నుంచి 25 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఆ తర్వాత రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 3 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 10 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 వరకూ పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశం ఉంది. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125, ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు 3 కంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.125, మూడు సబ్జెక్టుల వరకు రూ.110, వృత్తి విద్యా విద్యార్థులు అదనంగా రూ.60, వయసు నిర్ధారణ రుసుము రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పైన పేర్కొన్న గడువు తేదీల్లో ఏవైనా ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటిస్తే తర్వాతి పని దినాన్ని గడువు తేదీగా పరిగణి స్తారు. [illegible]లో అందుబాటులో ఉన్న పాఠశాల లాగిన్ ద్వారా మాత్రమే విద్యార్థులు ఫీజు చెల్లించాలి. సీఎఫ్ఎంఎస్ లేదా బ్యాంకు చలాన్ల ద్వారా చెల్లింపులను అంగీకరించరు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దొనకొండ,నవంబర్ 11,ప్రభాతవార్త**



దొనకొండ మండలంలోని గంగదేవిపల్లి పెద్దన్నపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ గారు మాట్లాడుతూ ప్రస్తుత సాగులో ఉన్న కంది పంటలో అక్కడక్కడ వెర్రి తెగులు లక్షణాలు లేత ఆకుల మీద గమనించడమైనది .ఈ తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చ్నెదుతుందని ముందు జాగ్రత్త గా నివారణకు కొరకు రైతు సోదరులు అందరూ ప్రోప్రగైట్ (ఓమైట్ )అనే మందును 2 ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చునని ఆయన తెలిపారు.ఈ పంటలలో శనగ పచ్చ, పురుగును గమనించడం జరిగింది. ఈ పురుగు ఉధృతి ఎక్కువ గా ఉన్నప్పుడు లేత ఆకులు మీద ఎక్కువగా రంధ్రాలు నష్టం కలుగ చేయును ఈ పురుగు నివారణకు ఎకరానికి 10 చొప్పున లింగాకర్షకబుట్టలు పంట కంటే ఒక అడుగు ఎత్తులో అమర్చుకోవడం వలన మగరెక్కల పురుగులను ఆకర్షించడం ద్వారా పురుగు ఉధృతి తగ్గించవచ్చును అదేవిధంగా పురుగులను తినే పక్షులు వాలటానికి వీలుగా పంగల కర్రలను పెట్టడం వలన వీటిపై పక్షులు కూర్చొని పొలంలో పురుగులను తింటాయన్నారు. పురుగుల ఉధృతి ఎక్కువగా గమనించిన వెంటనే వేప నూనె 500 ల్మీ తో పాటు క్లోరి ఫైరిఫాస్ 500 లేదా నోవల్యూరాన్ 200లేదా ఫ్లూ బెండమైడ్20!!జూబి 40 గ్రాములు లేదా ఎమామెక్టిన్ బెంజోయెట్ 80గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మందును మార్చి మార్చి వారానికి ఒక సారి పిచికారి చేసి నివారించాలని ఆయన కోరారు. అదేవిధంగా బ్లాక్ బర్లి పొగాకు సాగును ఈ ఖరీఫ్ మరియు రబీ 202526 సీజన్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాగును నిషేదిస్తూ బివీ. వ్ని 740 ని విడుదల చేయడం జరిగిందని. కావునబ్లాక్ బర్లీ పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చెయ్య కూడదని రైతులకి తెలియచేయడ మైనది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. వెంకట్రావు ఆ గ్రామాల వ్యవసాయ సహాయకులు తాటి అనిల్ మరియు కురంగి ధనరాజ్ మరియు ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ సామాజిక బాధ్యత

**- ఉపాకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి**




**ఒంగోలు - ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్ యాక్షన్ ప్లాన్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ వారి సౌజన్యంతో ఏ మస్వ్ క్లీనింగ్ ప్రోగ్రాం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి స్వచ్ఛభారత్ కార్యక్రమం అనేది ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమము ప్రతి పురజనులు విద్యార్థుల వైద్యుల న్యాయవాదుల ఉద్యోగస్తులు మహిళలు అందరూ వ్యక్తిగతంగా శ్రద్ధ వహించి సమాజ పరిశుభ్రత పాటిస్తూ చెట్లు పెంచుతూ వాతావరణ సమతుల్యత కాపడుకోలని అలాగే వికసిత్తు భారత్ 2044 నాటికి భారతదేశము స్వచ్ఛభారతదేశముగాను స్వర్ణ భారతదేశముగాను కాలుష్యం లేని అభివృద్ధి చెందిన దేశముగాను రూపాంతరం చెందాలని పేర్కొని పేర్కొన్నారు విశిష్ట అతిథి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కాలేజీ వాలంటీర్స్ మరియు ఏ పీఎస్ ఆర్టీసీ ఒంగోలు డిపో మేనేజర్ ఘటంనేని శ్రీనివాస్ ,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొని స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఈ కార్యక్రమం ఇతరులకు ప్రేరణ మరియు ఆదర్శంగా ఉండాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణ కర్త అధ్యక్షులు ఆంధ్ర కేసరి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం స్వచ్ఛభారత్ మిషన్ ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ముందుకు సాగిందని ఈ కార్యక్రమం పర్యవేక్షకులు ఎన్ ఎన్ సంజయ్కుమార్ హైదరాబాదు నుండి వచ్చి వ్యక్తిగతంగా పాల్గొనడం అభినందనీయమని అలాగే స్వచ్ఛభారత్ యాక్షన్ ప్లాన్ దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేస్తుందని మరియు గ్రామాలలో భాగస్వామ్యంగా ఉండి అభివృద్ధికి పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మరొక ప్రత్యేక ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ హైదరాబాద్ ప్రతినిధి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ యాక్షన్ ప్లాన్ ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడం ప్రజలు నివసించే ప్రాంతాలను వారే శుభ్రపరచుకొని వారి సమస్యలను వారే తెలుసుకొని పరిష్కరించుకోవాలని దానికి ఎన్ఎస్ఎస్ ఒక వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎస్ఎసన్ కాలేజీ వాలంటీర్లు ఆంధ్ర కేసరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అలీ బాబా ప్రోగ్రాం ఆఫీసర్ డి నరహరి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎస్ఎసన్ కాలేజ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి రాజేంద్ర బాబు ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది మరియు ఏకేయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కే కే రెహమాన్ నలిని గ్లోరీ ఫిషర్స్ డెపార్ట్మెంట్ సురేష్ మొదలగు వారు పాల్గొని ప్రోగ్రాములు విజయవంతం చేశారు.

### నేడు యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**టంగుటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**



యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మాగుంట అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెజవాడ సురేష్రెడ్డి పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో మాంగుట అభిమానులు హాజరై జయప్రదం చేయాలని మాగుంట అభిమానులు పిలుపునిచ్చారు.



### అన్నెం మాలకొండారెడ్డికి నివాళులర్పించిన పిల్లి తిరుపతి రెడ్డి

**పొన్నలూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

మండలంలోని కోటపాడు సర్పంచ్ అన్నెం కొండారెడ్డి తండ్రి మాలకొండారెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపీ పార్టీ రాష్ట్ర ఆర్టీఐ వింగ్ సెక్రటరీ పిల్లి తిరుపతి రెడ్డి మాలకొండారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాలకొండారెడ్డికి నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు,మాజీ యూత్ అధ్యక్షులు జ్యేష్ఠ వేణు తదితరులు ఉన్నారు.



**దొనకొండ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ నంద్యాల శ్రీనివాసులు అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగినది .**

7_7.qxd 11/11/2025 11:03 PM Page 1



# పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతకు నడుం బిగించండి

**- ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర్**



**సంతనూతలపాడు, నవంబర్ 11, ప్రభాతవార్త**
పదో తరగతి పరీక్షలు నందు నూరు శాతం ఉత్తీర్ణతకు ఒక పక్క విద్యార్థులు, మరొక పక్క ఉపాధ్యాయులు తమ వంతుగా నడుం బిగించాలని ఒంగోలు డిప్యూటీ డీఈవో ఏ.చంద్రమౌళేశ్వర్ కోరారు. సంతనూతలపాడు మండలం ఎనికపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం జరుగుతున్న ఎస్ఏ 1 పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించి అనంతరం మాట్లాడారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి మార్కులు వెబ్సైట్లో ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలని ఒంగోలు డిప్యూటీ డీఈవో చంద్రమౌళేశ్వర్ ఈ సందర్భంగా ఆదేశించారు. పదవ తరగతి సిలబస్ను నవంబర్ నెలాఖరి కల్లా పూర్తి చేసి రివిజన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా సిలబస్ పూర్తయిన పక్రియను ఉపాధ్యాయ హ్యాండ్ బుక్స్, అసైన్మెంట్ బుక్లెట్స్, ఆల్ ట్రిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ వినియోగం తీరును ఆయన పరిశీలించారు. ఒంగోలుడిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర్ వెంట సంతనూతలపాడు ఎంఈఓ డి.వెంకారెడ్డి, ఎనికపాడు హైస్కూల్ హెచ్ఎం బి.పుల్లారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్కుమార్ను సత్కరించిన నూతన అధ్యక్షుల చౌదరి




**సంతనూతలపాడు, నవంబర్ 11, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్.విజయ్కుమార్ కార్యాలయంలో మంగళవారం నాడు సంతనూతలపాడు మండల టీఎన్టీయుసీ నూతన అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి తదితరులు ఎమ్మెల్యే విజయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. తనకు నూతనంగా మండల టీఎన్టీయుసీ అధ్యక్ష పదవిని కేటాయించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్కు ఇందుకు సహకరించిన సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబులకు నూతన అధ్యక్షులు పి.నారాయణస్వామి చౌదరి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, టీడీపీ నాయకులు నలూరి గోపి, చౌదరి మిత్రబృందం కారంశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా శ్రీ పరంజ్యోతి స్త్రీ శక్తి వరం కార్యక్రమం






**గిద్దలూరు, నవంబరు 11, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని కుసుమహరనాథ స్వామి ఆలయం ఆవరణలో శ్రీ పరంజ్యోతి సేవాసమితి శ్రీ సౌజన్య దాసాజి ఆధ్వర్యంలో శ్రీ పరంజ్యోతి స్త్రీ శక్తి వరం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ సెన్సార్ బోర్డు సభ్యురాలు, ప్రముఖ గాయని అరుణసుబ్బారావు హాజరయ్యారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని దాదాపు 850 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ సౌజన్య దాసాజీ మహిళలకు ప్రస్తుతం సామాజిక స్పృహ,ఆత్మాధిక అంశాలపై పలు అంశాలను బోధించారు.స్త్రీ శక్తి ప్రస్తుతం సమాజంలో స్త్రీకి ఉన్న ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరించి మహిళలను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అన్నదాన కమిటీకే ఆయన చైర్మన్...ఆలయానికి కాదు...



**రాచర్ల, నవంబర్ 11, ప్రభాతవార్త**
అయ్యప్ప స్వామి ఆలయంలో పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి అన్నదాన కమిటీకే చైర్మన్ కానీ ఆలయానికి కాదని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యుడు కోరే కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక అయ్యప్ప ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం కొందరు స్వార్థపరుల మెప్పుకోసం అసత్య ప్రచారాలు వైరల్ చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని అన్నారు గత సంవత్సరం అక్టోబర్లో అయ్యప్ప ఆలయ అన్నదాన కమిటీ చైర్మన్గా పేర్ల సుధీర్ కుమార్ రెడ్డిని తమ కమిటీ, అయ్యప్ప మాలదారులు తదితరులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని, కేవలం ఆయన ద్వారా అన్నదాన కార్యక్రమాలకు అవసరమైన అవసరతలు తీర్చుకునేందుకే ఆయనను ఎన్నుకున్నామే తప్ప ఇందులో ఎలాంటి అపోహకు తావు లేదన్నారు. అయితే దీనికి కొందరు వ్యక్తులు రాజకీయంగా లబ్ధి పొందాలని సుధీర్ను చులకన చేయాలని దురుద్దేశం కలిగి అప్రకటితంగా అడ్డదారిలో ఆలయ కమిటీ చైర్మన్గా నియమించబడ్డాడని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని ఇది వారి దివాలా కోరుతనానికి నిదర్శనం అన్నారు. అలాంటి అడ్డదారిలో సుధీర్ ఎంపిక కావాల్సిన అవసరం కానీ ఆయనను ఎంపిక చేయాల్సిన అవసరం మాకు కానీ లేవన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్గా పేర్ల పరమేశ్వర రెడ్డి నేటికీ కొనసాగుతున్నారని, అన్నదాన కమిటీకి కూడా ఆయనే ఉండాల్సి న పరిస్థితి వస్తే అనారోగ్య కారణాల రీత్యా తాను అదనపు బాధ్యతలు మోయలేనని తెలపడంతో అన్నదాన అవసరతను దృష్టిలో ఉంచుకొని ఆయన కుమారుడైన సుధీర్ కుమార్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ వాస్తవాన్ని మరిచి లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో సుధీర్ కుమార్ రెడ్డిపై పసలేని ఆరోపణలు చేశారని అవి ఎంత మాత్రం నిజం కాదన్నారు నిజా నిజాలు తెలుసుకోకుండా కేవలం రాజకీయం కోసం ఇంత దిగజారి ప్రవర్తించడం సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సరి కాదన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను తాము పూర్తిగా ఖండిస్తున్నామని, ఇలాంటి తప్పుడు వార్తలు సోషల్ మీడియాలో ప్రచురించి వ్యక్తుల మనోభావాలు దెబ్బతీసే వ్యక్తులపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని తాము ఆలయ కమిటీ తరఫున ముక్తకంఠంతో కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ మోలానా ఆజాద్ జయంతి వేడుకలు





**మార్కాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**
స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న స్వర్గీయ డాక్టర్ మోలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని పట్టణంలోని స్థానిక శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, మోలానా ఆజాద్ భారతజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని ఆయన దేశాన్ని ఏకం చేయడంలో, విద్యారంగ అభివృద్ధిలో అపూర్వమైన సేవలు అందించారని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయుడు సైమన్ మాట్లాడుతూ, ఆజాద్ విద్యా సంస్కరణలకు మార్గదర్శకుడు. ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శప్రాయమైనదని పేర్కొన్నారు. ఉర్దూ ఉపాధ్యాయుడు సయ్యద్ సమీఉల్లా బాష మాట్లాడుతూ మోలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, పాత్రికేయుడు, కవి, రచయిత, దేశభక్తుడు, సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# నల్లబర్లి పొగాకు నిషేధంపై రైతులకు అవగాహన




**రాచర్ల, నవంబర్ 11 ,ప్రభాతవార్త**
ప్రస్తుత రబీ సీజన్ నుంచి మండలంలో నల్లబర్లి పొగాకు సాగును ప్రభుత్వం నిషేధం విధించిందని, దీనిపై రైతులకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని అనుమలవీడు, ఒద్దుల వాగుపల్లి, మేడంవారిపల్లి, గ్రామాల్లో మంగళవారం ఆయన రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందరంగా ఏవో మహబూబ్ బాషా మాట్లాడుతూ రైతులు నల్లబర్లి పొగాకును సాగు చేయరాదని సూచించారు. ఎవరైనా సాగు చేస్తే ఆ సాగుపై ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని, వేసిన పంటను కూడా తొలగిస్తామని అన్నారు. రైతులకు నల్లబర్లి పొగాకు నారు సరఫరా చేసే ఏజెంట్లపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నల్లబర్లికి బదులు మొక్కజొన్న, ఉలవలు, జొన్న పంటలు సాగు చేసుకోవాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు రమేష్, శ్రావణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేలుడు విచారకరం...

**- ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేసిన అప్పిశెట్టి**

**గిద్దలూరు రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త**
దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు దుర్ఘటన విచారకరమని, ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలో 9మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారని ఆయన అన్నారు. గాయపడి చికిత్స పొందుతున్న వారిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు పరామర్శించడం అభినందనీయమని అన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని వారు ఎంతటి వారైనా శిక్షపడేలా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## విద్యావేత్త మోలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి



**మార్కాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**
ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు మంగళవారం ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో మోలానా అబుల్ కలాం ఆజాద్ పాత్ర విశిష్టమైందని, ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప విద్యావేత్తగా ఆయనను అభివర్ణించారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. తరువాత మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి చైర్మన్ డాక్టర్ అలీబెగ్, కళాశాల డైరెక్టర్ మీర్జా మహమ్మద్ మసూద్ అలీబెగ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కె మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయవరంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**- పాల్గొన్న బూచేపల్లి, అన్నా, జంకే**





**మార్కాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**
రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం భాగంగా, మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ వైఎస్సార్సీపీ పరిశీలకులు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ మెడికల్ విద్యను అందరికీ అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశ్యంతోనే వైఎస్సార్ ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించిందని, వాటిని ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున సంతకాల సేకరణలో పాల్గొని ప్రభుత్వానికి తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేసిన గౌతమ్ నాగిరెడ్డి






**మార్కాపురం రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ (పిజీఎన్ఎఫ్) ఆర్థిక సహకారంతో, కందుల ఓబుల రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గౌతమ్ నాగి రెడ్డి ఆధ్వర్యంలో తుమ్మలచెరువు జడ్పీ హైస్కూల్లో చదువుకునే పేద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాలైన కేతగుడిపి, జగన్నాధపురం, బుడ్డపల్లి గ్రామాల నుండి ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి చదువుకుంటున్న 9, 10వ తరగతి విద్యార్థినులకు సైకిళ్లు అందజేయడం హర్షణీయమని గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడటం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న తమ ప్రాంతం పట్ల ప్రేమతో, సేవా భావంతో పనిచేస్తున్న పీజీఎన్ఎఫ్ సభ్యులు లాభాపేక్ష లేకుండా చేస్తున్న సేవలుఅభినందనీయమని గౌతమ్ రెడ్డి ప్రశంసించారు. గవర్నమెంట్ పాఠశాలలకు డిజిటల్ బోర్డులు, లైబ్రరీ పుస్తకాలు, త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, యూనిఫార్మ్స్, సైకిళ్లు వంటి అవసరాలు సమకూర్చడంలో పీజీఎన్ఎఫ్ సభ్యులు చూపుతున్న సహకారం గొప్పదని పేర్కొన్నారు. కరోనా కాలంలో పీజీఎన్ఎఫ్ సహకారంతో కందుల ఓబుల రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలకు భోజన సదుపాయం, ఆక్సిజన్ సిలిండర్ల ఏర్పాటు, మూగజీవాలకు పండ్లు, కూరగాయలు అందజేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించబడినట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు. ఇంతకుముందు ట్రస్ట్ ఆధ్వర్యంలో 800మందికి ఉచిత కంటి గ్రహణ మొర్రి ఆపరేషన్లు, ఉచిత బోరెవెల్లు, అంబులెన్స్ సదుపాయం, అలాగే వేలాది పేదలకు ఉచిత ఆపరేషన్లు, భోజన సదుపాయాలు అందించడాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఒద్దుల రవిశేఖర్, విద్యా కమిటీ చైర్మన్ కమల్ సాహెబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ నాగి రెడ్డిని ఘనంగా సన్మానించారు. త్వరలో పేద విద్యార్థుల కోసం మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# నేడు ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయండి

**- దద్దాల నారాయణ యాదవ్**



**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలో బుధవారం జరగనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఆయన అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో ని ఆరు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలి. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో వైద్య విద్యను దూరం చేస్తూ వైసీపీ ప్రభుత్వం స్థాపించిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించాలనే కుట్రలో ఉంది. ఇది పేదలకు వైద్యం కూడా అందనంత దూరం చేసే దుర్బుద్ధి చర్య అని దద్దాల నారాయణ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలందరూ వైసీపీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, విద్యావేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సహకరించాలి. వైద్య విద్య ప్రైవేటీకరణను అడ్డుకునే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

# కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్క్ వర్చ్యువల్ విధానంలో ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**- గంగపాలెంలో వీక్షించిన ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, పార్టీశ్రేణులు,అధికారులు**





**యర్రగొండపాలెం, నవంబరు 11, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనిగిరి లోని పెద ఈర్లపాడులో ఎంఎస్ఎంఈ పార్కులను వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాలలో 50 ఎంఎస్ఎంఈ పార్కులకు శంఖుస్థాపనలు చేసిన విషయం విధితమే. ఆ శంఖుస్థాపనలలో భాగంగా యర్రగొండపాలెం మండలం సర్వాయి పాలెం గ్రామం గంగపాళెం రెవిన్యూ ఇలాఖలో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ఉండటం తెలిసిందే.అ శంఖుస్థాపనల ప్రారంబోత్స వాలను యర్రగొండపాలెం నియోజక వర్గంలోని 5మండలాలలకు చెందిన అధికారులు, నియోజక వర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కనిగిరిలో గావించిన శంకుస్థాపన కార్యక్రమమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ఎర్పాటు చెసి లైవ్లో వీక్షించారు.

**పార్కు ప్రాజెక్టు శిలాఫకలంను ఆవిష్కరించిన ఇన్చార్జి ఎరిక్షన్ బాబు :**
అనంతరం గంగపాళెం రెవిన్యూ ఇలాఖాలోని ఎంఎస్ఎంఈ పార్కుకోసం కేటాయించిన 40ఎకారాల భూమిలో రూ.8కోట్లతో నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ ప్రాజెక్టు శంకుస్థాపన శిలాఫలకంను యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కొబ్బరికాయ కొట్టి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చెర్మన్ చెకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, దోర్నాలమండల పార్టీ అధ్యక్షులు షెక్ మాబు, పుల్లలచెరువు పార్టీ అద్యక్షులు, పోట్లా గోవిందు, జిల్లాయువత నాయకులు వేగినాటి శ్రీనివాస్, పుల్లలచెరువు నాయకులు శెనగ నారయణ రెడ్డి, రెంటపల్లి సుబ్బారెడ్డిలతో పాటు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, తహాశీల్దారు ,మంజునాధ రెడ్డి, మండల అభివృద్ది అధికారి బండారు శ్రీనివాస రావు తదితరులు ఉన్నారు.

# బైకును ఢీకొన్న బొలెరో వాహనం - ఒకరు మృతి



**త్రిపురాంతకం, నవంబర్ 11, ప్రభాతావార్త**
బైకును బొలెరో వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని కేశినేనిపల్లి వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఈ ఘటనలో మాకం సామెలు (40) అక్కడికి అక్కడే మృతి చెందాడు. పెద్దరవీడు మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన సామెలు ఇటీవల కాలంలో పనుల నిమిత్తం కుటుంబంతో తెలంగాణ వెళ్ళారు. తనకు సంబంధించిన బంధువుల స్నాన కార్యక్రమం ఉండటంతో త్రిపురాంతకం మండలం గొల్లపల్లి వెళ్ళాడు. కార్యక్రమం ముగించుకొని గొబ్బూరు బైకుపై బయలుదేరాడు. ఈక్రమంలో కేశినేనిపల్లి వద్దకు చేరుకోగా వినుకొండ వైపు వెళ్తున్న బొలెరో వాహనంఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో సామెలు అక్కడికి అక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శివబసవరాజు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతునికి 7మంది కుమార్తెలుకాగా ఒకరి మాత్రమే వివాహం జరిగిందని మృతుని బంధువులు తెలిపారు. మిగిలిన నోరులేని చిన్నారుల అన్యాయం జరిగిందని వారి పరిస్థితి ఏమిటని కన్నీరు మున్నీరు అయ్యేలా రోదిస్తున్నారు.

## ముఖ్యమంత్రి సమక్షంలో టీడీపీలో చేరిన ఎంపీపీ దంతులూరి ప్రకాశం

**- వైఎస్సార్సీపీకి గుడ్బై - టీడీపీ బలోపేతానికి కొత్త ఊపిరి**



**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**
కనిగిరి మండలం వైఎస్సార్సీపీకి చెందిన ఎంపీపీ దంతులూరి ప్రకాశం మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో అధికార పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. కనిగిరి మండలంలోని పెద్దచెర్లోపల్లి మండలం గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్స వం సందర్భంగా చంద్రబాబునాయుడు సమక్షంలో దంతులూరి ప్రకాశం తలనమిలి టీడీపీ కండువా కప్పించుకున్నారు. ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమను భాగా ఆకర్షించాయని ఎంపీపీ దంతులూరి ప్రకాశం తెలిపారు. ప్రజల కోసం కృషి చేసే పార్టీ తెలుగుదేశం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోన్న నాయకత్వానికి తోడుగా పని చేస్తాను అన్నారు. దంతులూరి ప్రకాశం టీడీపీ చేరికపై కనిగిరి మండల టీడీపీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బజాజ్ ఓబుల్రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగన్నపాలెంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో మంగళ వారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అనేక పారిశ్రామిక పార్కులను కూడా వర్చువల్గా ప్రారంభించారు. కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలపర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో కనిగిరి నియోజకవర్గం ప్రతి రంగంలో అభివృద్ధి సాధిస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతో పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తున్నాయి అన్నారు.

# మున్సిపాలిటీ 18వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కనిగిరి, నవంబర్ 11, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా కనిగిరి మున్సిపాలిటీ 18వ వార్డులో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు, మున్సిపల్ వైస్ చైర్మన్ , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటీకరణ దిశగా మలచడం ప్రజలపై తీవ్రమైన భారమవుతుంది. వైసీపీ ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రజలందరికి అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోదర్శి ఫణి, చింతలపూడి చెంచులు, షేక్ సంధాని తదితరులు పాల్గొన్నారు. ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సంతకాలతో తమ మద్దతు తెలిపారు.

## చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది

**- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





**మార్కాపురం, నవంబర్ 11, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 డీఎస్సీ నూతన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో మూడు దశలు ఉన్నాయని, వాటిలో అత్యంత కీలకమైన విద్యార్థి దశలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించి, జ్ఞానం, నడవడి నేర్పే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్నారుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయుల భుజాలపై ఉంది. ఉపాధ్యాయులు ఇష్టపడి పాఠాలు నేర్పితే విద్యార్థులు కూడా ఇష్టపడి నేర్చుకుంటారని అన్నారు. అలాగే పశ్చిమ ప్రకాశం విద్యారంగంలో వెనుకబడి ఉన్నదని, త్వరలో ఏర్పడబోయే మార్కాపురం జిల్లాలో విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, యుటిఎఫ్ నాయకులు, నూతన ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభకు బయలుదేరిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



**పామూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

పీసీపల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సభకు భారీగా బయలుదేరిన టీడీపీ కూటమి నాయకులు. పామూరు పంచాయతీలోని పామూరు మండల ప్రధాన కార్యదర్శి హాజీ గౌస్ ఆధ్వర్యంలో బూత్ ఇన్‌చార్జిలతో, కేఎస్ఎస్ సభ్యులతో, టీడీపీ నాయకులతో కార్యకర్తలతో కలిసి భారీగా బయలుదేరారు. తరలివెళ్లిన వారిలో బూత్ ఇన్‌చార్జి, సలాం షేక్ ఖాజా మొహిద్దిన్, రాజకీయ విశ్లేషకులు కోడిగుంపల నాయబ్ రసూల్, మాజీ ఎంపీటీసీ పులి నాయబ, మహిళ నేతలు రజియా సయ్యద్, మస్తాన్ బి, రసూల్ బి పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ పిలుపునిచ్చిన గంగసాని



**పామూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

మెడికల్‌కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరిలో 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నిరసన తెలియజేయడానికి నవంబర్ 12వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం ఉదయం 9.30గంటలకు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుండి పామూరు బస్టాండ్, చెప్పుల బజారు, ఎంఎస్ఆర్ రోడ్డు, వైఎస్సార్ రోడ్డు మీదుగా ఆర్డీఓ ఆఫీసు వరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు ప్రజా ఉద్యమ నిరసన ర్యాలీ జరుగును. ఈ నిరసన ర్యాలీకి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు, అభిమానులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజా సంఘాల వారు, కార్యకర్తలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా గంగసాని హుస్సేన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం పామూరు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, సీనియర్ నాయకులు గట్ల విజయ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు షేక్ చాంద్ భాషా(బుజ్జి బాయ్), షేక్ నాయబ్ రసూల్, షేక్ గయాజ్ శ్రీరామ్ శ్రీనివాసులు, తాతపూడి రాము, పోతుల రమేష్, తుపాకుల ఆంజనేయరెడ్డి, పిరికిటి వెంకట నారాయణ, మిరియం రామారావు, గడ్డం వెంకట నారాయణరెడ్డి, కోట వెంకట కృష్ణా రెడ్డి, కరణం వెంకట నారాయణరెడ్డి, షేక్ షబీర్, పోలు మల్లిఖార్జునరెడ్డి, తుమ్మ పిచ్చిరెడ్డి, కోటపాటి రమణారెడ్డి, యేలిక అచ్చయ్య, మోరబోయిన రాధాకృష్ణ, వేముల గురుస్వామి, షేక్ రసూల్ ఖాన్, భవానీ వెంకటేశ్వర్లు, కోడూరి రామ సుబ్బారెడ్డి, దండు నారాయణరెడ్డి, గడ్డి పెద్ద మహాలక్ష్మయ్య, మూలే కోటిరెడ్డి, గాజులపల్లి కోటిబాబు, పోలు మోహన్, మెడబలిమి రాధాకృష్ణ, వేముల గురుస్వామి, షేక్ రసూల్, బోయళ్ల మల్లిఖార్జున, కరేడు తిరుపతయ్య, షేక్ నాగూర్ భాషా, షేక్ నాయబ్ రసూల్, చాకలకొండ రామదాసు, దాసరి సత్యం, యెండ్లూరి సల్మాన్, కర్ర కృపాదానం, నీరుకట్టు కొండలరావు, పోలుబోయిన నరసింహారావు, గుంటగాని నాగేశ్వరరావు, చిట్టెటి చిన్న డబ్బుగొట్టు శివ,మర్రిరాజు,రాచకొండ మహేంద్ర,చప్పిడి గంగాశేఖర్,బుచ్చి వెంకటేశ్వరరెడ్డి, చింతంబుడి చింతకొబ్బరి, వెంకటేశ్వరరెడ్డి, చింతమనేని బలిరాజు,బుచ్చి వెంకటేశ్వరరెడ్డి,మిటెకల యర్రా గురవయ్య, వెగ్గళం బాల బ్రహ్మం నాగిరసూల్, పాలేటి ప్రేమ్ కుమార్, షేక్ ఆరిఫ్, మిరియం పరమేశ్వరరావు, ఇర్రి వెంకటేష్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిక్కిలి మస్తానయ్య, యాట వీర స్వామి, నల్లమల అనిల్ యోహాన్, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, ఉడుముల కృష్ణారెడ్డి, షేక్ కాశీం, రాచకొండ మధు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నాగులుప్పలపాడు, నవంబర్ 11, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు యూనియన్ బ్యాంకులో బ్యాంకు 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్యాంకు ఆవరణలో బ్యాంకు మేనేజర్ ఏ.ప్రసాద్ ఖాతాదారులతో ముందుగా 107వ యూనియన్ బ్యాంకు కేక్‌ను కట్ చేయించి ఖాతాదారులకు, సిబ్బందికి మిఠాయిలు పంచి బ్యాంకు ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు పొనకల ఆంజనేయులు, తెలుగుదేశం నాయకులు పున్నారావు, పోనాటి సుబ్బారావు, అన్నంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**టంగుటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆస్తి అయినటువంటి ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ టంగుటూరు మండల అధ్యక్షులు చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం టంగుటూరు టౌన్ పరిధి ఎంపీటీసీ సభ్యులు, టంగుటూరు మండల అంగన్‌వాడీ అధ్యక్షురాలు బొద్దు వసంతి, బుచ్చిరాజుపాలెం వైఎస్సార్‌సీపీ నాయకులు బొద్దు రవీంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వేటపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం మంగళవారం వేటపాలెం మండలంలోని ఆమోదగిరిపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి యాప్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్నటువంటి సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులు సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్‌లతో అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల దశలో అవసరమతే తప్ప విద్యార్థులు విద్యా సంబంధిత అవసరాల నిమిత్తం మాత్రమే ఫోన్లు ఉపయోగించేలా చూడాలని, మిగతా సందర్భాలలో తల్లిదండ్రులు తమ పిల్లలకు స్మార్ట్ ఫోన్లను ఇవ్వరాదని చెప్పారు. శక్తియాప్ మహిళలకు రక్షణ కవచం లాంటిదని, జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ వారి మొబైల్‌లో నిక్షిప్తం చేసుకోవాలని, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా అనుకోని ఆపద వచ్చినప్పుడు పోలీసుల తక్షణ రక్షణ పొందటానికి శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి వాట్సప్ నెంబర్ 79934 85111ను కూడా అందుబాటులో తేవడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబర్‌కు మీడియా కాల్ లేదా వాయిస్ కాల్ లేదా మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూల్‌కు సంకేతాలు వెళ్తాయన్నారు. వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళ వద్దకు చేరుకుని సహాయం అందించడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 112, 1098, 181, 1972 ల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు, చీరాల సబ్ డివిజన్ శక్తి టీం కానిస్టేబుల్ కే.సుబ్బారావు, పి.మధుబాబు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బి.శివప్రసాద్, కే.సుధాకరరావు, వై.రత్నం, ఇతర ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి లాంగ్‌జంప్ పోటీలలో కాంస్య పతకం సాధించిన వైష్ణవి

**వేటపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా పలాసలో అండర్-14 బాల బాలికల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వేటపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన జి.రోజా 100, 200 మీటర్స్ పరుగు పందెం, ఎల్.వైష్ణవి 100 మీటర్స్, లాంగ్‌జంప్ పోటీలలో పాల్గొనడం జరిగింది. 9వ తరగతి చెందిన ఎల్.వైష్ణవి లాంగ్ జంప్‌లో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం పొంది. కాంస్య పతకం సాధించినట్లు ఉపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలియజేశారు. ఈ సందర్భంగా పీడీలు జే.దేవబిక్షం, జే.శ్రావణి, స్టాఫ్ సెక్రటరీ కే.సోమశేఖర్, యు.వేణుగోపాల్, ఏవీ సుబ్బారావు, టీచర్స్, స్టూడెంట్స్ అభినందనలు తెలియజేశారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం



**అద్దంకి , నవంబరు 11, ప్రభాతవార్త**

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముండ్లమూరు నందు మోలానా అబుల్ కలాం ఆజాద్‌కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్రరావు మాట్లాడుతూ మోలానా ఆబట్‌అబుల్ కలాం ఆజాద్ జయంతినే మనం జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటామని దీనికి కారణం మోలానా భారత దేశ తొలి విద్యామంత్రి కావడమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి లత, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీ, విద్యార్థులు, రోటరీ సభ్యులు,పువాడ రామకోటేశ్వరరావు, అంజాద్ భాష, సెక్రటరీ అళహరి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ జన్మదిన వేడుకలు



**అద్దంకి నవంబర్ 11, ప్రభతవార్త**

అద్దంకి పట్టణ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ షేక్ కరిముల్లా పుట్టిన రోజు వేడుకలను మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్‌ను ఏర్పాటుచేసి కరిముల్లాచే కట్‌చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడరాదు



**అద్దంకి నవంబర్ 11, ప్రభతవార్త**

రైతులు విచ్చల విడిగా రసాయన ఎరువులను వాడరాదని అద్దంకి వ్యవసాయ సహయ సంచాలకులు బి. ఎఫ్రాయం అన్నారు. మంగళవారం మండలంలోని గోవాడ, చిన్నకొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని ఎ.ఒ. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిఏపి ఎరువులను ఎక్కువగా వాడరాదని వీరు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాయన సహయకురాలు శ్రీలక్ష్మి, ఎఇ.ఒ కోటేశ్వరరావు, శేషారావు, సాంబశివరావు, వీరంజనేయులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓతో స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ సమావేశం

**- గ్రామాలలో చెత్తడంపింగ్‌కు స్థలాలు సేకరించారు**

**- ఉన్నవాటిని సద్వినియోగంలోకి తేవాలి**

**- స్వచ్ఛాంధ్రా డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు**





**అద్దంకి నవంబర్ 11, ప్రభతవార్త**

మండలంలోని 26 గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త డంపింగ్‌కు షెడ్లు ఏర్పాటు చేయాలని, వున్నవాటిని వినియోగంలోకి తేవాలని, లేని గ్రామాలలో స్థల సేకరణ చేయాలని స్వచ్ఛాంద్రా కార్పోరేషన్ డెరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు అద్దంకి ఎంపిడిఒకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ చాంబర్‌లో కార్పోరేషన్ డైరెక్టర్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 26 గ్రామాల పరిధిలో 17 గ్రామాలలో షెడ్లు వున్నాయని 9గ్రామాలలో షెడ్లు లేని పరిస్థితిని ఎంపిడిఒ వివరించారు. అయితే 5గ్రామాలలో స్థల సేకరణ పెండింగ్‌లో వున్నదని, 5 గ్రామాలలో పెండింగ్ క్లియర్ అయి సంబంధిత అధికారులతో షెడ్లు మంజూరు చేయించవలసి వుందని, వెల్లడించారు. ఈ విషయాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళి త్వరలో గ్రామాలలో స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ద్వారా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావును ఎంపిడిఒ శాలువాతో సత్కరించారు.

## నేడు అద్దంకి పట్టణంలో వైసిపి నిరసన ర్యాలీ

**- హజరు కానున్న శ్యామల, ఎంఎల్‌సి మాధవరావు, వైవి**

**అద్దంకి నవంబర్ 11, ప్రభతవార్త**

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటికరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో బుధవారం అద్దంకి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు అద్దంకి నియోజకవర్గ వైసిపి కార్యాలయం విడదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి అధికార ప్రతినిధి ఆరె శ్యామల, బాపట్ల పార్లమెంటు పార్టీ పరిశీలకులు, ఎంఎల్‌సి తుమాటి మాధవరావు, వైసిపి సీనియర్ నాయకులు వైవి భద్రారెడ్డిలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ నిరసన ర్యాలీ ఉదయం 10గంటలకు పట్టణంలోని భవానీ సెంటర్‌లో ప్రారంభమౌతుందని అక్కడ నుండి బస్టాండ్ సెంటర్, పొట్టి శ్రీరాముల విగ్రహం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంటర్ నుండి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు కొనసాగుతుంది వివరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించి, మీడియాతో ప్రత్యేకంగా ముఖ్య అతిధులు మాట్లాడతరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖమండపానికి లక్ష విరాళం



**అద్దంకి నవంబర్ 11, ప్రభతవార్త**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయస్వామి నూతన రాతి ముఖమండపానికి ఆలయ పాలకమండలి డైరెక్టర్ ధూళిపాళ్ళ వెంకటరత్నం ఆమె భర్త నాగేశ్వరరావు, కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ఎసి ఎం. తిమ్మానాయుడుకు పాలకమండలి చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు సమక్షంలో రు.1,01,116లను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం వారి కుటుంబసభ్యులకు ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాలను, తీర్ధ ప్రసాదాలను, అశ్వీరచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నూతి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నిరసన ర్యాలీని విజయవంతం చేయాలి



**అద్దంకి నవంబర్ 11, ప్రభతవార్త**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రవేటికరణరిస్తున్న నేపద్యంలో వైసిపి ఈ విధానాన్ని అడ్డుకునేందుకు వివిధ దశలలో ఆందోళనను చేపట్టింది. మంగళవారం అద్దంకి వైసిపి కార్యాలయంలో పట్టణ నేతలు పలువురు ప్రత్యేక సమావేశం నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు పట్టణ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వేముల, వేములబండ గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**ముండ్లమూరు, నవంబర్ 11, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని వేముల, వేములబండ గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏ.తిరుమలరావు మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటకు ఈ పంట ద్వారా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఇందుకోసం మీ సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, వ్యవసాయ సహాయకులు తిప్పస్వామి, షేక్ బాజీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కంది పంటలో పొలం బడి



**దర్శి, నవంబర్ 11, ప్రభాతవార్త**

జీఏపీ పొలం బడి కార్యక్రమం పోతవరం ఆర్ఎస్‌కే పరిధిలోని తానంచింతల గ్రామంలో కంది పంటలో మండల వ్యవసాయాదికారి కే.రాధచే నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో దర్శి ఏడీఏ కే.బాలాజీ నాయక్ పాల్గొని కంది సాగు చేసే రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులుగురించి వివరించడం జరిగింది. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని, అవసరానికి మించి క్రిమిసంహారక మందులు వాడరాదని తెలిపారు. తద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవడమే కాక ఎటువంటి పురుగు మందులు అవశేషాలు లేని పంట ఉత్పత్తులు పొందవచ్చని, అధిక ధర పొందవచ్చని తెలియపరిచారు. ప్రస్తుతం కంది పూమొగ్గ దశలో ఉంది. పురుగు గ్రుడ్లను నాశనం చేయడానికి క్లోరిపైరిపాస్ వేపనూనె పిచికారి చేయాలని సూచించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు



**దర్శి, నవంబర్ 11, ప్రభాతవార్త**

ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవంలో భాగంగా కనిగిరి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని అభివృద్ధి పనులపై చర్చించడం, వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ నీటి పురస్కారం

**- ప్రకాశం జిల్లాకి గౌరవం తెచ్చిన రాజశేఖంర రాజు పొదిలి**



**దర్శి, నవంబర్ 11, ప్రభాతవార్త**

జలశక్తి మంత్రిత్వశాఖ ప్రకటించిన జాతీయ నీటి పురస్కారం ఈ సంవత్సరం ప్రకాశం జిల్లా పొదిలి గ్రామానికి చెందిన రాజశేఖర్‌రాజు పొదిలికి లభించింది. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, వర్షపు నీటి నిల్వ, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి కోసం ఆయన చేసిన అసాధారణ కృషిని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రకటించింది. రాజశేఖరరాజు పొదిలి గత 17 సంవత్సరాలుగా నీటి వనరుల సంరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్నారు .ఆయన నేతృత్వంలో 105 వాటర్ షెడ్ ప్రాజెక్టులు విజయవంతంగా అమలై, మూడు రాష్ట్రాల్లో దాదాపు 2 లక్షల కుటుంబాలకు లాభం చేకూరింది. ప్రస్తుత సంవత్సరం ఆయన పర్యవేక్షణలో కర్ణాటక రాష్ట్రంలోని 32 గ్రామాల్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టబడ్డాయి. అంతే కాక ప్రకాశం జిల్లాలో 14 చెక్ డ్యాములు, 105 ఫామ్ పాండ్‌లు నిర్మించబడగా సుమారు 12,000 మంది రైతులు వాటి ద్వారా ప్రయోజనం పొందారు. ఈ సందర్భంగా రాజశేఖరరాజు పొదిలి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఈ గౌరవం లభించడం ఎంతో గర్వకారణం.. నా కృషికి తోడ్పడిన ప్రకాశం జిల్లా కలెక్టర్, డబ్ల్యూడీఎం ప్రాజెక్టు డైరక్టర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ అవార్డు నా బృందం, గ్రామస్తులు, రైతు సోదరులందరి కృషికి గుర్తింపుగా భావిస్తున్నాను అని అన్నారు. రాజశేఖరరాజు పొదిలి ఈ అవార్డు ప్రకాశం జిల్లాకే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమైంది.

## నాయునిపల్లి చేనేత పార్కు శంకుస్థాపన




**వేటపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గంలోని వేటపాలెం మండలం నాయినిపల్లి లో ఎనిమిదిన్నర కోట్ల వ్యయంతో 23 ఎకరాలలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన ఎంఎస్ఎంఈ చేనేత హ్యాండ్లూమ్ పార్కును ప్రకాశం జిల్లా కనిగిరి పీసీపల్లి నుండి సీఎం చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఎమ్మెల్యే కొండయ్య మంగళవారం నాడు చేనేతలతో భూమి పూజ చేయించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ చేనేతల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో నేతన్నలు అడిగిన చేనేత పార్కును నిర్మాణం పనులు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చీరాల చేనేతల చిరకాల కల అయినా చేనేత పార్కు నిర్మాణం జరుగుతుండడంతో ఆనంద ఉత్సాహాలతో నేతన్నలు సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే కొండయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, ఆర్డీవో చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, బుచ్చేశ్వరరావు, గుత్తి సీతారామాంజనేయులు, కూటమి నాయకులు, అధికారులు, చేనేతలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీ



**వేటపాలెం, నవంబర్ 11, ప్రభాతవార్త**

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చీరాల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో బుధవారం 12వ తేదీ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీ జరుగునని వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు అలాగే ఈ ప్రైవేటీకరణను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరుతూ వైఎస్సార్‌సీపీ వేటపాలెం మండల అధ్యక్షులు సాయి రాఘవ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు సీతా మహాలక్ష్మీ, రామన్నపేట వైస్ ప్రెసిడెంట్ దంతం వెంకట సుబ్బారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు యారాసు ఉమామహేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు కర్ణ లక్ష్మరావు, లేళ్ల భాస్కరరావు, యారాసు శ్యామ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కే ఖాదర్ హాలే, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఉగ్ర'కార్యకలాపాలకు అడ్డాగా 'అల్‌ఫలా'



## ఢిల్లీ పేలుడుకు బాధ్యులుగా అనుమానిస్తున్న ముగ్గురు వైద్యులు ఆ వర్సిటీ వారే

### జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగం కమాండర్‌గా డాక్టర్ షహీన్ షహీద్

**హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ కారు బాంబు పేలుడు తరువాత హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్‌ఫలా యూనివర్శిటీ పేరు మీడియాలో పతాక శీర్షికలకు ఎక్కింది. కారు బాంబు పేలుడులో అనుమానితులుగా వున్న ముగ్గురు వైద్యులు (ఇ ందులో ఒకరు మహిళ వుంది) ఈ వర్శిటీలో వైద్యులుగా పనిచేస్తున్న వారు కావడం గమనార్హం. వీరిలో డాక్టర్ ముజమిల్ షకీల్, డాక్టర్ ఉమర్ మ హమ్మద్‌లు కాశ్మీర్‌కు చెందిన వారు కాగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ యుపిలోని లక్నోకు చెందినదిగా పోలీసులు గుర్తించారు. ఈ యూనివర్శిటీలో పనిచేస్తున్న డాక్టర్ ముజమిల్ షకీల్ సమీపంలోని దౌజా గ్రామంలో రెండు గదులను అద్దెకు తీసుకుని అందులో ఐఈడీ బాంబుల తయా రీకి వాడే అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం 2950 కిలోలను నిలువ వుంచడం సంచలనం రేపింది. ఈ పేలుడు పదార్థంతో పాటు కొన్ని టై మర్లను, ఇంకొన్ని వస్తువులను ఢిల్లీ, హరియాణా పోలీసులు సోమవారం పట్టుకోవడం తెలిసిందే. ఇతనికి కాశ్మీర్‌కే చెందిన సహచర వైద్యుడు ఉమర్ మహమ్మద్ సహకరిస్తున్నట్లు తేలింది. వీరిద్దరికి తోడుగా మహిళా వైద్యురాలు షహీన్ షహీద్ కూడా సహకరిస్తోందని పోలీసులు తేల్చారు. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న నిషిద్ధ ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మహమ్మద్ మహిళా విభాగానికి షహీన్ షహీద్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు గుర్తి ంచారు. ఆపరేషన్ సింధూర్ తరువాత జైష్ ఏ మహమ్మద్ భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ కోసం మహిళలను రంగంలో దించుతున్నట్లు ప్ర కటించడం తెలిసిందే. ఇందులో ఆ సంస్థ అధినేత మసూద్ బంధువులు కూడా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే భారత్‌లో ఉగ్ర కార్యకలాపాలకు తొలిసారిగా ఒక మహిళను ఆ సంస్థ కమాండర్‌గా నియమించిందని పోలీసులు భావిస్తున్నాయి. వైట్ కలర్ టెర్రర్ మాడ్యూల్‌లో వైద్యులతో పాటు వైద్య విద్యార్థులను, పారా మిలటరీ సిబ్బందిని ఉగ్రవాదులుగా తయారు చేయడం కోసం జైష్ ఏ మహమ్మద్ నిర్ణీ త కాల వ్యవధిని నిర్ణయించుకుని పనిచేస్తున్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇందుకు జైష్ ఏ మహమ్మద్ ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్సి టీని అడ్డాగా మార్చుకుందని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్, ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పేలుళ్లకు జైష్ ఏ మహ మ్మద్ కుట్రలు పన్నగా వాటిని భద్రతా బలగాలు నిర్వీర్యం చేశాయి. ఈ సందర్భంగానే తొలిసారిగా ఉగ్ర కుట్రలో వైద్యుల పాత్ర వెలుగు చూసింది. ఐఎస్ఐ ఉగ్ర వాదుల కుట్రలో ఇప్పటి వరకు వైద్యులు నేరుగా పాలుపంచుకున్న దాఖలాలు లేక పోవడం గమనా ర్హం. తాజాగా వెలుగు చూసిన కుట్రలో ఒక మహిళా వైద్యురాలితో పాటు ముగ్గురు వైద్యులు వుండడం, వీరంతా ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా వర్శిటీలో ఉద్యోగులు కావడంతో పోలీసులు, ఎన్ఐఎ అధికారులు అక్కడికి చేరుకుని అనుమానిత అధికారులను, వైద్యులు, ఇతర సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించ సాగారు.

**పేలుడు జరిగిన కారు ఢిల్లీలో ఎక్కడెక్కడ తిరిగిందంటే:** ఇదిలావుండగా ఢిల్లీలో సంభవించిన కారు బాంబు పేలుడుకు కారణమైన ఐ20 కారు సోమవారం నాడు ఎక్కడెక్కడ తిరిగిందనే దానిపై పోలీసు లు మంగళవారం వివరాలు విడుదల చేశారు. ఉదయ ం ఎనిమిది గంటలకు ఢిల్లీ శివార్లలోని బదర్పూర్ టోల్ బూత్ నుంచి ఢిల్లీలోకి ఎంట్రీ ఇచ్చి ంది. మధ్యాహ్నం 3.19 గంటలకు ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో వచ్చింది. సాయంత్రం 6.22 గంటలకు అక్కడి నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో కారులో కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన వైద్యుడు ఉమర్ నబీ వున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సాయంత్రం 6.52 గంట లకు మెట్రో స్టేషన్ సమీపంలో గల సిగ్నల్ వద్ద నెమ్మదిగా కదులుతూ భారీ శబ్దంతో పేలి పోయింది. ఈ పేలుడులో కారులో వున్న వ్యక్తితో పాటు మొత్తం 12 మంది మరణించారు. మృతుల్లో కారులో వున్న వ్యక్తి ఉమర్ నబీగా భావిస్తున్నారు. ఇతన్ని గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించా రు. కాగా ఈ కారు నంబర్‌ను హెచ్ఆర్ 26సిఈ 7674గా గుర్తించారు. కారులో వున్న వ్యక్తి పేలుడు జరిగే వరకు అందులోనే వున్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా ఈ కారు అనేక చేతులు మారిందని తేలింది. మొదట ఈ కారును హరియాణాలోని గురుగ్రాంకు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్ అనే వ్యక్తికి అమ్మాడు. దీని తరువాత అతను పంజాబ్‌లోని అంబాలకు చెందిన రషీద్ అనే వ్యక్తికి అమ్మగా అతను అమీర్‌కు అమ్మాడు. చివరగా కాశ్మీర్‌లోని పుల్వామకు చెందిన తారీక్ ఉమర్ చెంతకు ఈ కారుచేరింది. ఈ నేపథ్యంలో తారీక్, అమీర్, రషీద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# 41రోజుల షట్‌డౌన్‌కు తెర

## నిధుల బిల్లును ఆమోదించిన సెనేట్

### యుఎస్‌లో ఇక యథావిధిగా కార్యకలాపాలు

**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలో 41 రోజులుగా కొనసాగుతున్న సుదీర్ఘ ప్రభుత్వ షట్‌డౌన్‌కు తెరపడనుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను, ఫెడరల్ ఏజెన్సీల కార్యకలాపాలను స్తంభింపజేసిన షట్‌డౌన్‌ను ముగించేందుకు ఉద్దేశించిన కీలక నిధుల బిల్లును అమెరికా సెనేట్ ఆమోదించింది. ఈ బిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) ఆమోదం కోసం వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకంతో ఇది చట్టంగా మారుతుంది. ఈ చట్టంతో 2026 జనవరి వరకు ప్రభుత్వానికి అవసరమైన నిధులు అందుబాటులోకి వస్తాయి. దీంతో పాటు అనేక ప్రధాన ఏజెన్సీలకు పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్‌లు కూడా కేటాయించడం జరుగుతుంది. షట్‌డౌన్ కారణంగా తాత్కాలికంగా విధులకు దూరమైన వేలాది మంది ఫెడరల్ ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరడంతో పాటు వారికి రావలసిన జీతభత్యాలు కూడా అందనున్నాయి. తుది ఓటింగ్‌లో సెనేట్ 60 :40 ఓట్ల తేడాతో ఈ బిల్లును ఆమోదించింది. అంతకుముందు జరిగిన ఓటింగ్‌లో 8 మంది డెమొక్రాట్లు బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ రాజీ ఒప్పందంలో భాగంగా డెమొక్రాట్లు డిమాండ్ చేస్తున్న ఆరోగ్య సంరక్షణ పన్ను ప్రయోజనాల పొడిగింపుపై డిసెంబర్ మధ్యలోగా ప్రత్యేక ఓటింగ్ నిర్వహిస్తామని రిపబ్లికన్లు హామీ ఇచ్చారు. అయితే, ఈ హామీ పట్ల డెమొక్రాటిక్ పార్టీలో కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ అంశాన్ని నేరుగా ఈ బిల్లులోనే చేర్చాలని వారు పట్టుబట్టారు. "ట్రంప్ ఆరోగ్య సంరక్షణ సంక్షోభం గురించి అమెరికా ప్రజలు ఇప్పుడు మేల్కొన్నారు. ఈ సంక్షోభాన్ని వెంటనే పరిష్కరించాలని మేము డిమాండ్ చేసినా, రిపబ్లికన్లు అంగుళం కూడా కదలలేదు. అందుకే అమెరికా ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైన ఈ రిపబ్లికన్ బిల్లుకు నేను మద్దతివ్వలేను" అని సెనేట్ మైనారిటీ లీడర్ చక్ షుమర్ ఓటింగ్‌కు ముందు వ్యాఖ్యానించారు. మరోవైపు హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ ఇప్పటికే చట్టసభ సభ్యులను వాషింగ్టన్‌కు తిరిగి రావాలని పిలుపునిచ్చారు. ఈ వారం చివర్లో బిల్లుపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. హౌస్‌లో ఆమోదం లభించిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ దీనిపై సంతకం చేస్తారని రిపబ్లికన్ నేతలు తెలిపారు. యూఎస్ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన ఈషట్‌డౌన్ కారణంగా ఫెడరల్ సేవలకు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు విమాన ప్రయాణాలు, ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం పడిన విషయం తెలిసిందే.

# మహిళా రిజర్వేషన్ చట్టం అమలు

## కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం-2023 అమలుకు సంబంధించి సుప్రీంకోర్టు తాజాగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మహిళా రిజర్వేషన్ల అమలుపై తమ అభిప్రాయం తెలియజేయాలని ధర్మాసనం ఆదేశించింది మహిళా రిజర్వేషన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బివి నాగరత్న, ఆర్.మహదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. దేశంలో మహిళలు అతిపెద్ద మైనారిటీ అని ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. త్వరలో నిర్వహించే డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా, 2023 మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాకూర్ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది శోభాగుప్త వాదనలు వినిపించారు.

# స్థానికంలోనూ ఎంవిఎ కూటమి సమష్టిపోటీ

## ఎంఎన్ఎస్‌తో అవగాహన చర్చకు రాలేదు


### సమన్వయకమిటీ నేతలు వెల్లడి



**ముంబయి, నవంబరు 11:** మహారాష్ట్రలోని స్థానిక సంస్థల్లో ఎన్నికలకుగాను శరద్‌పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్‌పార్టీ, థాకరే శివసేనలు కూటమిగా ఏర్పడ్డాయి. ఇందుకోసం సమన్వయ కమిటీని కూడా ఏర్పాటుచేసుకున్నాయి. అయితే రాజ్‌థాకరే ఆధ్వర్యంలోని మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేతో కలిసి పోటీచేసే అంశంపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రతిపాదనలు, చర్చలు రాలేదని ఎంవిఎ నేతలు తెలిపారు. ఆప్రతిపాదన అంటూ వస్తే సమిష్టిగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్సీపి పవార్ యూనిట్ రాష్ట్ర చీఫ్ శశికాంత్ షిండే మాట్లాడుతూ ప్రస్తుతం ఈ మూడుపార్టీలు కలిసే పోటీలో ఉంటాయన్నారు. ఎంఎన్ఎస్ లేని ఈ సమావేశంలో అవగాహనతో పోటీపై చర్చించేందుకు ఎంఎన్ఎస్ ప్రాతినిధ్యం లేనం దున చర్చలు జరగలేదన్నారు. కాంగ్రెస్‌రాష్ట్ర చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్, శివసేన థాకరే ఎమ్మెల్సీ అనిల్ పరబ్, షిండేలు సమావేశంలో చర్చలను మీడియాకు వివరించారు. అ సమ న్వయ కమిటీలోనే అవసరమైన సమయాల్లో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు కూడా స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. రానున్న ఎన్నికలను తాము సమిష్టిగా ఎదుర్కొంటామని తెలిపారు. ఎంవిఎ భాగస్వాము లంతా కూడా ఇప్పటివరకూ జరిగిన మేజర్ ఎన్నికల్లో కలిసే పోటీచేసాయని రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అదే పోటీ ఉంటుందని తెలిపారు. ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే మరాఠ్వాడా వాదం, ఉత్తరభారతీయుల వలసలు పెరగడంపై వాడివేడి నిరసనలతో ఉన్నారు. ఈ దశలో ఎంఎన్ఎస్‌తోకలిస్తే ఎంతవరకూ ఎంవి ఎకు మేలు జరుగుతుందన్న చర్చలు వచ్చాయి. అయితే ముంబయి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సోలోగానే వెళుతుందని వడెట్టివార్ తెలిపారు. నాసిక్ పరంగా చూస్తే వారు ఎంఎన్ఎస్‌తో అవగాహనకు రావాలని నిర్ణయించినట్లు కనిపిస్తోంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగానే ముందుకు వెళతామన్నారు. అయితే ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే నిర్వహించినసమావేశానికి వెళ్లిన నాసిక్ కాంగ్రెస్ నాయకులకు నోటీసులు జారీ చేసామని పార్టీ చీఫ్ సప్కాల్ స్పష్టం చేసారు.

# హెచ్‌ఆర్ పొరపాటుతో ఉద్యోగులందరికీ లే ఆఫ్ మెయిల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 11:** ప్రస్తుతం అంతటా లేఆఫ్‌ల కలకలం రేగుతున్న తరుణంలో, ఓ కంపెనీ హెచ్‌ఆర్ విభాగం చేసిన చిన్న పొరపాటు పెద్ద గందరగోళానికి దారితీసింది. కొత్త ఆటోమేషన్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తూ, ఏకంగా కంపెనీ సీఈఓ సహా ఉద్యోగులందరికీ ఉద్యోగం నుంచి తొలగిస్తున్నాం అంటూ ఈమెయిల్స్ పంపింది. ఈ ఘటన ఉద్యోగుల్లో తీవ్ర భయాందోళనలకు కారణం కాగా, సోషల్ మీడియాలో మాత్రం నవ్వులు పూయిస్తోంది. ఓ కంపెనీలో ఉద్యోగుల రాజీనామా లేదా తొలగింపు ప్రక్రియను సులభతరం చేసేందుకు హెచ్‌ఆర్ విభాగం కొత్త ఆఫ్‌బోర్డింగ్ సాఫ్ట్‌వేర్‌ను పరీక్షిస్తోంది. అయితే, సిస్టమ్‌ను టెస్ట్ మోడ్ నుంచి లైవ్ మోడ్‌కు మార్చి, తిరిగి మార్చడం మర్చిపోయారు. దీంతో ఆ సంస్థలో పనిచేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులకు వెంటనే అమలులోకి వచ్చేలా ఇదే మీ చివరి పని దినం అనే సందేశంతో ఈమెయిల్స్ వెళ్లాయి. ఈ ఊహించని మెయిల్‌తో ఉద్యోగులంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఓ మేనేజర్ అయితే, నేను నా వస్తువులు సర్దుకోవడం ప్రారంభించాలా అని సరదాగా రిప్లై ఇచ్చారు. ఈ ఘటనను ఓ ఉద్యోగి రెడ్డిట్‌లో పోస్ట్ చేయడంతో విషయం వైరల్‌గా మారింది. గందరగోళాన్ని గమనించిన ఐటీ విభాగం వెంటనే రంగంలోకి దిగింది. ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదు. దయచేసి మీ బ్యాడ్జ్‌లను తిరిగి ఇవ్వకండి అంటూ అత్యవసర సందేశం పంపింది. హెచ్‌ఆర్ విభాగం కూడా తమ పొరపాటును అంగీకరిస్తూ, ఆటోమేషన్ టూల్ వల్ల ఇది జరిగిందని, కంగారు పడవద్దని ఉద్యో గులకు స్పష్టం చేసింది. ఇలాంటి సమయంలో నన్ను తొలగిస్తే, మూడు నెలల జీతం వస్తుంది, వెంటనే పని మానేయవచ్చు. అదృష్టం అంటే ఇదే అని కొందరు, నన్ను ఉద్యోగం నుంచి తీసేంత తెలివితక్కువ కంపెనీలో నేను పనిచేయాలనుకోను అంటూ మరికొందరు స్పందిం చారు. మొత్తానికి, ఈ హెచ్‌ఆర్ పొరపాటు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.






# మతమార్పిడి నిరోధక చట్టాలపై

## అత్యవసర విచారణకు సుప్రీం నిరాకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 11:** మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఆమోదించిన మత మార్పిడి నిరోధక బిల్లులపై పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆయా పిటిషన్లను డిసెంబర్‌లో విచారణకు జాబితా చేయనున్నట్లు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్, ఎన్‌వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాది.. చట్టాలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సత్వరమే విచారణకు వచ్చేలా చూడాలని కోరారు. దాంతో సీజేఐ స్పందిస్తూ "అది సాధ్యం కాదు. తాను తీర్పులు రాయాలి. నవంబర్ 23న పదవీ విరమణ చేస్తున్నా" అని సిజెఐ పేర్కొన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మతమార్పిడి నిరోధక చట్టాలపై స్టే విధించాలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు పలు రాష్ట్రాలను వైఖరి ఏంటో చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు రాయా రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. అలాంటి చట్టాల అమలును నిలిపివేయాలని చేసిన అభ్యర్థనను సమాధానాలను సమాధానం విన్న తర్వాత పరిశీలిస్తామని సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తర్వాత రాష్ట్రాలకు స్పందన చెప్పేం దుకు నాలుగువారాల సమయం ఇచ్చింది. పిటి షనర్లు రెండు వారాల తర్వాత రిజాయిండర్లు దాఖలు చేయడానికి అనుమతించింది.

# ఐఎఎస్ భర్త హింసిస్తున్నారంటూ ఐఎఎస్ భార్య ఫిర్యాదు



**జైపూర్, నవంబరు 11:** పెళ్లైన కొన్ని రోజులకే ఐఎఎస్ దంపతుల మధ్య కొట్లాటలు ప్రారంభం కావడంతో విసిగిపోయిన ఐఎఎస్ భార్య భర్తపై ఫిర్యాదులుచేసింది. ఇంతకీ భర్తకూడా ఐఎఎస్ కావడం గమనార్హం. భర్తపై గృహహింస కేసునమోదుచేయాలంటూ భర్త సీనియర్ ఐఎఎస్ అయిన అశీష్‌మోడీపై భార్య భారతీ దీక్షిత్ ఫిర్యాదుచేయడం ఐఎఎస్ వర్గాల్లో కలకలం రేపింది. ఐఏఎస్ అధికారి అయిన తన భర్త ఆశీష్ మోడీ తనపై వేధింపులకు పాల్పడుతున్నాడని ఐఏఎస్ అధికారి అయన భార్య భారతీ దీక్షిత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గృహహింస చట్టం కింద ఆయనపై కేసు పెట్టారు. పోలీసులు వివరాల ప్రకారం రాజస్థాన్ ప్రభుత్వ ఆర్థిక శాఖలో జాయింట్ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భారతి దీక్షిత్ భర్త వేధిస్తున్నాడంటూ జైపూర్ పోలీసులను ఆశ్రయించారు. సామాజిక న్యాయం, సాధికారత విభాగంలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తన భర్త వివాహం జరిగినప్పటి నుంచి తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని, ఈ మధ్య వేధిం పులు తీవ్రమయ్యాయని భారతి దీక్షిత్ ఆరో పించారు. అత్తింటివారి నుంచి తన ప్రాణాలకు హాని ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తామిద్దరం 2014 బ్యాచ్‌కు చెందిన రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారులమని, అదే ఏడాది వివాహం జరిగిందని, అప్పటి నుంచి ఆశిష్ మోడీ తరచూ మద్యం సేవించి తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని ఆరోపించారు. ఆశీష్ మోడీకి పలువురు నేరస్థులతోనూ సంబంధాలున్నాయని తెలిపారు. ఈ మధ్య కాలంలో వేధింపులు మరీ ఎక్కువయ్యాయని, గత నెలలో ఆశిష్ అతడి స్నేహితులతో కలిసి తనను ఓ ప్రభుత్వ వాహనంలో అపహరించి, చాలా గంటలపాటు నిర్బంధంలో ఉంచారని పేర్కొన్నారు. విడాకులకు అంగీకరించకపోతే తనను, తన కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. దాంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న అతడి కోసం గాలింపు చేపట్టారు.


# సంక్షిప్తంగా..

## పుతిన్ భారత్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



**మాస్కో, నవంబరు 11:** రష్యా అధ్యక్షుడు పుతిన్ డిసెంబరులో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి క్రెమ్లిన్ ముమ్మ రంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రభుత్వ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించాలని నిర్ణయించుకున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన సన్నాహాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. పుతిన్ పర్యటన నేపథ్యంలో రెండు దేశాల మధ్య కార్మికుల మార్పిడి ఒప్పందం జరగనున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీని గురించి ప్రశ్నించగా కుదుర్చు కోవాలనుకున్న ఒప్పందాల గురించి త్వరలోనే వెల్లడిస్తామన్నారు. 2021 తర్వాత పుతిన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## బిలియన్ డాలర్లు చెల్లించండి: బిబిసికి ట్రంప్ లేఖ



**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రసంగాన్ని తప్పుడు అర్థం వచ్చేలా మార్చడంలో బిబిసి చిక్కుల్లో పడిన విషయం తెలిసిందే. దీనికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే ఆ సంస్థకు చెందిన ఉన్నతాధికారులు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో తన ప్రసంగాన్ని మార్చినందుకు గాను పరిహారంగా బిలియన్ డాలర్లు చెల్లించాలని అమెరికా అధ్యక్షుడు బిబిసికి లేఖ రాశారు. సవరణ చేసిన డాక్యుమెంటరీని పూర్తిగా ఉపసంహించుకోవాలని ట్రంప్ లాయర్ అలెజాండ్రో బ్రిటో బిబిసికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ వార్త లు ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా వైరల్‌గా మారా యన్నారు. తప్పుడు ప్రచారాలు చేసి ట్రంప్ పరువుకు భంగం కలిగించినందుకు బిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు శుక్రవారం వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు.

## హంగేరి రచయిత డేవిడ్‌సాలేకు బుకర్ ప్రైజ్



**లండన్, నవంబరు 11:** హంగేరికి చెందిన బ్రిటీష్ రచయిత డేవిడ్ సాలే 2025 బుకర్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఫ్లెష్ అనే నవలకు గాను ఆయనను ఈ అవార్డు వరించింది. లండన్‌లో సోమవారం రాత్రి బుకర్ ప్రైజ్ వేడుక జరిగింది. భారతీయు రచయిత కిరణ్ దేశాయ్ రాసిన ద లోన్లీనెస్ ఆఫ్ సోనియా అండ్ సన్నీ నవల తీవ్ర పోటీ ఇచ్చింది. కానీ చివరకు డేవిడ్ రాసిన నవలకు అవార్డు దక్కింది. 51 యేళ్ల డేవిడ్ సాలేకు సుమారు 50 వేల పౌండ్ల నగదు పురస్కారం అందజేశారు. గత యేడాది విన్నర్ సమంతా హార్వే చేతుల మీదుగా ట్రోఫీని బహూకరించారు. కిరణ్ దేశాయ్ రెండోసారి ఈ అవార్డు కోసం పోటీ పడ్డారు. 2006లో రాసిన ద ఇన్‌హెరిటెన్స్ ఆఫ్ లాస్ నవలకు ఆమెకు బుకర్ ప్రైజ్ వచ్చింది. అయితే ఈసారి కూడా ఆ అవార్డు కోసం ఆమె తీవ్రంగా పోటీపడ్డారు.

## రిపబ్లికన్ ఎన్‌ఆర్ఐ సిబి చంద్రయాదవ్‌కు ట్రంప్ క్షమాబిక్ష



**వాషింగ్టన్, నవంబరు 11:** అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ కార్యకర్త సీబీ చంద్ర యాదవ్‌కు ముందస్తు క్షమాభిక్ష ప్రసాదించారు. 2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు కీలక రాజకీయ నేతలతో పాటు యాదవ్‌కు కూడా ఈ క్షమాభిక్ష వర్తిస్తుంది. ఈ క్షమాభిక్షలు కేవలం ఫెడరల్ స్థాయి నేరాలకు మాత్రమే పరిమితం. దీనివల్ల భవిష్యత్తులో ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయన పై ఎలాంటి అభియోగాలు మోప లేరు. అమెరికా న్యాయ వ్యవస్థలో ఫెడరల్, రాష్ట్రస్థాయి విచారణలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే జార్జియాలో ఆయనపై నమోదైన రాష్ట్రస్థాయి కేసులకు ఈ క్షమాభిక్ష వర్తించదు. ఈ కేసులో ఆయనపై విచారణ కొనసాగే అవకాశం ఉంది.

# నటుడు విజయ్ ఇంటికి బాంబు బెదిరింపులు

**చెన్నై, నవంబరు 11:** తమిళ చలనచిత్ర పరిశ్రమలోని అగ్రశ్రేణి నటులందరికీ ఇటీవల బాంబు బెదిరింపులు పెరిగిపోయాయి. ఇళ్లను బాంబులతో పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపు ఈమెయిల్స్ ఎక్కువగానే ఉన్నాయి. అగ్రనటులు కమల్‌హాసన్, ధనుష్, రజనీకాంత్ వంటి వారితోపాటు తాజాగా మరో అగ్రనటుడు విజయ్ ఇంటికిసైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో చెన్నైలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన సత్యమూర్తి భవన్, ఈసీఆర్‌లో ఉన్న నటుడు అజిత్ కుమార్ నివాసం, ఈవీపీ ఫిలిమ్ సిటీ తదితర ప్రాంతాల్లో బాంబులు ఉన్నట్లు ఈరోజు డీజీపీ కార్యాలయానికి ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు అందాయి. సమాచారం అందిన వెంటనే బాంబు స్క్వాడ్ రంగంలోకి దిగి ఆయా ప్రాంతాలలో తనిఖీలు చేపట్టింది. తనిఖీల్లో ఎటువంటి బాంబులు లేవని నిర్ధారించారు. ఇదివరకే ఎస్వీ శేఖర్, నటి రమ్యకృష్ణ ఇళ్లకు కూడా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. సోమవారం నాడు నటి త్రిష నివాసం, ఈడీ డైరెక్టరేట్ కార్యాలయానికి కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులకు పాల్పడుతున్నది ఎవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగానే ఉంది

## నిరంతరం వైద్యులు పర్యవేక్షిస్తున్నారు

### భార్య హేమమాలి, కుమార్తె ఇషాడియోల్ వెల్లడి



**ముంబయి, నవంబరు 11:** బాలివుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన ప్రచారాన్ని ఆయన భార్య ఎంపి హేమమాలినితోపాటు ధర్మేంద్ర కుమార్తె ఇషాడియోల్‌కూడా తీవ్రంగా ఖండించారు. తమ కుటుంబం చెప్పిన వివరాలను మాత్రమే ప్రసారంచేయాలని వారు విజ్ఞప్తి చేసారు. సోషల్ మీడియా వదంతులు నమ్మవద్దని కోరారు. ప్రస్తుతం ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన క్షేమంగానే ఉన్నారని, ఆయనకు చికిత్స అందుతోందని నాన్న సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించిన అందరికీ మా కృతజ్ఞతలు అని వారిరువురు పేర్కొన్నారు. ఆరోగ్యపరిస్థితి విషమించిందంటూ వచ్చిన వార్తలను భార్య హేమమలిని కూడా తీవ్రంగా ఖండించారు. ఇలాంటి బాధ్యతారహిత వార్తలను ఎలా ప్రచారంచేస్తారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. 89 ఏళ్ల నటుడు ధర్మేంద్ర వయోభారంతో వచ్చిన సమస్యలపై ఆయన ఆసుపత్రిలో చేరారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఆయన కంటికి కూడా శస్త్రచికిత్స చేయించు కున్నారు. ధర్మేంద్ర భార్య హేమమాలినితోపాటు కుమారుడు సన్నీ డియోల, బాబీ డియోల్, మనవళ్లు కరణ్, రాజ్‌వీర్‌డియోల్‌లు ఆసుపత్రికి వెళ్లి వైద్యులను వాకబుచేసారు. ధరమ్‌జీని వైద్యులు నిరంతర పర్యవేక్షణలో ఉంచారని అన్నారు.

# విదేశీ విద్యార్థులను వద్దనుకోవడం లేదు: యుఎస్ అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 11:** విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వారు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. దీనివల్ల ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనం అవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది.

నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను' అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చే వారిని సగానికి తగ్గిస్తే అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందన్నారు. అయితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే విదేశాల నుంచి వచ్చే వారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.

# ఢిల్లీ పేలుళ్లపై పాక్ మీడియాలో విస్తృత కవరేజి

**ఇస్లామాబాద్,నవంబరు 11:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం భారీ పేలుడు ఘటనలో ఇప్పటి వరకూ 12మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ పేలుడు ఘటనను భారత్‌లోని అన్ని మీడియా సంస్థలు ఫ్రంట్ పేజీలో కవర్ చేశాయి. ముఖ్యంగా దాయాది పాకిస్థాన్ మీడియా సంస్థలు ఈ ఘటనను తమ ఫ్రంట్ పేజ్‌లో కథనాన్ని ప్రచురించాయి. పాక్‌కు చెందిన మీడియా సంస్థలు డాన్, జియోన్యూస్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, దన్యూస్ ఇంటర్నేషనల్, పాకిస్థాన్‌టుడే సంస్థలు ప్రచురించాయి.

12-11Pg6exHMNWJQE 10_12-11Pg6exHMNWJQE.qxd 11/Nov/25 11:34 PM Page 1



# నేడు రాయచోటి నియోజకవర్గంలో సిఎం పర్యటన

**కడప, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం రాయచోటి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సొంత మండలం చిన్నమండెం మండలంలో ఆయన పర్యటిస్తారు. ఉండవల్లి లోని నివాసం నుంచి ఉదయం 9.10 గంటలకు బయలుదేరి 10:40 గంటలకు దేవగుడి పల్లెలో ఏర్పాటుచేసిన హెలి పాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం ఇదే గ్రామంలో గృహప్రవేశాలలో సీఎం పాల్గొం టారు. 11:50 గంటలకు చిన్నమండెం లోని ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. ప్రజా వేదిక సభలో ప్రజలతో మాట్లాడి ప్రజల నుంచి ఫిర్యా దులు స్వీకరిస్తారు. పీఎంఏవైహెచ్2 కింద పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేస్తారు. తర్వాత 2.30 గంటలకు పార్టీ క్యాడర్ తో సమావేశమవుతారు. నాలుగు గంటలకు సమావేశం ముగుస్తుంది. 4.10 నిమి షాలకు బయలుదేరి 4:25 నిమిషాలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కడప నుంచి సీఎం వైజాగ్‌కు బయలుదేరి వెళ్తారు. సీఎం పర్యటన ఏర్పడను రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారు.

# గోదావరి పుష్కరాలు- 2027 కోసం కార్యదర్శుల బృందం

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలు- 2027 కోసం కార్య దర్శుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 11శాఖల కార్యదర్శులతో ఈ కమి టీని ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. దేవాదాయ, జలవనరుల, హోమ్, పుర పాలక, రెవెన్యూ, పర్యాటక, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, పంచాయతీరాజ్, ఇంధన, ఆర్థికశాఖ కార్యదర్శులు ఈ కమిటీలో ఉంటారని వెల్లడించింది. మంత్రుల బృందం తీసుకున్న నిర్ణయాల ప్రకారం, రాబోయే గోదా వరి పుష్క రాలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహిం చడానికి వీరు విధానాలు, వ్యూహాలు రూపొం దిస్తారని తెలిపారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్‌ను గోదావరి పుష్కరాలకు ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సిఎస్ విజయా నంద్ ఉత్తర్వులిచ్చారు.

## విపత్తుల బాధితులను ఆదుకునేందుకు యువ ఆపద మిత్ర

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తులు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం యువ ఆపదమిత్ర పథకం ప్రారంభించిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విపత్తులు సంభవించిన సందర్భాల్లో సహాయం అందించడం, ప్రథమ చికిత్స అందించడంతోపాటు వెంటనే రక్షణ చర్యలు చేపట్టేలా సామర్థ్యాలను పెంపొందిం చడమే యువ ఆపదమిత్ర పథకం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఐదు రాష్ట్రాలకు చెందిన వాలంటీర్లకు 'యువ ఆపదమిత్ర పథకం' ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి దన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 52 మంది వాలంటీర్లను గుర్తించి వారికి 21 రోజులు శిక్షణ ఇచ్చారని తెలిపారు. వాలంటీర్లు విపత్తుల సమయంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీస్, అగ్నిమాపక దళాలకు అండగా నిలిచేలా శిక్షణ



# పెత్తందారులకు ప్రయోజనం కోసమే అసైన్డ్ చట్టాన్ని సవరించారు

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** పెత్తందారులకు ప్రయోజనం లభించే విధంగా ఏపీ మంత్రివర్గ సమావేశం 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విమర్శించింది. దళితులు, బలహీనవర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న పెత్తందారులకు దొడ్డిదారిన 99 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడానికే ఈ సవరణ అని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. ఆక్ర మణకు గురైన 13 లక్షల అసైన్డ్ భూములను 99 ఏళ్లపాటు పెద్దలకు కట్టబెట్టేందుకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెం టనే ఉపసంహరించుకోవాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు.

# రాష్ట్రంలో ఒకేసారి 3లక్షల గృహ ప్రవేశాలు

## 17నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు అప్పగిస్తున్న కూటమి ప్రభుత్వం

## అన్నమయ్య జిల్లా నుండి వర్చువల్‌గా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**సచివాలయం, నవంబరు 11, ప్రభాతవార్త:** ఎన్ని కల మ్యానిఫెస్టో అమల్లో బాగంగా కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేరుస్తుంది. అందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంతిల్లు లేని పేదలకు ఇళ్ళు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీలు హామీ ఇచ్చారు. ఈ హామీ అమల్లో భాగంగా అధికారంలోనికి వచ్చిన 17నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 3ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం పూర్తి చేసిన ఇళ్ళలో ఒకేమారు లబ్దిదారులు గృహప్రవేశాలు చేయ నున్నారు. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 3లక్షల ఇళ్ళల్లో లబ్దిదారుల గృహ ప్రవేశాలు జరగను న్నాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం దేవగుడిపల్లి గ్రామంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొనడం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్ళను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించనున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, బిఎల్సీ కింద నిర్మించిన 2,28,034ఇళ్ళు, పిఎంఏవై గ్రామీణ్ కింద 65,292ఇళ్ళు, పిఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866ఇళ్ళలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు. మొత్తంగా 3,00,192 ఇళ్ళకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఈ గృహ ప్రవేశాలు జరగనున్నాయి. ప్రభుత్వం అమలుచేస్తున్న ఇసుక విధానం ద్వారా దాదాపు ఉచిత ఇసుక విధానంతో దాదాపు 20టన్నుల ఇసుక ఉచితంగా పొందేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది.

**పేదలకు గూడు కల్పించడమ కూటమి ప్రభుత్వ ప్రాధాన్య:** 2014తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసింది. ప్రస్తుతం అధికారంలోనికి వచ్చిన 17నెలల కాలంలోనే 3లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73లక్షల ఇళ్ళు రద్దు చేసింది. 2.73లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ళ నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించింది. ప్రస్తుతం పూర్తి చేసిన ఈ ఇళ్ళనే కాకుండా..మరిన్ని ఇళ్ళను త్వరి తగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 3లక్షల ఇళ్ళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయా జిల్లాల నుంచి మంత్రులు ప్రజాప్రతినిధులు కూడా ఈ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# 'సిట్'ముందుకు కల్తీనెయ్యి సూత్రధారులు

## అంతా ధర్మకర్తలమండలి ఆదేశాల మేరకేనని చెప్పిన మాజీ ఇఒ ధర్మారెడ్డిని సుదీర్ఘంగా విచారించిన అధికారులు

### 15న మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి



**తిరుపతి, నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో 2020-24 మధ్యకాలంలో కల్తీనెయ్యి సరఫరా, ఉపయోగిం చారనే కేసులో సిబిఐ సిట్ విచారణకు మం గళవారం మాజీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజ రయ్యారు. ఉదయం 11గంటల సమయంలో ఓ ప్రైవేట్‌కారులో అలిపిరిలోని పాత ఎస్వీబిసి కార్యాలయం ప్రాంగణంలోని సిట్ తాత్కాలిక కార్యాలయం చేరుకున్నారు. కారులోంచి దిగిన ధర్మారెడ్డి మీడియా కంటపడకుండా సిట్ అధికారులు చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 1.30గంటల వరకు సిట్ డిఐజి మురళీరంభ పలు ప్రశ్నలు సంధించి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. 2019వ సంవత్సరంలో రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కేంద్రసర్వీసుల నుండి ధర్మారెడ్డిని టిటిడి అదనపు ఇఒగా డిప్యూటేషన్‌పై తీసుకువచ్చారు. అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డికి అత్యంత విశ్వాసపాత్రుడుగా మెలగడంతో కొంతకాలానికి టిటిడి ఇఒగా కూడా ఈయనకే బాధ్యతలు అప్పగించారు. ఆయన ఇఒగా పనిచేసిన హయాంలో టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా జగన్ బాబాయి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా జంబో పాలకమండలి కొనసాగింది. ఆ కాలంలో తిరుమలకు 2020 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు, వాటికి నెయ్యి సరఫరాకు సామర్థ్యం ఉందా, ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు ధర్మారెడ్డిని అడిగి సమా ధానాలు రాబట్టారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి సరఫరా జరిగినా, లడ్డూల నాణ్యత లేదని, ఒకరకమైన వాసన వస్తోందని అప్పట్లోనే భక్తుల నుండి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వచ్చినా ఎందుకు తనిఖీ చేయలేదని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే అంతా నాణ్యతతోనే తయారైందని తెలిపినట్లు, కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించి లడ్డూలను తయా రుచేశామని సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. ఈ వివరాలన్నీ సిట్ వీడియోరికార్డు చేసినట్లు ఉంది. అదేగాక పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసర ఫరాకు టెండర్లు చేజిక్కించుకున్న సంస్థలకు బదులు నెయ్యి కాంట్రాక్టర్ల స్థానంలో ఇతరులు సరఫరా చేసినా ఎందుకు ప్రశ్నించలేకపో యారనేది సిట్ కీలక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీ నుండి నాణ్యత నెయ్యి వచ్చిందా లేదా ఎందుకు తనిఖీ చేయించలేదనే కోణంలో సిట్ వివరాలు రాబట్టింది. ఇంత దారుణానికి ఎవరు పాల్పడ్డారనే అంశంలో, లడ్డూతయారీలో నెయ్యి, ముడిసరుకులు శనగపండి, యాలకులు, జీడిపప్పు, ఎండుద్రాక్ష నాణ్యత ఉన్న వాటిని ఎక్కడ నుండి దిగుమతిచేసుకున్నారనే వివరాలు సిట్ రాబట్టింది. నెయ్యినాణ్యతలేదని దీనివల్లే ఐదేళ్ళు లడ్డూలు నాణ్యతలేదని కీలకంగా పోటు వైష్ణవబ్రాహ్మణులు సమాచారం కూడా ధర్మారెడ్డిముందు వుంచారు. కొన్నిటికీ సమా ధానాలు దాటవేశారని తెలుస్తోంది. మీ హయాం లో 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొన్న సంస్థలు, సరఫరా చేసిన సంస్థలు, వారు చేసిన కల్తీ బాగోతం వివరాలను కొన్ని ఆధారాలతో చూపి సమాధానాలు రాబట్టారని తెలుస్తోంది.

ఇప్పటికే పలువురు పాత్రధారుల రిమాండ్ రిపోర్టు మేరకు ఉన్న సమాచారంతో సిట్ విచారణ చేయడం చివరకు టిటిడిలో బోర్డునే (పాలకమండలి)సుప్రీమ్ అని, బోర్డు చెప్పినట్లు చేయడం అధికారుల బాధ్యత అని సిట్‌కు పూర్వ ఇఒ ధర్మారెడ్డి సమాధానాలు ఇవ్వడంతో కొంత ఆశ్చర్యంచెందారు. అయితే ఈ కల్తీనెయ్యి వ్యవహారంపై మరికొంత సమాచారం రెండవరోజు నేడు కూడా ధర్మారెడ్డిని విచారణ చేసే అవకాశం ఉందని తెలిసింది. మరీ నేడు ఆయన నుండి ఎలాంటి సమాచారం సేకరిం చనుంది, తదుపరి చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠరేపుతోంది. ఇదే కల్తీనెయ్యి కేసులో 13వతేదీ గురువారం విచారణకు రావాలని సిట్ అధికారులు టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి నోటీసులివ్వడం సంచలనంగా మారింది. కానీ నోటీసులందుకున్న ఆయన 15వతేదీ శనివారం విచారణకు వస్తానని సమాధానమిచ్చారు.

## సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు

# ప్రత్యేక బోర్డు అవసరం: డిసిఎం పవన్ కల్యాణ్

## తిరుపతి లడ్డూను స్వీట్‌గా భావించకూడదు

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు అనేది ఉంటే కొన్ని అరాచకాలను అదుపు చేయగలమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక



గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. 'పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి' అంటూ ట్వీట్ చేశారు.

# సత్యసాయి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## 10లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా , అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి: మంత్రి అనగాని

**శ్రీసత్యసాయి జిల్లా , నవంబరు10 ప్రభాత వార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేసే విధంగా అధికారు లందరు సమన్వయంతో కృషి చేయాలని మంత్రుల కమిటీ చైర్మన్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మంత్రుల కమిటీ చైర్మన్ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ , దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి ప్రత్యేక వాహన శ్రేణిలో శాంతిభవన్ చేరుకున్నారు. శాంతిభవన్లో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, స్థానిక శాసన సభ్యురాలు పల్లెసింధూరరెడ్డి, మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీమంత్రిపల్లె రఘునాథ్ రెడ్డి, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఎండి సంపత్, ప్రత్యేక ప్రధానకార్యదర్శిలు కృష్ణ బాబు, అజయ్ జైన్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఎస్పీ సతీష్ కుమార్, డిఐజి షిమోషి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

లతో శాంతిభవన్లో శత జయంతి ఉత్సవాలపై సమీక్షించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లతో పాటు పట్టణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తున్న పనులపై ట్రస్టు ప్రతినిధులతో దాదాపు గంట సేపు చర్చించారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో అంత తిరిగి పరిశీలించారు. అనంతరం సాయి ఆరామంలో విలేకరులతో మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని కార్యక్రమాలకు ప్రధానిమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, లతోపాటు ముఖ్యమంత్రులు రాష్ట్ర గవర్నర్లు, కేంద్ర,రాష్ట్ర మంత్రులతో పాటు ఇతర దేశాలకు చెందిన ప్రతినిధులు శతజయంతి ఉత్సవాలలో పాల్గొన్న నున్నందున వారికి వసతి ఏర్పాట్లతో పాటు భద్రతను కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుండి దాదాపుగా 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేయడం జరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నవంబర్ 13 నుండి 17 వ తేదీ వరకు ప్రతిరోజు 40 వేల మంది భక్తులు పుట్టపర్తికి రానున్నట్లు ఆయన తెలిపారు. నవంబర్ 17 నుండి 23 వరకు రోజుకు లక్షల మంది భగవాన్ బాబా వారి శతజయంతి ఉత్సవాలలో పాల్గొననున్నట్లు అంచనా కలదన్నారు. 19వ తేదీ హిల్ వ్యూ స్టేడియంలో జరిగే ప్రధాని మోడీ సభలో దాదాపు రెండున్నర గంటలపాటు గడపనున్నారన్నారు.

# కర్నూల్ డీఐజీ కోయ ప్రవీణ్ వేధింపులపై డిజిపికి నోటీసు

## నెలలోగా నివేదిక పంపాలని ఆదేశాలు

**రాజంపేట, నవంబరు 11 ప్రభాతవార్త:** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, మరికొందరు పోలీసు అధికారులు తమను వేధిస్తున్నారంటూ టి. సుధా మాధురి అనే మహిళ జాతీయ ఎస్సీ కమిషన్ చేసిన ఫిర్యాదు (ఏపీ సిఆర్/బిఇ/ ఎపి/2025/314043) మేరకు సమగ్ర నివేదిక పంపాలని కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు రాష్ట్ర డిజిపికి నోటీసులు జారీ చేశారు. పోలీసులు నిర్బంధించి తమ చేత బలవంతంగా తానా మాజీ అధ్యక్షుడు వేముల సతీష్‌కు అనుకూలంగా వీడియో రికార్డు చేయించారని సుధా మాధురి ఫిర్యాదులో పేర్కొన్నారు. రాజంపేట టౌన్ సీఐ నాగార్జున, టౌన్ ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్ళు, ఓబులవారిపల్లె ట్రైనీ మహిళా ఎస్సై పై ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భర్త మీద కేసు రిజిస్టర్ అయితే తనని కూడా పోలీసులునిర్బంధించారనీ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

# తిరుమల సమాచారం

# రండయ్యా.. రండి తీస్కోండి

## కాస్త వెనక్కు వెళితే వీడియో బాగావస్తుంది

## వెలుపల మీడియాతో ధర్మారెడ్డి చిట్‌చాట్



**తిరుపతి, నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి కల్తీనెయ్యి బాగోతంలో సిట్ విచారణకు మంగళవారం ఉదయం తిరుపతి అలిపిరిలోని సిట్ తాత్కాలిక కార్యాలయానికి మాజీ టిటిడి ఇఒఏవి ధర్మారెడ్డి హాజరయ్యారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు లోపలే ఉన్న ఆయన భోజనవిరామసమయంలో సిట్ కార్యాలయం నుండి వెలుపలకు వచ్చారు. అక్కడే అప్పటివరకు నిరీక్షిస్తున్న మీడియాకెమెరామెన్‌లు ఆయనను చిత్రీకరించేందుకు ముందుకు కది లారు. అప్పటికే ఆయన కారు ఎక్కి వెళ్ళబోతే ఆయనను చుట్టుముట్టారు. అప్పుడే అక్కడే ఆయన హుందాగా కారు నుండి దిగి రాం డయ్యా..రండి తీస్కోండి. లోగోలతో మైక్‌లు ,కెమెరాలు పెట్టడంతో అయ్యా కాస్త వెనక్కి వెళ్ళండి వీడియో బాగా వస్తుంది ఇప్పుడు ఓకేనా ఇక వీడియో తీస్కోండి అయ్యా నాకేమీ ఇబ్బంది లేదు అని ధర్మారెడ్డి మీడియా ప్రతినిధులతో చెప్పారు. అక్కడ హడావిడి లేకుండా ఆయన ముందుకు కదిలారు.




# అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి

**తిరుమల, నవంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం సిఎం కార్యాలయంలో అదనపు కార్యదర్శి కార్తికేయమిశ్ర, నటుడు విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, ఎంవి నరసింహారావు ఆలయం లోనికి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# టెన్త్ పరీక్షల ఫీజుల చెల్లింపు తుది గడవు 25

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 2025- 26 విద్యా సంవ త్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపుల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డివిడుదల చేశారు. తాజా షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13 నుంచి పదో తరగతి విద్యార్థులు పరీక్షల ఫీజు చెల్లిం చవచ్చునన్నారు. రెగ్యులర్ విద్యార్థుల తోపాటు గతంలో పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు కూడా ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 25వ తేదీ వరకు ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. రూ.50 ఆలస్య రుసుముతో నవంబరు 26 నుంచి డిసెంబరు 3 వరకు ఫీజు చెల్లించడానికి అవ కాశం కల్పించారు. రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 4 నుంచి 10 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 11 నుంచి 15 వరకు ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే తాము చదువుతున్న పాఠశాలల్లోని ప్రిన్సిపల్‌లకు ఫీజు రుసుమును చెల్లించాలని పరీక్షల డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి సూచించారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు ముందుగానే ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. ఇక గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు 3 కంటే ఎక్కువ సబ్జెక్టులకు పరీక్ష రాయాలనుకుంటే రూ.125 చెల్లించాలి. ఒకటి నుంచి మూడు సబ్జెక్టుల వరకు అయితే రూ.110 చెల్లించాలి. ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ.60 చెల్లించాలి. అలాగే వయసు నిర్ధారణ రుసుము కింద రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పైన పేర్కొ న్న గడువు తేదీల్లో ఏవైనా ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటిస్తే తర్వాతి పని దినాన్ని గడువు తేదీగా పరిగణించనున్నారు. విద్యార్థులు చెల్లించిన ఫీజును అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రధాన ఉపా ధ్యాయులు పాఠశాల లాగిన్ ద్వారా చెల్లించాల న్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వరకు నిర్వ హించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వం నుంచి అనుమతి లభిస్తే త్వరలోనే టైం టేబుల్ కూడా విడుదల చేయనున్నారు.



చింతలపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

# 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం

**చింతలపూడి/ఏలూరు, నవంబర్, 11: ప్రభాతవార్త** ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చింతలపూడిలో మంగళ వారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయల విలువైన 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 48 గంటల లోగానే రైతుల ఖాతాకు నగదు జమచేశామ న్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించా మన్నారు. ఇందుకోసం 16 వేల మంది సిబ్బందిని నియ మిం చామన్నారు. ఉదయం 10 గంటలలోపు మిల్లర్ కు ధాన్యం తరలిస్తే, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము జమచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ప్రభృతులు పాల్గొన్నారు. పోతేపల్లిలో 208 కోట్ల రూపాయలతో ఏర్పా టుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌ను పనుల ను మంగళవారం ముఖ్యమంత్రి వర్చ్యు వల్‌గా శంఖుస్థాపన చేయగా, ద్వారకా తిరుమల మం డలం సిహెచ్. పోతేపల్లిలో గోద్రేజ్ ఆగ్రోవెట్ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు.

# కారుణ్య మరణానికి అనుమతించాలని ఎలా కోరుతారు?

## న్యాయవాదిపై ఏపీ హైకోర్టు అసహనం

**విజయవాడ, నవంబరు 11, పభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం రాయ పూడి గ్రామానికి చెందిన 90 ఏళ్ళ వృద్ధురాలు నెల్లూరి శేషగిరిమ్మ, ఆమె కుమార్తె వెంకాయమ్మ మనవరాలు శ్యామలల కారుణ్య మరణానికి అనుమతించాలంటూ వారి తరపున న్యాయవాది వ్యాజ్యంలో పేర్కొనడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. కోర్టులు అలాంటి అభ్యర్థనలను అనుమతించవని మీకు తెలుసుకదా? అని ప్రశ్నించింది. ఒకవేల పిటీషనర్లు ఒత్తిడి చేసి ఉంటే వ్యాజ్యం దాఖలు చేసేందుకు మీరు నిరాకరించి ఉండాల్సిందని పిటీషనర్ల తరపు న్యాయవాదిని ఉద్దేశించి వ్యా ఖ్యానించింది. ప్రచారం కోసం న్యాయస్థానాలను వేదికగా వినియోగించుకోవద్దని తేల్చి చెప్పింది.

# న్యాయసేవాధికార సంస్థ ఇసిగా జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడి(ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఈసీ)గా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ నియ మితులయ్యారు. మంగళవారం ఈ విష యాన్ని ప్రభుత్వం అధికారంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్న న్యాయమూర్తిని ఈసీగా నామినేట్ చేయడం సంప్రదాయంగా వస్తోంది.

12-11P□g7exHMNWJQE 11_12-11P□g7exHMNWJQE.qxd 12/Nov/25 12:07 AM Page 1



## దుర్గమ్మవారి ఆలయానికి

# పటిష్ట భద్రత

● 14 నుండి రూ.500 టికెట్ నిలిపివేత

● దుర్గమ్మకి కంప్యూటర్ పరికరాల విరాళం

ఇంద్రకీలాద్రి, నవంబరు 11 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకు పటిష్ఠభద్రత కల్పించే దిశగా ఇఓ చర్యలు తీసుకున్నారు. మహామండపంలో మంగళవారం భద్రతా సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. దుర్గమ్మవారిని కార్తీకమాసం చివరిరోజుల్లో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశముందని, ఈ నేపథ్యంలో నవంబర్ 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2.30 వరకు రూ.500 టికెట్ నిలిపివేస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అందరికి బంగారు వాకిలి నుండి మాత్రమే దర్శనం వుంటుందన్నారు.

### వేదోక్తంగా కార్తీకమాస పూజలు



దుర్గమ్మవారి ఆలయంలో మంగళవారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, ఛైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీక మాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ ఛైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

### కంప్యూటర్ పరికరాల విరాళం



దుర్గమ్మవారి ఆలయానికి మంగళవారం ముంబైకు చెందిన హరికృష్ణారెడ్డి,, కుటుంబ సభ్యులు రూ.3 లక్షల విలువైన కంప్యూటర్ పరికరాలను అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇచ్చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు అందించారు.

## పోక్సోకేసులో నిందితుడు అరెస్ట్

తిరుమల, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: బాలికకు మాయమాటలతో నమ్మించి లైంగికంగా ఇబ్బందిపెట్టిన నిందితుడు ఉపాధ్యాయుడుని పోక్సో కేసులో తిరుపతి పోలీసులు అరెస్ట్‌చేశారు. ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేసే జలపతిరెడ్డి అదే పాఠశాలలో చదవుతున్న బాలికను మాయమాటలతో మూడేళ్ళుగా కలసి తిరుగుతున్నాడు. కూతురు మానసిక ప్రవర్తన, ఆమెలో మార్పులు గమనించిన తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన విషయాన్ని తెలిపింది. దీంతో షాక్‌కు గురైన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం కేసు నమోదు చేశారు. నిందితుడ్ని అరెస్టు చేశారు.

### టిటిడి ఉద్యోగి పేరుతో మోసాలు

## నిందితుడు అరెస్టు

తిరుమల, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఉద్యోగి పేరుతో ఇంజనీరింగ్‌లో మజ్దూర్‌గా పనిచేసే శంకరయ్య దళారులతో కలసి భక్తులను మోసం చేశాడు. శ్రీవారి దర్శనాలు, వసతి కల్పిస్తామని, తోమాల, అర్చన సేవలు తీయిస్తానని నమ్మించాడు. యాత్రికుల నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేశాడు. పైగా తిరిగి ఇవ్వకపోగా దర్శనాలు చేయించలేదు. దీంతో భక్తులు పిర్యాదుతో పరారీలో ఉన్న శంకరయ్యను తిరుమల పోలీసులు అరెస్టుచేశారు. భక్తులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు.



క్షతగాత్రులకు మంత్రి నారాయణ పరామర్శ

నెల్లూరు, నవంబరు 11 ప్రభాతవార్త-వైద్యం: నెల్లూరు ఎన్టీఆర్ నగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు మృతిచెందగా, మరి కొంత మందికి తీవ్ర గాయాలైన సంఘటన విషాదాన్ని నెలకొల్పింది. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ హుటాహుటిన మంగళవారం విజయవాడ నుండి నెల్లూరుకు చేరుకున్నారు. నెల్లూరు లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి పరామర్శించారు. వారితో మంత్రి నారాయణ మాట్లాడి వివరాలు అడిగారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు మంత్రి సూచించారు. రోడ్డు ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందటం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించి ధైర్యం చెప్పానన్నారు.

# కార్యకర్తే అధినేత



● పార్టీలో ప్రతీ ఒక్క కార్యకర్తకూ న్యాయం జరగాలి ● అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గ్రీవెన్స్ నిర్వహించాలి ● నెలాఖరులోగా అన్ని పార్టీ, నామినేటెడ్ పదవులూ భర్తీ చేస్తాం ● ఎమ్మెల్యేలతో జోనల్ కోఆర్డినేటర్లు సమన్వయం చేసుకోవాలి ● టీడీపీ జోనల్ కోఆర్డినేటర్లకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

అమరావతి, నవంబరు 11 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అధినేతలని, వారందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ మంత్రులు, జోనల్ కోఆర్డినేటర్లదేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల్నయ ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, జోనల్ కోఆర్డినేటర్లతో నారా లోకేష్ భేటీ అయ్యారు. పార్టీకి కార్యకర్తే అధినేత అనే టీడీపీ విధానం పక్కాగా అమలు కావాలని, ఆ దిశగా ప్రతీ కార్యకర్తకు పార్టీలో ప్రాధాన్యం ఉండేలా చూడాలని జోనల్ కోఆర్డినేటర్లకు తేల్చిచెప్పారు. అధికారంలో ఉన్నామనే నిర్లక్ష్యం వద్దే వద్దని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత కసిగా పనిచేశారో, అంతకంటే ఎక్కువ పట్టుదలతో పనిచేసి కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఇంఛార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికల వ్యూహరచన చేయాలని జోనల్ కోఆర్డినేటర్లకు ఆదేశాలు ఇచ్చారు. జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట తెలుగుదేశం ఇంఛార్జ్‌ల సమన్వయం ఎంతో కీలకం అని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి వెళ్లి పార్టీ వ్యవహారాలపై జోనల్ కోఆర్డినేటర్లు సమీక్షించాలని సూచించారు. ఎమ్మెల్యేలకు, కార్యకర్తలకు సమన్వయం పెంచే బాధ్యత జోనల్ కోఆర్డినేటర్లదేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా గ్రీవెన్స్ నిర్వహించి, అర్జీలు తీసుకుని వారి స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. వైసీపీ ఐదేళ్లలో పెట్టిన అక్రమ కేసులపై సమీక్షించి చట్టపరంగా పరిష్కరిద్దామన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తామని లోకేష్ చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్లు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి నియోజకవర్గాలలో క్లస్టర్, బూత్, కుటుంబ సాధికారసారథులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు పెన్షన్ల పంపిణీ, గ్రీవెన్స్, క్యాడర్ మీటింగ్స్‌లో తప్పనిసరిగా పాల్గొనే విధంగా చూడాలన్నారు. వీటన్నింటిపైనా జోనల్ బాధ్యులు ఇచ్చిన నివేదికలుఅధి ష్టానం సమీక్షిస్తుందని తెలిపారు. ప్రమాద బీమా చెక్కులు తగిన సమయంలోనే బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని కోరారు. పార్టీ డైరెక్షన్‌లోనే ప్రతి నాయకుడు పనిచేసే విధంగా చూడాలన్నారు. జోనల్ కోఆర్డినేటర్‌లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర, దామచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెల మూడి రవీంద్ర, వేపాడ చిరంజీవిరావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## ఎపికి అదనపు నిధులు కేటాయించండి



ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీడీఎంసీ స్కీం కింద నిధులివ్వండి


కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీడీఎంసీ స్కీం కింద ఆంధ్రప్రదేశ్‌కి అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాదాపు గంటపాటు వీరి సమావేశమైయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్ తదితర అంశాలపై వీరిరువురు చర్చించారు. మొంథా తుపాన్ వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రి చౌహాన్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఇక మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సహకారించాలని చౌహాన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. 2024-25, 2025- 26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.695 కోట్లు ఇవ్వాలని ఆయనను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి రైతులకు ఇచ్చిన మద్దతు ధరలో కేంద్ర ప్రభుత్వ వాటాను సైతం విడుదల చేయాలన్నారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వ వాటా కింద ఇవ్వాల్సిన రూ.100 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. గుంటూరు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. అమరావతిలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాభివృద్ధికి కేంద్ర పరంగా అండగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో ఆధునీక విధానంలో వ్యవసాయసాగుకు అనుగుణంగా అన్ని రాయితీలు, వాటర్ షెడ్ పథకాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం దిశకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఏపీలో పెద్ద ఆర్థిక వనరుగా వ్యవసాయం ఉందన్నారు. నూతన ప్రత్యామ్నాయం పంటల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు కేంద్రం సహకరించాలని కోరారు. ఒక విజన్‌తో చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న కృషిని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అంటూ చంద్రబాబును అభినందించారు.

## విస్తుగొలుపుతున్న పరకామణి చోరీ కేసు

● సిఐడికి దిమ్మతిరుగుతున్న అవినీతి బాగోతం ● చెన్నైలో రవికుమార్ ఆస్తులపై ఫోకస్





తిరుమల, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడు కొండలస్వామికి భక్తులు సమర్పించే కానుకలు పరకామణి లెక్కింపులో విదేశీ కరెన్సీ, నోట్లను చోరీ చేసిన కేసు సిఐడిని విస్తుగొలిపిస్తోంది. నిందితుడైన రవికుమార్ పరకామణి భవనంలో పర్యవేక్షణ చేసే డిప్యూటీ ఇఓ, సూపరింటెండెంట్, విజిలెన్స్ విభాగం అధికారులను మభ్యపెట్టి పెద్దజీయంగార్ అండతో ఆడిందే ఆట చేసిందే చోరీ అన్నట్లు ఎవరినీ లెక్కచేయ నితనంగా వ్యవహరించాడనేది సిఐడి అధికారులు తెలుసుకున్న విషయాలు. ఈ విషయాలతో ఎంత కాలంగా పరకామణిలో చోరీ చేస్తున్నాడనేది మాత్రం ఆరా తీస్తున్నారు. తిరుమలలో 2022 ఆగస్టు వరకు హుండీ కానుకల లెక్కింపు శ్రీవారి ఆలయంలోపల జరిగేది. అక్కడ ఏం జరుగుతోందనేది మరింత నిశితంగా కనిపెట్టేవారే లేకపోయారనేది అందిన సమాచారం. అదేగాక టిటిడి ఉద్యోగులు, శ్రీవారి పరకామణిసేవకులు ఆలయంలోపల పరకామణిలో లెక్కించి ఆ తరువాత మహాద్వారం గేట్‌నుండి వెలుపలకు వెళ్ళేవారు. సేవకులు కూడా బయోమెట్రిక్ ప్రవేశంలో ఆలయంలోపలకు చేరుకునేవారు. పైగా కొంత ఇరుకుగా ఉండే ఆలయంలో పరకామణి కేంద్రాన్ని 2022లో విశాలమైన వంద కోట్లు రూపాయలుపైగా దాత సహకారంతో నిర్మించిన భవనంలోకి ఆలయం వెలుపలకు మార్చారు. పరకామణి భవనం మార్చిన తరువాత అక్కడ నాణేల, కరెన్సీనోట్లు లెక్కింపు స్పష్టంగా తెలిసేలా సిసికెమెరాలు రికార్డు జరుగుతుంది. రోజువారీ దినచర్యల్లో భాగంగా పరకామణిలో గుమస్తా సివి రవికుమార్ కూడా 2023 ఏప్రిల్‌లో విధులు ముగించుకుని తన పంచకు కుట్టించుకున్న రహస్య అరలాంటి జేబుల్లో విదేశీ కరెన్సీని దాచుకుని తనిఖీలు లేకుండా బయటకు వచ్చేసేవాడనేది సిఐడి రాబట్టిన కీలక సమాచారం. ఇలా ఎంతకాలంగా కొన్ని వందల కోట్ల రూపాయలు చోరీచేసి ఆ సొమ్ముతో స్థిరాస్థులు, భవనాలు నిర్మించాడనేది కీలకంగా అందిన విషయాలు. అయితే 2023 ఏప్రిల్‌లో జరిగిన చోరీ కేసులో మాత్రమే విజిలెన్స్ ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్ పట్టుకోవడం జరిగింది. తదనంతరం పరిణామాలతో ఇప్పుడు ఈ కేసులో హైకోర్టు ఆదేశాలతో సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో విచారణ సాగుతోంది. విచారణలో ఐదు టీమ్‌లు క్షేత్రస్థాయిలో విషయాలు సేకరించడం, దాని ఆధారంగా శ్రీవారి కానుకగా టిటిడికి ఇచ్చిన 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను నేరస్తుడి నుండి అందించినా, వాటి విలువ మార్కెట్లో 40కోట్లు చేస్తుందని సిఐడి డిజి అయ్యన్నార్ మీడియాకు వెల్లడించడం తెలిసిందే. అయితే తిరుపతి, చెన్నై, కర్నాటక, హైదరాబాద్‌లో రవికుమార్ ఆస్తులు లెక్కించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ కేసును రాజీచేసి అరెస్టు కాకుండా తప్పించిన గత టిటిడి బోర్డు పెద్దలు, పోలీసు అధికారులకు చర్యలు తప్పవనే భయం కలుగుతోంది. నిందితుడు రవి కుమార్‌కు సహకరించి వెన్నంటి ఉండి సూత్రధారులుగా సహకరించిన వారిని విచారణ చేసే దిశగా వేగవంతం చేస్తున్నారు. రవికుమార్ విషయంలో సహకరించిన గత విజిలెన్స్, గత టిటిడి పెద్దలు, గత పోలీస్ అధికారుల పాత్రను తేల్చనున్నారు. తదుపరి డిసెంబర్ 2 తరువాత అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందనేది తెలుస్తోంది.

## బీహార్‌లో రికార్డు పోలింగ్ 68.76 శాతం

కిషన్‌గంజ్‌లో అత్యధికంగా 76 శాతం నమోదు

చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం

8 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ముగిసిన పోలింగ్

14న బీహార్‌తోపాటు ఉపఎన్నికల ఓట్ల లెక్కింపు




న్యూఢిల్లీ/పాట్నా, నవంబరు 11: బీహార్‌లో రికార్డు స్థాయిలో 68.76శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రంలో ఏ అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటి వరకు నమోదైన అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడమే కాకుండా మొత్తం ప్రక్రియ పూర్తయిన తర్వాత తుది పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశముందని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. రెండో దశ జరిగిన 20 జిల్లాలో కనీసం నాలుగు జిల్లాల్లో 70శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. కిషన్‌గంజ్ 76.26శాతం, కతిహార్ 75.23శాతం, పూర్ణియా 73.79శాతం, సుపాల్ 70.69శాతం నమోదైంది. మొదటి దశలోనూ అత్యధికంగా పోలింగ్ 64.46 శాతం నమోదైన విషయం తెలిసిందే. ఇది 2020లో నమోదైన 62.57శాతం కంటే 2.09శాతం ఎక్కువ. ఇది మొత్తంగా బీహార్‌లో రెండో దశ పోలింగ్ చెదురుముదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతం గా ముగిసింది. పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సాతామర్హి, మధుబాని, సుపాల్, అరారియా, కిషన్‌గంజ్, గయా తదితర జిల్లాలోని కొన్ని చోట్ల బిజెపి, ఆర్‌జెడి కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జెడియు అభ్యర్థి వాహనంపై ఆర్‌జెడి పార్టీ శ్రేణులు రాళ్లు రువ్వారు. దొంగ ఓట్లు వేస్తున్నారంటూ కాంగ్రెస్- బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదాలు చెలరేగగా, పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇక దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ స్థానాలకు మంగళశారం జరిగిన పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జమ్మూకాశ్మీర్ లోని బుద్గామ్‌లో 48శాతం పోలింగ్ నమోదు కాగా, నగ్రోటాలో 72శాతం నమోదైంది. రాజస్థాన్ లోని అంటా నియోజకవర్గంలో అత్యధికంగా 79.32శాతం పోలింగ్ నమోదైంది. ఒడిశాలోని నుపాడలో 75.39 శాతం, మిజోరంలోని డంపాలో 75.15 శాతం, జార్ఖండ్‌లోని ఘటశీల్‌లో 73.88 శాతం, పంజాబ్‌లోని టర్న్‌టరన్‌లో 60.95 శాతం, తెలంగాణలోని జూబ్లీహిల్స్‌లో 47 శాతం పోలింగ్ నమోదైంది. బీహార్‌తోపాటు 8 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరుగనుంది.

## 39లక్షల మందికి కేన్సర్ స్క్రీనింగ్

మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



సచివాలయం, నవంబరు 11 ప్రభాత వార్త: క్యాన్సర్ వా ్యధులను ప్రాథమిక దశలోనే గురి ్తంచేందుకు చేపట్టిన అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, నివారణ కార్యక్రమం 4.0 ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రంలో 39లక్షల మందికి స్క్రీ నింగ్ పరీక్షలు చేసి నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. మహిళలకు నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు జరుగు తున్నాయి. మగవారికి నోటి క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు జరిగాయి. పరీక్షలు చేయించుకున్న వారిలో బ్రెస్ట్ క్యాన్సర్ 9,963మంది, సర్వైకల్ క్యాన్సర్ 22,861 మంది మహిళలు అనుమానిత లక్షణాలు కలిగినవారు ఉన్నారు. నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు కలిగినవారు 26,639మంది ఉన్నారు. వీరిని మరో మారు ఆయా ప్రాంతాల పిహెచ్‌సి వైద్యులు పరీక్షలు చేసిన తర్వాత అవసరమైన వారిని ఆయా జిల్లాల్లోని బోధనాసుపత్రులకు పంపుతున్నారు. అక్కడి అంకాలజిస్టులు మరోమారు క్యాన్సర్ అనుమానిత కేసులను పరిశీలించిన అనంతరం వ్యాధి నిరా ్ధరణ చేస్తారు. తదనుగుణంగా చికిత్స మొదలవుతుంది. ఈ చికిత్స నిమిత్తం బోధనాసుపత్రుల్లో ప్రత్యేకంగా 222 నెంబర్‌తో ఓపి రూమ్ కేటాయించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.



## బ్లడ్‌టెస్ట్‌తో కేన్సర్ గుర్తింపు

శాస్త్రవేత్తల అధ్యయనంలో అద్భుత ఫలితాలు

న్యూఢిల్లీ, నవంబరు 11: క్యాన్సర్ మహమ్మారి ప్రపంచాన్ని భయపెడుతున్న తరుణంలో వైద్య రంగంలో ముఖ్యమైన పరిశోధనలు వెల్లడి అయ్యాయి. లక్షణాలు బయటపడక ముందే, కేవలం ఒక సాధారణ రక్త పరీక్ష ద్వారా అనేక రకాల క్యాన్సర్లను గుర్తించే సరికొత్త విధానం అందుబాటులోకి రాబోతోంది. ఈ లిక్విడ్ బయాప్సీ పరీక్ష ద్వారా, వ్యాధి ముదిరిపోయి నాలుగో దశకు చేరే కేసులను గణనీయంగా తగ్గించవచ్చని ఓ అధ్యయనం వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ప్రకారం, ఒక్క 2020 లోనే క్యాన్సర్ వల్ల కోటి మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రొమ్ము, గర్భాశయ, పెద్దప్రేగు వంటి కొన్ని క్యాన్సర్లకు మాత్రమే ప్రామాణిక స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. దీంతో 70 శాతానికి పైగా కొత్త క్యాన్సర్ కేసులు, లక్షణాలు ముదిరిన తర్వాతే బయటపడుతున్నాయి. దీనివల్ల చికిత్స కష్టమవడమే కాకుండా, ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోంది. అయితే, ఒకే రక్త నమూనాతో పదుల సంఖ్యలో క్యాన్సర్లను గుర్తించే మల్టీక్యాన్సర్ ఎర్లీ డిటెక్షన్ టెస్టులు ఈ పరిస్థితిని మార్చగలవని పరిశోధకులు చెబుతున్నారు. అమెరికన్ క్యాన్సర్ సొసైటీకి చెందిన క్యాన్సర్ అనే ప్రముఖ జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి. 'క్యాన్సర్‌గార్డ్' అనే టెస్టును ఉపయోగించి ఈ పరిశోధన చేశారు. అమెరికాలోని 50 లక్షల మంది ప్రజల 10 సంవత్సరాల డేటాను తీసుకుని, వారికి ఏటా ఈ రక్త పరీక్ష చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో సిమ్యులేషన్ ద్వారా అంచనా వేశారు.



ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు ధన్యవాదాలు తెలుపుతున్న శ్రీరామ

## దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటి సంచాలకుని మనబోతుల శ్రీరామ

రాష్ట్రంలో వివిధ సంస్థలకు డైరెక్టర్ల నియామకం

విజయవాడ, నవంబరు 11 ప్రభాతవార్త ప్రతినిధి: దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటీ సంచాలకుని మనబోతుల శ్రీరామ నియమితులయ్యారు. మనబోతుల శ్రీరామ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సమయం నుంచి ఆ పార్టీలో ఉన్నారు. పలు పదవులు నిర్వహించారు. ఆయనను ప్రభుత్వం దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటీ సంచాలకునిగా నియమించింది. నందిగామకు చెందిన మనబోతుల శ్రీరామ ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతులు తెలిపారు. ఇక ప్రభుత్వం పలు కార్పొరేషన్లు, బోర్డులకు 122 మంది డైరెక్టర్లను నియమించింది. ఈ మేరకు జాబితా విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, భారతీయ జనతా పార్టీ నేతలకు ఇందులో ప్రాధాన్యత నిచ్చింది. ఏపీ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డుకు 13 మంది, లేబర్ వెల్ఫేర్ బోర్డుకు 11 మంది, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్‌కు 15, కళింగ కోమటి/ కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు 15, దాసరి సంక్షేమ అభివృద్ధి సొసైటీకి 15, ముదలియార్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు 15 మందితో పాటు మరికొన్ని సంస్థల్లో డైరెక్టర్లను నియమించింది.

### బెట్టింగ్ యాప్‌ల కేసు

## సిఐడి విచారణకు విజయ్ దేవరకొండ



హైదరాబాద్, నవంబరు 11, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా అనేక మందిని బలిగొన్న బెట్టింగ్ యాప్‌ల అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర నేర పరిశోధనా విభాగం సిఐడి తొలిసారిగా విచారణ చేబట్టింది. గత మార్చి నెల 31వ తేదీన బెట్టింగ్ యాప్‌లపై లోతుగా విచారణకు సిట్ ఏర్పాటవడం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి పంజాగుట్టతో పాటు మియాపూర్ పోలీసు స్టేషన్‌లలో సినీ తారలతో పాటు టివి నటులు, యాంకర్లపై కేసు లుండడం తెలిసిందే. వీరితో పాటు యాప్‌ల యజమానులపైనా కేసులు నమోదు చేయడం తెలిసిందే. కాగా కేసులు నమోదైన యాంకర్లు, నటులలో కొందరు విచారణకు హాజరు కాగా మరికొందరు సమయం కోరారు. బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించి సిట్ తన విచారణను 90 రోజుల్లో పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికను అందించాల్సి వుంటుం దని సర్కారు అప్పట్లో ఆదేశించగా దీనికి సంబంధించి ఇప్పటికీ విచారణ ఇంకా సాగుతూనే వుంది. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా నెలన్నర క్రి తం సోదాలు చేబట్టిన సిఐడి కొన్ని ఆధారాలను సేకరించింది. కొందరికి నోటీసులు ఇచ్చింది. ఇదే క్రమంలో మంగళవారం నాడు సినీ నటుడు వి జయ్ దేవరకొండను గంటన్నర పాటు సిఐడి ఆర్థిక నేరాల విభాగం అధికారులు విచారించారు. విజయ్ దేవరకొండతో పాటు మరో నటుడు ప్రకాష్ రాజ్ కూడా హాజరు కావాల్సి వుండగా ఆయన వ్యక్తిగత పనుల కారణంగా రాలేదు. విచారణ సందర్భంగా విజయ్ దేవర కొండ తాను ప్రమోట్ చేసిన యాప్‌లు చట్టబద్ధమైనవేనని సిఐడి అధికారులకు చెప్పినట్లు తెలిసిది. ఇందులో కొన్ని యాప్‌లు తెలంగాణలో ఓపెన్ అవవని చెప్పినట్లు తెలిసింది. విజయ్ దేవరకొండ వాంగ్మూలం తీసుకున్న తరువాత అవసరం అయితే మరోసారి రావాలని సిఐడి అధికారులు అతన్ని కోరినట్లు తెలిసింది. కాగా ఈ యాప్‌లపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారిస్తుండడం విదితమే. ఇందులో భాగంగా విజయ్ దేవరకొండతోపాటు ప్రకాష్ రాజ్, రానా దగ్గుపాటి తదితరులను ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు

## సినీనిర్మాత బెల్లంకొండ సురేష్‌పై కేసు నమోదు

హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), నవంబరు 11, ప్రభాతవార్త: సినీనిర్మాత బెల్లంకొండ సురేష్‌పై కేసు నమోదైంది. ఫిల్మ్ నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిల్మ్ నగర్ రోడ్ నంబర్ 7లో ఉన్న ఒక ఇంటిని బెల్లంకొండ సురేష్ అక్రమంగా ఆక్రమించారంటూ శివప్రసాద్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను కొంతకాలంగా బంధువుల వద్ద ఉంటున్నానని, ఈ సమయంలో బెల్లంకొండ సురేష్ అనుచరులు ఇంటితాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించారన్నారు. ఇంటిలోని సామగ్రిని, గోడలను ధ్వంసం చేశారు. ఆయన తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఈ విషయాన్ని గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై మాట్లాడ టానికి వెళ్లిన తమ సిబ్బందిని బెల్లంకొండ సురేష్ బెదరించారంటూ శివ ప్రసాద్ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

12-11pg10 12 ONG_12-11pg10.qxd 11/Nov/25 9:58 PM Page 1



## ప్రపంచ ఛాంపియన్‌షిప్..
# తోమర్ ప్రపంచ రికార్డు



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు 2025, పురుషుల పరుగు ఈవెంట్‌లో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ప్రపంచ రికార్డును సమం చేశాడు. అలాగే పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఫైనల్‌కు నీరజ్ కుమార్ అర్హత సాధించాడు. ఈజిప్టు లోని కైరోలో మంగళవారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో భారతదేశానికి చెందిన ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్ ఫైనల్స్‌కు చేరడమే కాకుండా ప్రపంచ రికార్డు సృష్టించాడు. తోమర్ మొత్తం 597 పాయింట్లు సాధించి అర్హత రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు, రెండుసార్లు ఒలింపియన్ అయిన 24 ఏళ్ల తోమర్ ప్రారంభం నుండే మంచి ప్రతిభ కనబరిచాడు. అతను ప్రోన్ పొజిషన్‌లో 200 పరుగులకు 400 పరుగులు సాధించాడు. ప్రపంచ రికార్డు సాధించే దిశగా తోమర్ కొంచెం తడబడ్డాడు. కానీ రెండు స్టాండింగ్ సిరీస్‌లలో వరుసగా 98 మరియు 99 పరుగులు చేసి ప్రపంచ రికార్డును సమం చేశాడు. ఇక ఈ ఈవెంట్‌లో పోటీ పడిన మరో భారతీయుడు నీరజ్ కుమార్ కూడా ఫైనల్‌కు అర్హత సాధించాడు. అతను మొత్తం 592 పాయింట్లు సాధించి ఐదవ స్థానంలో నిలిచాడు. తరువాత రోజు, ఇటీవల ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన సామ్రాట్ రాణా ఈషా సింగ్‌తో కలిసి మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. ఈ ఈవెంట్‌లో సురుచి సింగ్ మరియు శ్రవణ్ కుమార్ రెండవ భారతీయ జంటగా ఏర్పడనున్నారు.




# కార్టింగ్ ఛాంపియన్‌గా అర్షి

**న్యూఢిల్లీ:** భారతదేశపు తొలి మహిళా జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌గా 9 ఏళ్ల అర్షి గుప్తా నిలిచింది. మైక్రోమాక్స్ విభాగంలో అర్షి గుప్తా టైటిల్‌ను గెలుచుకుంది. ఎమ్ఇసిఒ-ఎఫ్ఎమ్ఎస్‌సిఐ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో అర్షి జాతీయ కార్టింగ్ ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న తొలి మహిళా రేసర్ గా రికార్డు నమోదు చేసింది. మైక్రో మాక్స్‌లో జరిగిన ప్రీఫైనల్స్, ఫైనల్స్‌లో గుప్తా అద్భుతమైన ప్రదర్శన చేసింది. ఆమె ఈ విభాగంలో జాతీయ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడానికి తగినన్ని పాయింట్లను సంపాదించిపెట్టింది. ప్రీఫైనల్స్‌ను గెలవడానికి ఆమె మిడ్‌గ్రిడ్ నుండి పోరాడినప్పటికీ, అద్భుతమైన ఆరంభంతో రాకెట్‌తో దూసుకెళ్లి కమాండింగ్ విజయాన్ని సాధించిన తర్వాత ఆమె పోల్ నుండి ఫైనల్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 21 ఏళ్ల రోటాక్స్ మాక్స్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో జాతీయ టైటిల్ గెలుచుకున్న తొలి మహిళా పోటీదారుగా గుప్తా మరో రికార్డును బద్దలు కొట్టింది. జాతీయ ఛాంపియన్‌షిప్ ఫైనల్ స్టాండింగ్స్‌లో సీనియర్ మ్యాక్స్ ఇషాన్ మాదేష్ (బెంగళూరు, పెరెగ్రైన్ రేసింగ్). జట్టు ఛాంపియన్లు పెరెగ్రైన్ రేసింగ్. ఉత్తమ రూకీ గాబ్రియేల్ ఇరిగరే బౌర్ (జైపూర్, పెరెగ్రైన్ రేసింగ్) జూనియర్ మ్యాక్స్ ఎషాంత్ వెంగటేసన్ (చెన్నై, ఎంఎస్‌పోర్ట్స్). జట్టు ఛాంపియన్లుగా ఎంఎస్‌పోర్ట్స్, ఉత్తమ రూకీ అర్మాన్ ధావన్ (ఢిల్లీ, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) మినీ మ్యాక్స్: రివాన్ దేవ్ ప్రీతం (చెన్నై, ఎంఎస్‌పోర్ట్స్). టీమ్ ఛాంపియన్స్ ఎంఎస్‌పోర్ట్స్, ఉత్తమ రూకీ యస్విన్‌రామ్ రాజమాణికం (చెన్నై, మొమెంటం మోటార్‌స్పోర్ట్స్) మైక్రో మాక్స్ అర్షి గుప్తా (ఫరీదాబాద్, లీప్‌ఫ్రాగ్ రేసింగ్) నిలిచారు.

## ఎయిర్ పిస్టల్‌లో వరల్డ్
# ఛాంపియన్‌గా రాణా



### స్వర్ణంతో తొలి భారతీయునిగా రికార్డు

**న్యూఢిల్లీ:** భారతదేశపు మొట్టమొదటి వ్యక్తిగత ఎయిర్ పిస్టల్ ప్రపంచ ఛాంపియన్‌గా సామ్రాట్ రాణా నిలిచాడు. ఈజిప్టులోని కారియోల్‌లో జరిగిన 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న తొలి భారతీయుడిగా సామ్రాట్ రాణా చరిత్ర పుస్తకాల్లో తన పేరు లిఖించుకున్నాడు. కాంస్య పతక స్థానానికి నెట్టబడిన తర్వాత తన చివరి ఆరు షాట్లలో అతను రెండు 10.9 సెకన్లు కొట్టాడు. చైనాకు చెందిన హు కైని అధిగమించి బంగారు పతకం సాధించడానికి 10.3 లేదా అంతకంటే ఎక్కువ సమయం అవసరమైనప్పుడు అతను తన చివరి షాట్‌లో అనూహ్యంగా 10.6 అద్భుతమైన షాట్ కొట్టాడు. కాగా మూడు సంవత్సరాల క్రితం 2022లో ఈజిప్టులోని కైరోలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సామ్రాట్ రెండు స్వర్ణాలు, పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు మరియు మిక్స్‌డ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పతకాలను గెలుచుకోవడం ద్వారా అతను అతిపెద్ద బ్రేక్ త్రూ సాధించాడు. 2025 ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్, సీనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో సామ్రాట్ అరంగేట్రం చేయగా, సీనియర్ స్థాయిలో అతని మొదటి అంతర్జాతీయ పతకం కావడం విశేషం.

# 'ఆరు' కోసం ముగ్గురి పోటీ








## దక్షిణాఫ్రికాతో టెస్టుకు టీమిండియా సిద్ధం

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో తలపడేందుకు టీమిండియా సిద్ధమవుతోంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఈ నెల 14వ తేదీ నుండి దక్షిణాఫ్రికాతో ప్రారంభం కానున్న తొలి టెస్టుకు టీమ్ ఇండియా తుది జట్టు ఎంపిక జరుగుతోంది. టీమ్‌లో చాలా మంది స్థానాలు దాదాపు ఖరారైనా, ఆరో స్థానం (నం.6) కోసం ముగ్గురు కీలక ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ మధ్య ట్రయాంగిల్ పోటీ నడుస్తోంది. రిషబ్ పంత్ వికెట్ కీపర్‌గా తిరిగి జట్టులోకి రావడంతో, బ్యాటింగ్ డెప్త్, ఆల్‌రౌండర్ల విషయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ధ్రువ్ జురెల్ ప్రస్తుతం అత్యద్భుతమైన ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌గా ఉన్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికాఏ పై జరిగిన అనధికారిక టెస్టుల్లో వరుసగా 2 సెంచరీలు (132, 127) నమోదు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. గతంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో కూడా అతను సెంచరీ సాధించాడు. చివరి 8 ఫస్ట్‌క్లాస్ ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. రిషబ్ తిరిగి రావడంతో, జురెల్ వికెట్ కీపర్‌గా కాకుండా స్పెషలిస్ట్ బ్యాటర్‌గా నం.6 స్థానంలో ఆడాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం. ఇక నితీష్ కుమార్ ఒక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్. ఇది బౌలింగ్ విభాగంలో ఒక అదనపు సీమర్‌ను (మూడవ సీమర్) ఆడించాలనుకుంటే జట్టుకు ఉపయోగపడుతుంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలించే అవకాశం ఉన్నప్పటికీ, ఎక్కువగా స్పిన్నర్లకే ప్రాధాన్యత ఇస్తారు. అందుకే, నితీష్ బౌలింగ్ నైపుణ్యం అంతగా అవసరం ఉండకపోవచ్చునని, కేవలం బ్యాటింగ్ ఫామ్ పరంగా జురెల్ మెరుగని సెలక్టర్లు ఆలోచనలో ఉన్నారు. అతను బ్యాటింగ్‌లో కూడా రాణించగలడు. ఇక అక్షర్ పటేల్ నిలకడైన ఎడమచేతి వాటం స్పిన్ బౌలర్. అవసరమైనప్పుడు లోయర్‌ఆర్డర్‌లో ముఖ్యమైన పరుగులు చేయగల సమర్థుడు. భారత పిచ్‌లపై రవీంద్ర జడేజాతో పాటు, అదనపు స్పిన్నర్ అవసరమైతే అక్షర్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత జట్టులో జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ వంటి స్పిన్ ఆల్‌రౌండర్, స్పెషలిస్ట్ స్పిన్నర్లు అందుబాటులో ఉండటంతో, కేవలం ఒకే స్పిన్నర్‌కు (జడేజా) ప్రాధాన్యత ఇచ్చి, ఆరో స్థానంలో బ్యాటింగ్ బలాన్ని పెంచడానికి (జురెల్‌ను) తీసుకోవచ్చు. దీంతో అక్షర్‌కు ఈ టెస్ట్‌లో చోటు దక్కడం కష్టంగా మారవచ్చు.



## ఆర్చరీ ఛాంపియన్‌షిప్
# సెమీఫైనల్‌కు దీపిక
### ఫైనల్‌కు కాంపౌండ్ టీం

**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2025లో మహిళల రికర్వ్ విభాగంలో దీపికా కుమారి సెమీఫైనల్‌కు చేరుకుంది. అలాగే భారత పురుషుల కాంపౌండ్ జట్టు కూడా ఫైనల్‌కు చేరుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో మంగళవారం జరిగిన మహిళల రికర్వ్ సెమీఫైనల్స్‌లో ముగ్గురు భారతీయులు విజయం సాధించడంతో, క్వార్టర్ ఫైనల్స్‌లో దీపిక 7-3 తేడాతో దక్షిణ కొరియాకు చెందిన లీ గహ్యున్‌ను ఓడించింది. ఇరాన్‌కు చెందిన రేహానే జారేపై 7-1 తేడాతో విజయం సాధించిన సంగీత, దీపికతో పాటు దక్షిణ కొరియాకు చెందిన జాంగ్ మిన్హీపై 6-4 తేడాతో విజయం సాధించిన అంకితా భకత్ కూడా సెమీఫైనల్లో చేరింది. ఈ మూడు విజయాలతో మహిళల రికర్వ్ విభాగంలో భారత్‌కు కనీసం రెండు పతకాలు ఖాయం అయ్యాయి. మరోవైపు మహిళల కాంపౌండ్ ఆర్చరీలో అనుభవజ్ఞులైన జ్యోతి సురేఖ వెన్నం, ప్రితికా ప్రదీప్ కూడా సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. క్వార్టర్స్‌లో జ్యోతి 147-145తో దక్షిణ కొరియాకు చెందిన ఓ యూహ్యున్‌ను ఓడించగా, ప్రితిక 148-146తో చికితా తనిపర్తిని ఓడించింది. ఇక పురుషుల విభాగంలో ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. ధీరజ్ షూట్‌ఆఫ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అమిర్ఖోన్ సాడికోవ్‌ను ఓడించాడు. మరోవైపు, రాహుల్ చైనీస్ తైపీకి చెందిన లిన్ జిహ్‌సియాంగ్‌ను 6-2 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. కాగా జాదవ్, ఫుగే, అభిషేక్ వర్మలతో కూడిన భారత పురుషుల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్స్‌లో రెండు జట్లు 235-235తో సమంగా నిలిచిన తర్వాత, ఈ త్రయం షూట్‌ఆఫ్‌లో థాయిలాండ్‌ను ఓడించింది.

వాణిజ్యం

# ఈక్విటీ ఫండ్స్ టర్నోవర్
# రూ. 79.87 లక్షలకోట్లు




**ముంబయి, నవంబరు 11:** ఈక్విటీ రంగంలోకి మ్యూచువల్‌ఫండ్స్ పెట్టుబడులు రాక క్రమేపీ పెరుగుతుండటంతోమొత్తం ఫండ్ సంస్థల నిర్వహణ ఆస్తులు 79.87 లక్షలకోట్ల రూపాయలుగా తేలింది. అంతకుముందునెలలో 75.61 లక్షలకోట్లనుంచి కొంతమేర వృద్ధిని నమోదుచేసింది. ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్వెస్టర్లు పెట్టుబడులకు కొంత వెనుకంజవేసారు. అయితే నికరంగా ఇన్‌ఫ్లోస్ కూడా 19శాతం క్షీణించి 24,690 కోట్లు వచ్చాయి. అదే సెప్టెంబరులో 30,422 కోట్లవరకూ ఉన్నాయి. మొత్తం ఈక్విటీ ఫండ్స్ ఆస్తుల నిర్వహణ 33.7 లక్షలకోట్ల నుంచి 35.16 లక్షలకోట్లకు పెరిగాయని ఆంఫీ వెల్లడించింది. అలాగే సిప్ పరంగా కూడా ఇన్‌ఫ్లోలు కొత్త గరిష్టాలను తాకాయి. 29,361 కోట్లనుంచి 29,529 కోట్లకు పెరిగాయి. దీనితో సిప్ నిర్వహణ ఆస్తులు ఆంఫీ సంస్థల పరంగా చూస్తే 20.3శాతం ఫండ్స్‌లో వాటాగా మొత్తం 16.25 లక్షలకోట్లుగా ఉన్నాయి. అలాగే ఫండ్స్ నిలిపివేత నిష్పత్తికూడా 76.3 నుంచి మెరుగుపడి 75శాతానికిచేరింది. 2024తో పోలిస్తే 50 నుంచి 60శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే సిప్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ల రద్దుకూడా క్రమేపీ తగ్గుతోంది. 2025 తొలినాళ్లలో ఈ నిష్పత్తి భారీగాపెరిగింది. 109నుంచి ఏప్రిల్‌లో ఏకంగా 296శాతానికి చేరుకుంది. అలాగఏ సిప్ ఖాతాలు కూడా 9.73 కోట్లనుంచి 9.88 కోట్లకు పెరిగాయి. నికరంగా 60 లక్షల ఖాతాలు వచ్చిచేరాయి. అయితే మూసివేసిన ఖాతాలు కూడా 45 లక్షలవరకూ ఉన్నాయి.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన నిల్వప్రాజెక్టు!
## వచ్చే యేడాదికల్లా ప్రారంభించేందుకు ఆదానిగ్రూప్ కసరత్తు




**ముంబయి, నవంబరు 11:** ఆదానిగ్రూప్ బ్యాటరీ ఇంధననిల్వ వ్యవస్థల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. బెస్‌గా పిలుచుకునే ఈ వ్యవస్థ మార్కెట్ 1126 మెగావాట్ల నుంచి 3530 మెగావాట్ల వరకూ ఉంటుంది. 2026 మార్చికల్లా ఈప్రాజెక్టుపూర్తి అవుతుందని 700కిపైగా బెస్ కంటైనర్లలో ఈ నిల్వసామర్థ్యం ఉంటుందని వెల్లడించింది. ఇంధన నిల్వ కేంద్రంగా అతిపెద్ద యూనిట్ భారత్ పారిశ్రామిక చరిత్రలో ఇదే మొదటిది అవుతుందని వెల్లడించింది. 3530 మెగావాట్ల నిల్వసామర్థ్యంతో తమ ప్రాజెక్టు వస్తుందన్నారు. అలాగే 1126 మెగావాట్లు మూడు గంటలకోసం విడుదలచేయగలదని కూడా వెల్లడించింది. పునరుత్పత్తి ఇంధన విభాగానికి ఈ నిల్వ కేంద్రాలు కీలకంగా మారతాయి. విదేశీ పరిజ్ఞానంపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానంతోనే ఈ ఇంధన ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని అన్నారు.

ఈప్రాజెక్టుతో ఆదానిగ్రూపు ప్రపంచంలోనే అత్యంత భారీఇంధన సామర్థ్యం ఉన్న గ్రూప్‌గా నమోదవుతుంది. ఖవ్‌డా ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఈ బెస్ ప్రాజెక్టు అతిపెద్ద పునరుత్పత్తి ఇంధన కాంప్లెక్స్‌గా నిలుస్తుంది. లిథియం ఇయాన్ బ్యాటరీ వ్యవస్థలతో లివేరేజి ఉంటుంది. అధునాతన ఇంధన నిర్వహణ టెక్నాలజీతో వీటిని నిర్వహిస్తారు. ఈ ఫ్లాగ్‌షిక్ ప్రాజెక్టుతోపాటు ఆదానిగ్రూప్ మరో 15 గిగావాట్ల బెస్ కెపాసిటని 2027 మార్చినాటికి మెరుగు పరుచుకుంటుంది. దీనితో వచ్చే ఐదేళ్లలో 50 గిగావాట్ల ఇంధన నిల్వసామర్థ్యం ఉంటుంది. దీనివల్ల పీక్‌లోడ్ ఒత్తిళ్లను కూడా సడలిస్తుందిన ఆదానిగ్రూప్ చెపుతోంది.



# తులం పసిడి రూ.1,23,830
## కిలో వెండి రూ.1,57,100

**న్యూఢిల్లీ, నవంబరు 11:** దేశీయ బులియన్ మార్కెట్లలోగ్రాము బంగారం మంగళవారం రూ.12,383 రూపాయలకు చేరింది. పెరిగినట్లే పెరుగుతూవస్తున్నా ప్రస్తుతం స్థిరంగాఉన్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లలో పెరుగుతున్న అనిశ్చితులు కొంత తోడవుతున్నాయి, అలాగే వడ్డీరేట్లలో తేడాలు, కరెన్సీ విలువల్లో మార్పులు వంటివి ఇన్వెస్టర్ల సెంటి మెంట్‌పై ఒత్తిడి పెంచుతుంది. దేశీయంగా వినియోగ డిమాండ్ కూడా స్థిరంగానే ఉంది. పండుగలు పెళ్లిళ్ల సీజన్ల కారణంగా మరికొంత పెరిగే అవకాశం ఉంది.బంగారంతోపాటే వెండి కూడా గ్రాముకు 157.10 రూపాయలవద్ద నిలిచింది. అంటే కిలో ఒక్కింటికి 1,57,100గా ట్రేడ్‌అయింది. ఢిల్లీలో 24క్యారెట్లు గ్రాముకు 12,398, ముంబయిలో 12,383, కోల్‌కత్తాలో 12,383, చెన్నైలో 12,525, బెంగళూరులో 12,383రూపాయలుగా ట్రేడ్‌అవుతోంటే 22 క్యారెట్ల బంగారం ఢిల్లీలో రేట్లు రూ.11,366లుగాను, ముంబయిలో 11,351, కోల్‌కత్తాలో 11,351, చెన్నైలో 11,481, బెంగళూరులో 11,351 రూపాయలుగా ఉంది. ఇక 18 కేరట్ల పరంగాచూస్తే ఢిల్లీలో రూ.9303, ముంబయి, కోల్‌కత్తా, చెన్నై లలో 9288 రూపాయలుగా ట్రేడ్‌అయింది. ఇక వెండి ధరలపరంగా చూస్తే కిలో ఒక్కింటికి 1,57,100గా ఢిల్లీలో ట్రేడ్ అయింది.

# ప్రైవేటురంగ పెట్టుబడులు పెంచాలి
## ఆర్థికమంత్రికి ఆర్థికవేత్తల బడ్జెట్ సూచనలు



**న్యూఢిల్లీ,నవంబరు 11:** కొత్తసంవత్సర బడ్జెట్ రూపకల్పనలో భాగంగా వివిధ రంగాల నిపుణులు,మేధావులతో భేటీ అవుతున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆర్థికవేత్తలు కీలక సూచనలు చేసారు. ప్రైవేటురంగ పెట్టుబడులు పెరిగేవిధంగా విధానాలు రూపకల్పన చేయాలని, అలాగే ఆర్థిక పరిపుష్టి, లోటు కట్టడి వంటి వాటికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఆర్థికేతర రంగంలో మరిన్ని సంస్కరణలు అవసరమవుతాయని అలాగే సమగ్ర ఉత్పత్తిరంగ విధానం అవసరం అవుతుందని వెల్లడించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు ప్రధాన ఆర్థిక సలాహాదారు అనంతనాగేశ్వరన్‌లు దేశంలోని ఆర్థికవేత్తలతో సమావేశం అయ్యారు. ఆర్థిక సమన్వయం, సంతులనం అవసరమవు తుందని, అలాగే లోటు కట్టడి చేయడంతోపాటు ఆర్థికేతర రంగాల్లోసంస్కరణలు బహుముఖంగా తీసుకురావాలని సూచించారు. ప్రైవేటు రంగ పెట్టుబడులకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఎక్కువమంది ఆర్థికవేత్తలు సమగ్రపారిశ్రామిక ఉత్పత్తి విధానం తీసుకురావాలని ఎంఎస్ఎంఇ రంగానికిమరింత ఊతం ఇచ్చేవిధంగా పాలసీలు ఉండాలన్నారు. వీటివల్ల విదేశాలపై ఆధారపడటం తగ్గుతుందని, స్థానిక టెక్నాలజీతోనే వృద్ధిని నమోదుచేయగలమని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్లగ్ అండ్ ప్లేమోడల్‌లో ఉత్పత్తిరంగ యూనిట్లు తీసుకురావాలని దీనివల్ల ఎంతో మేలుజరుగుతుందని స్వదేశీ జాగరణ్‌మంచ్ కోకన్వీనర్ ఆర్థికవేత్త అశ్వని మహాజన్ సూచించారు. అలాగే ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని దీనివల్ల యజమానులకు భద్రతతోపాటు ఖజానాకు మేలు జరుగుతుందన్నారు. పట్టణ ఉపాధిరంగంలో చిరువ్యాపారులు ప్రధాన వనరు అని వీరికి అవసరమైన ప్రాంతాల్లో కొంత స్థలంకేటాయించాలని, స్థానికవేధింపులు లేకుండా వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉండాలని గ్రామీణ ఉపాధిపరంగా గ్రామీణ క్లస్టర్లు బ్లాక్‌స్థాయిలో ఏర్పాటుచేస్తే గ్రామీణ పరిశ్రమలు మరిన్ని వస్తాయన్నారు. క్రిసిల్ ఆర్థికవేత్తలు డా.కె.జోషి, మోర్గాన్ స్టేన్లీ ఎండి రిధమ్ దేశాయి, యాక్సిస్‌బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్త నీలకంఠ్ మిశ్రాతదితరులు హాజరయ్యారు.



# హీరోనుంచి కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు

**ముంబయి, నవంబరు 11:** టూవీలర్ దిగ్గజ ఉత్పత్తిసంస్థ హీరో మోటోకార్ప్ మరో సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. కంపెనీ తమ ఎలక్ట్రిక్ వాహనాలను విడా బ్రాండ్‌తో మార్కెట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు వీఎక్స్2 ప్లస్ వేరియంట్‌లో మాత్రమే 3.4కిలోవాట్ల బ్యాటరీఆప్షన్ లభిస్తోంది. తాజాగా 3.4కిలోవాట్ బ్యాటరీ ప్యాక్‌తో వీఎక్స్2 గోను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధరను రూ.1.02 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) నిర్ణయించింది. ఈనెలనుంచే డెలివరీలు ప్రారంభించనున్నట్లు కంపెనీ వర్గాలుతెలిపాయి. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ మోడల్‌లో విడా వీఎక్స్2 గో 3.4కిలోవాట్ స్కూటర్‌ను కొనుగోలు చేస్తే ధర రూ.60 వేలకు దిగి వస్తుంది. ఆ తర్వాత సబ్ స్క్రిప్షన్ ఫీజు కింద కిలోమీటరుకు 90పైసల చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. ఈస్కూటర్‌లోనిమోటార్ 6కెవి పవర్‌ను, 26 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఒకసారి ఛార్జింగ్‌చేస్తే 100 కి.మీ మైలేజీ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. గరిష్ఠంగా గంటకు 70 కి.మీ. వేగంతో దూసుకెళ్లవచ్చని తెలిపింది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, నవంబరు 11:** భారత స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండోసెషన్‌లోనూ లాభపడ్డాయి. ప్రపంచ మార్కెట్‌లో సానుకూల పవనాల మధ్య మార్కెట్లు దూసుకెళ్లాయి. ఉగ్రదాడి నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురవడంతో ఆరంభంలో మార్కెట్లు ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. అయితే, మధ్యాహ్నం సెషన్‌లో ఆటో, మెటల్, ఐటీ రంగంలో కొనుగోళ్లతో లాభాల్లోకి దూసుకెళ్లాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,671.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,124.03 పాయింట్ల కనిష్టానికి చేరుకున్న సెన్సెక్స్ గరిష్టంగా 83,936.47 పాయింట్లకు పెరిగింది. చివరకు 335.97 పాయింట్ల లాభంతో 83,871.32 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.6 పాయింట్లు పెరిగి 25,694.95 వద్ద ముగిసింది. బీఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లాభాలను ఆర్జించాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఓఎన్‌జీసీ, టీఎంపీవీ, పవర్ గ్రిడ్ నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్ ఒక్కొక్కటి 0.3శాతం తగ్గాయి. టెలికాం ఇండెక్స్ 1.5 శాతం పెరిగితే ఐటీ ఇండెక్స్ ఒకటిశాతం పెరిగింది. ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.7 శాతం, ఆటో ఇండెక్స్ ఒకశాతం, మెటల్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. రెండోత్రైమాసిక రాబడుల తర్వాత బజాజ్ ఫైనాన్స్ షేర్ ధర 7 శాతం పడిపోయాయి. క్యూ 2 నష్టాలు తగ్గడంతో వోడాఫోన్ ఐడియా షేర్లు 8 శాతం పెరిగాయి. యూఎస్‌తో వాణిజ్య ఒప్పందంపై గోకుల్దాస్ ఎక్స్‌పోర్ట్స్ షేర్లు 5 శాతం వృద్ధి చెందాయి. రెడెరియట్ స్టైనర్సన్ ఏఎస్‌తో ఎల్ఓఐపై సంతకం చేయడంతో స్వాన్ డిఫెన్స్ షేర్ ధర 5 శాతం పెరిగింది. సీఈవో రాజీనామాతో బ్రిటానియా ఇండస్ట్రీస్ షేర్ ధర 3శాతం పతనమైంది. కూ2 నష్టాలు తగ్గడంతో అథర్ ఎనర్జీ షేర్లు 7శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్రాఫ్ట్స్‌మన్, భారత్ ఫోర్జ్, బీహెచ్ఈఎల్, నాల్కో, అశోక్ లేలాండ్, హిటాచి ఎనర్జీ, ఎం అండ్ ఎం, అసహి ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, క్యాన్ ఫిన్ హోమ్స్, ఐటీసీ, శ్రీరామ్ ఫైనాన్స్, టోరెంట్ ఫార్మా, ఎంసిఎక్స్ ఇండియా వంటి వందకంటే ఎక్కువ స్టాక్‌లు ఇఎస్ఇలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps